భారతి
సాహిత్య మాసపత్రిక
చదవండి !

ఆంధ్ర పత్రిక

వ్యవస్థాపకులు : దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

ANDHRA PATRIKA — Simultaneously Published From HYDERABAD & VIJAYAWADA — Regd. H/HD 231

బాలరంజని
పిల్లల సచిత్ర మాస పత్రిక
వినోదానికి కథలు, సీరియల్సు, విజ్ఞానానికి వివిధ శీర్షికలు, ప్రతి పేజీలో రంగుల బొమ్మలు పిల్లలను, పెద్దలనురంజింప చేసే బాలరంజని తప్పక చదవండి.

సంపుటం: 77 సంచిక: 73 తిరుమం * హైదరాబాదు గురువారం 14-6-90 పుటలు: 8 వెల: 1-30 పైసలు (విజయవాడ్వారా సెలవు దినాలు తప్ప పైసలు అదనం)

ఎన్‌కౌంటర్‌పై న్యాయవిచారణకు డిమాండ్

20నతెలంగాణాబంద్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, జూన్ 13:

నిజామాబాద్ జిల్లా మదనపల్లి గ్రామంలో ఈ నెల 11న పోలీసులు 'బూటకపు ఎదురుకాల్పుల'లో ముగ్గురు రైతు కూలీ కార్యకర్తలను హత్య చేసినందుకు నిరసనగా ఈ నెల 20వ "తెలంగాణా బంద్"ను పాటించాలని సి.పి.ఐ(ఎం.ఎల్), (పీపుల్స్‌వార్) రాష్ట్ర కమిటీ కార్యదర్శి శ్రీ గణపతి నేడొక ప్రకటనలో పిలుపునిచ్చారు.

మదనపల్లి ఎదురుకాల్పులకు బాధ్యులైన జిల్లా ఎస్.పి శ్రీ మీనా తదితర పోలీసు అధికారులను వెంటనే శిక్షించాలని, ఆ సంఘటనకు హైకోర్టు న్యాయమూర్తిచేత విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు.

ఒక అనివార్యనిస్థితిలో డా. చెన్నారెడ్డి తమ వాక్‌స్వాతంత్ర్యాన్ని పునరుద్ధరించడంతో తాము కూడా చట్టబద్ధంగా ఆందోళనలు, పోరాటాలు నిర్వహించామని, పోలీసులు ఎంత రెచ్చగొట్టినా సహించామని ఆయన పేర్కొన్నారు.

ప్రజాపోరాటాల మీద పాసిస్టు ప్రభుత్వం దమనకాండను కొనసాగిస్తే తమ పార్టీ కూడా పోరాట ఎత్తుగడలను మార్చుకుని విప్లవ ప్రతిహింసను ప్రారంభిస్తుందని ఆయన హెచ్చరించారు. అలాంటి ప్రతిఘటన మొదలైతే అందుకు డా. చెన్నారెడ్డి ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఆయన అన్నారు.

ఒక దొంగ తాను తప్పించుకోవడానికి "దొంగ! దొంగ!!" అని అరచినట్లు డా. చెన్నారెడ్డి ప్రభుత్వం తన అణచివేత వైఖరిని సమర్థించుకోవడానికి నక్సలైట్లు చట్ట విరుద్ధంగా ఆయుధాలు ధరిస్తున్నారని, బలవంతంగా నిధులు వసూలు చేస్తున్నారని, ప్రజాన్యాయస్థానాలు నిర్వహిస్తున్నారని, పెద్దఎత్తున ప్రచారం చేస్తున్నారని ఆయన అన్నారు.

అధికార పార్టీతోసహా పోలీసులు, బి.జె.పి, తెలుగుదేశం, జనతాదళ్, సి.పి.యం, సి.పి.ఐ తదితర పాలక పార్టీలన్ని ఆ ప్రచారంలో పాలుపంచుకుంటున్నాయని ఆయన తెలిపారు.

ప్రజలు తమపై ఎంత పెత్తనాన్ని సహించక, తమ సమస్యలు తామే పరిష్కరించుకోవడానికి తామే బాధ్యతత్వం వహించి ప్రజాన్యాయస్థానాలు పెట్టుకోవడంవల్ల పాలకవర్గాల పార్టీలు భరించలేకపోతున్నాయని, అందుకే అలాంటి ప్రచారానికి ప్రయత్నిస్తున్నారని ఆయన ఆరోపించారు.

పట్టాభూములను ఆక్రమించుకుంటున్నామని పాలకవర్గాలు ఆరోపించడానికి సిగ్గుపడాలని, తన అధికారాన్ని నిలబెట్టుకోవడానికైనా శ్రీమతి ఇందిరాగాంధీ ప్రవేశపెట్టిన భూసంస్కరణలను అమలు చేయనందుకు ప్రభుత్వం సిగ్గుతో తలవంచాలని ఆయన విమర్శించారు.

పేదరైతాంగం భూదాహంతో తపతపలాడుతూ భూఆక్రమణ పోరాటంలో, 43 సంవత్సరాల స్వతంత్ర భారతంలో లక్షలాదిగా పాల్గొంటున్నారంటే వర్తమాన రాజకీయ ఆర్థిక వ్యవస్థ ఎక్కడ విఫలమైందో ఆలోచించాలని ఆయన అన్నారు.

పీడిత ప్రజలకు అనుకూలంగా జరుగుతున్న ఈ భూసంస్కరణలకు వ్యతిరేకంగా కాంగ్రే, తెలుగుదేశం, బి.జె.పి, జనతాదళ్, తెల్ల కమ్యూనిస్టులు తమ పార్టీపై దుష్ప్రచారాన్ని సాగిస్తున్నారని, దానికి కారణం గ్రామగ్రామాన ఆ పార్టీలనిండా భూస్వాములేనని ఆయన అన్నారు.

నక్సలైట్లు చట్టవిరుద్ధంగా ఆయుధాలు కలిగివున్నారని గుండెలు బాదుకుంటున్న పాలకవర్గ పార్టీలు, వారివద్ద వున్న ఆయుధాల గురించి మాట్లాడటంలేదని ఆయన అన్నారు. పార్లమెంటరీ పార్టీల గూండాలు, ముఠాలవద్ద వున్న ఆయుధాలకంటే తమ వద్ద తక్కువే వున్నాయని, చట్టవిరుద్ధంగా ఆయుధాలు ధరించినవారిని ప్రభుత్వం శిక్షించాలనుకుంటే ముందు ఎం.పి.లను, ఎం.ఎల్.ఎ.లను ఎదురుకాల్పుల్లో కాల్చి చంపాలని ఆయన తెలిపారు.

నక్సలైట్లు ప్రజలమంచి బలవంతంగా కోట్ల రూపాయలు వసూలు చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. కానీ, అధికార, ప్రతిపక్ష పార్టీలు ఎన్నికల పేరిట వసూలు చేసే వేల కోట్ల రూపాయలకంటే తాము చాలా తక్కువే వసూలు చేస్తున్నామని ఆయన అన్నారు. తాము బలవంతంగా నిధులు వసూలు చేయడంలేదని ఎవరికి ఇష్టంవచ్చినంత వారు ఇస్తున్నారని,

(మిగతా 7వ పేజీలో)

అణచివేస్తే ప్రతిఘటన

పీపుల్స్‌వార్ ప్రతిచర్య

సోవియట్ రిపబ్లిక్‌లకు సార్వభౌమాధికారం

ఫెడరలిజం బాటలో రష్యా

ఎలిత్సిన్ దెబ్బకు దిగివచ్చిన గోర్బ్చ

మాస్కో, జూన్ 13:

సోవియట్ యూనియన్‌ను సార్వభౌమత్వం కల రాష్ట్రాల సమాఖ్యగా పునర్వ్యవస్థీకరించాలని సోవియట్ అధ్యక్షుడు ప్రతిపాదిస్తున్నారు. ప్రతి బాల్టిక్ రిపబ్లిక్ నుండి స్వతంత్రపు పౌరికేకలు వినిపిస్తుండడంతో ఆ ప్రమాదంనుండి బయటపడడానికి ఆయన ఈ ప్రతిపాదన చేస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు.

గోర్బచెవ్ మంగళవారం ఈ ప్రతిపాదన చేశారు. సోవియట్ రిపబ్లిక్‌లన్నింటిలోకి పెద్దదైన రష్యా రిపబ్లిక్ పార్లమెంట్ దేశచట్టాలకన్న తమ చట్టాలు పెద్దవంటూ ఒక తీర్మానం ఆమోదించినరోజునే ఈ ప్రతిపాదన చేయడం గమనార్హం. సోవియట్ రాజ్యాంగానికి కట్టుబడి వుండడానికి అంగీకరించనట్లయితే బాల్టిక్ రిపబ్లిక్‌లతో చర్చలు జరిపేదిలేదని మాస్కో కొద్ది వారాలుగా ప్రకటిస్తూ వచ్చింది. అటువంటిది గోర్బచెవ్ మంగళవారం లాత్వియా, లిథువేనియా, ఎస్తోనియా అధ్యక్షులతో చర్చలు జరిపారు.

క్రెమ్లిన్ త్వరలోనే తమ రిపబ్లిక్‌కు వ్యతిరేకంగా విధించిన ఆంక్షలు తొలగించవచ్చును. లిథువేనియా అధ్యక్షుడు లెండ్‌బర్గిస్ చెప్పారు. చర్చలలో పాల్గొనడానికి గోర్బచెవ్ సరైన ప్రతిపాదన చేశారని లాత్వియా అధ్యక్షుడు అనాటోలీ గార్బునోవ్ అన్నారు. తమ డిక్లరేషన్‌కు పూర్తిగా అంగీకరించడమేనని ఆయన చెప్పారు.

15 రిపబ్లిక్‌ల అధ్యక్షులతో ఏర్పడిన నలభై మండలితో సమావేశమైన అనంతరం గోర్బచెవ్ బాల్టిక్ రిపబ్లిక్‌ల అధ్యక్షులను కలిశారు. ఫెడరేషన్‌కు పునర్వ్యవస్థీకరించడానికి 'కీ' కనుగొనవలసిందిగా గోర్బచెవ్ మండలిని కోరినట్లు సమావేశానంతరం అధికారులు చెప్పారు.

చర్చల అవసరాన్ని గోర్బచెవ్ గుర్తించారని ఎస్తోనియా అధ్యక్షుడు ఆగ్నోల్డ్ మంగళవారం రాత్రి రిపబ్లిక్ రేడియోలో ప్రసంగిస్తూ చెప్పారు. స్వతంత్ర దిక్కుగా మార్పుకాలాన్ని కూడా గోర్బచెవ్ గమనించినట్లు ఆయన పేర్కొన్నారు.

సార్వభౌమత్వాన్ని ప్రకటించే తీర్మానాన్ని రష్యా పార్లమెంట్ 907-13 ఓట్లతో ఆమోదించింది. ప్రతినిధులను నియమించి యూనియన్‌కోసం ముసాయిదా తయారు చేయవలసిందిగా గోర్బచెవ్ 15 రిపబ్లిక్‌ల అధ్యక్షులకు చెప్పారు.



యూనియన్‌లో సమాఖ్య, విరళ సమాఖ్య లేదా తత్సంబంధమైన అంశాలు ఉంటాయని లెండ్‌బర్గిస్ అన్నారు. లిథువేనియా దీనిని పరిశీలిస్తుందని ఆయన అన్నారు. ఈ స్వతంత్ర ప్రకటనా చట్టాన్ని లిథువేనియా రద్దు చేసినట్లయితే తాము చర్చలు మొదలు పెడతామని గోర్బచెవ్ సుప్రీం సోవియట్‌కు చెప్పారు. దీనివల్ల కనీసం చర్చల సమయంలోనైనా దాని అమలు సస్పెండ్ చేస్తారని అన్నారు.

పత్రికాస్వేచ్ఛకుచట్టం

పత్రికా స్వేచ్ఛకు హామీ ఇస్తూ, సోవియట్ యూనియన్ లెజిస్లేచర్ మొదటి చట్టాన్ని ఆమోదించింది. జర్నలిస్టులకు, ప్రచురణకర్తలకు విస్తృత హక్కులను కూడా సంక్రమింపచేసింది. పత్రికలు, మాస్‌మీడియా స్వేచ్ఛ పొందినట్లు చట్టంలో పేర్కొన్నారు. అంతేకాక సెన్సార్‌షిప్‌ను కూడా తొలగించారు.

ఈ చట్టాన్ని సుప్రీంసోవియట్ లెజిస్లేచర్ మంగళవారం ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ చట్టంవల్ల ఏ సోవియట్ పౌరులైనా తన భావాలు మీడియా ద్వారా వెలిగ్రక్కే అవకాశం ఉంది. గోర్బచెవ్ అధికారంలోని రాకపూర్వం, గ్లాస్‌నాస్ట్ రూపుదిద్దుకోకమునుపు మీడియాపై గట్టి నియంత్రణ ఉంది. సోవియట్ మీడియాను కమ్యూనిస్టు పార్టీ, ప్రభుత్వం, ప్రత్యేక సెన్సార్‌షిప్ ఏజన్సీ సంయుక్తంగా నియంత్రించేవి.

'గ్లాస్‌నాస్ట్' పుట్టుమా అని అన్నీ బహిరంగం కావడం మొదలుపెట్టాయి. రాజకీయంగా ఇబ్బంది పెట్టే అంశాలతోసహా ప్రతివాటిని పత్రికలు తదితర వేదికలపై చర్చించే అవకాశం గ్లాస్‌నాస్ట్‌ద్వారా లభించింది. అప్పటినుండి పత్రికలపై నియంత్రణ మెల్లమెల్లగా తగ్గుతూ వచ్చింది. అయితే ఈ చట్టం ద్వారా మాత్రమే వీటిపై పైవారి జోక్యానికి తెరపడింది.

సాంకేతికంగా సోవియట్ రాజ్యాంగం పత్రికా స్వేచ్ఛను ప్రసాదిస్తున్నప్పటికీ అది అమలులోలేదు. అయితే ఈ చట్టం ద్వారా పత్రికలకు స్పష్టమైన హామీ లభించింది.

పోలీసురాజ్యానికి ఇది నాంది

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, జూన్ 13:

నిజామాబాద్‌జిల్లాలోని మదనపల్లి లో మొన్నటి సోమవారం జరిగిన "ఎన్‌కౌంటర్"తో తిరిగి "పోలీసురాజ్యం" ప్రారంభమైందని భావించాల్సివస్తున్నదనీ, తెలంగాణా ప్రాంతంలోని ప్రజలపై మళ్లీ దమనకాండ ప్రారంభమయ్యే సూచనలున్నాయనీ రాష్ట్ర పౌరహక్కుల సంఘం అధ్యక్షుడు శ్రీ జి. కన్నాభిరాన్ అభిప్రాయపడ్డారు.

పోలీసులలో కొందరు మూర్ఖంగా, క్రూరంగా వ్యవహరిస్తున్నారనీ, మొన్నటి తుఫాన్ బాధితులపై కాల్పులు జరపటం, తుఫాన్ బాధితుల సమస్యను శాంతిభద్రతల సమస్యగా ఎంచటం పోలీసుల స్థాయిని తెలుపుతోందని శ్రీ కన్నాభిరాన్ అభిప్రాయపడ్డారు. అలాగే కమలాపూర్‌లో ఒక యువతిని మానభంగం చేసి, కోపోద్రిక్తులైన ప్రజలపై కాల్పులు జరిపి ఒక వ్యక్తి మరణానికి కారణమైన పోలీసులు ఆ విషయాలను శాంతిభద్రతల సమస్యగా ఎంచరాదనీ, మహబూబ్‌నగర్ జిల్లాలోని వడ్డెమానూ సంఘటనకూడా శాంతిభద్రతల సమస్యకానేకాదనీ, పై సంఘటనలన్నింటిలో పోలీసులు బాధ్యతారాహిత్యంతో కాల్పులు జరిపి ప్రజల ప్రాణాలను పొట్టనబెట్టుకున్నారని శ్రీ కన్నాభిరాన్ తెలిపారు. ఈ పోలీసు చర్యలకు తక్షణ పరిష్కారం చూడనట్లయితే భవిష్యత్తులో మరింత ప్రమాదకర సంఘటనలు జరిగే అవకాశం ఉందనీ, కాబట్టి ఈ పోలీసు కాల్పులపై, నిజామాబాద్ ఎన్‌కౌంటర్‌పై న్యాయవిచారణ జరిపించాలనీ, బాధ్యులైన వారిని శిక్షించాలనీ శ్రీ కన్నాభిరాన్ ప్రభుత్వాన్ని కోరారు.

జూన్‌లోగారుణవిమోచన

న్యూఢిల్లీ, జూన్ 13:

జూన్ మాసాంతంలోగా నిర్దేశించిన కొన్నివరిమితులకు లోబడి వ్యవసాయ గ్రామీణ రుణ విమోచన పథకాన్ని (ఎ.ఆర్.డి.ఆర్.ఎస్.) అమలుచేయాలని, అందువలన ఖరీఫ్ పంటల కోసం అప్పులు పొందటానికి రైతులకు అవకాశం లభించగలదని కేంద్ర ఆర్థికశాఖమంత్రి మధుదండావతె సూచించారు.

రుణ విమోచన పథకాన్ని అమలుచేయడంవలన బ్యాంకులు, సహకారసంస్థల బకాయిలను నిలిపివేయటం జరిగింది.

బ్యాంకులు, సహకారసంస్థలు ఇచ్చిన అప్పులను రద్దుచేయడంవలన ఏర్పడిన భారాన్ని కేంద్రమే భరించాలని రాష్ట్రాలు ఒత్తిడి చేసిన దృష్ట్యా రాష్ట్రాలకు అందజేయవలసిన సాయంకోసం మార్గాలను వెతుకుతున్నట్లు ఆయన చెప్పారు.

బ్యాంకింగ్ విధానంపై విశ్వాసాన్ని పెంపొందించాల్సిన అవసరమున్నదని సేషనల్ ఫ్రంట్ మానిఫెస్టోలో వాగ్దానం చేయడం జరిగిందని ఆర్థికవేత్తల వేదిక సభ్యులతో జరిపిన ఇష్టాగోష్ఠి సమావేశంలో తెలిపారు. కానీ దానికి ఖచ్చితమైన సూత్రాలను రూపొందించల్సివుంది. అప్పుల రద్దు పథకం బ్యాంకు ఖాతాదారుల విశ్వాసాన్ని దెబ్బతీసి బ్యాంకింగ్ వ్యవస్థకు ప్రమాదంగా పరిణమిస్తుందని ఆయన అన్నారు.

రుణ విమోచన పథకభారాన్ని 50 శాతం కేంద్రప్రభుత్వం భరించగలదని రాష్ట్రాలకు హామీ ఇచ్చామని, ఇబ్బందులెదురైన రాష్ట్రాలు సర్దుబాటుకోసం రిజర్వ్‌బ్యాంకును సంప్రదించాలని, తదనంతరం నాబార్డ్, సహకారసంస్థల బ్యాంకు అనుబంధసంస్థయైన ఎం.జి.టి.లకు రిజర్వ్‌బ్యాంకునుండి తీసుకున్న డబ్బును అడ్వాన్సుగా ఇవ్వాలని ఆయన సూచించారు.

పనిహక్కు గురించి అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ ఎన్నికల పత్రంలో పనిహక్కు గురించి వాగ్దానం చేసిన మాట వాస్తవమేకానీ, నిర్లక్ష్యంగా ఆ పథకాన్ని అమలుచేస్తే దేశ ఆర్థికవ్యవస్థ దెబ్బతినగలదని శ్రీ దండావతె జవాబిచ్చారు. ఒకసారి రాజ్యాంగంలో ఆ హక్కు గ్యారంటీ చేయబడిన తర్వాత పనిని కోరుతూ ప్రతివారికి న్యాయస్థానానికి వెళ్ళే అవకాశం ఉంటుందని ఆయన అన్నారు.

గ్రామీణ ప్రాంతాలలో ప్రత్యేకంగా కరువు, వరదలకు గురైన ప్రాంతాలలో మహారాష్ట్ర నమూనాలో ఉపాధి గ్యారంటీ పథకాన్ని అమలు చేయనున్నామని, నిరుద్యోగ శ్రేణులనుండి భూమి సేననుకూడా సృష్టిస్తున్నామని ఆయన తెలియచేశారు.

ప్రస్తుత ఆర్థికవ్యవస్థలో పనిహక్కు కొన్ని పరిమితులకు లోబడిన ప్రాథమికహక్కు అనీ, ఉపాధిఅవకాశాలను సృష్టిస్తూ, కొన్ని ఎంపికచేసుకున్న విధానాలలో దీనిని అమలుచేయాలని ఆయన పేర్కొన్నారు.

సబ్సిడీలు వాస్తవంగా రైతులకు, పేదవాళ్ళకు అందేవిధంగా సబ్సిడీ పథకాలను సమీక్షించాలని అనుకుంటున్నట్లు శ్రీ దండావతె చెప్పారు.

ధరల విషయాన్ని ప్రస్తావిస్తూ లోటు బడ్జెట్‌ను తగ్గించడంవలన ఆ ప్రభావం ధరలపైన ఉంటుందని, లోటు కనుక తగ్గకుంటే ధరలు ఇంకా పెరిగిపోతాయని శ్రీ దండావతె పేర్కొన్నారు. ధరల పరిస్థితి కొన్ని నెలలలో మెరుగుకాగలదని ఆయన తెలిపారు.

దున్నేవానిదేభూమి అన్నందుకే ఎన్‌కౌంటర్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, జూన్ 13:

నిజామాబాద్ జిల్లా మదనపల్లిలో బూటకపు ఎన్‌కౌంటర్ [illegible] నక్సలైట్లను [illegible] పోలీసులు దారుణంగా కాల్చి చంపారని నగర రాడికల్ విద్యార్థి సంఘం అధ్యక్షుడు శ్రీ ఆర్.ఎస్.రాజు, ఉస్మానియా విశ్వవిద్యాలయ ఆర్.ఎస్.యు ఇన్‌ఛార్జి శ్రీ వి.శ్రీనివాస్ నేడు ఖండించారు. ఆత్మరక్షణకై కాల్పులు జరిపామని జిల్లా ఎస్.పి. శ్రీ మీనా ప్రకటించడం సిగ్గు అబద్ధమని, ఈ హత్యలు ఒక పథకం ప్రకారమే జరిగాయనీ, ముఖ్యమంత్రి ఇందుకు పూర్తి అధికారాలనిచ్చే అమెరికా వెళ్ళారనీ వారు తెలిపారు.

ప్రజాకోర్టులవల్ల పోలీసులకు రావలసిన "మామూళ్ళు" ఆగిపోయాయనడంలో సందేహంలేదనీ, అయితే ప్రజాకోర్టులకు ప్రజలు స్వచ్ఛందంగా ఇష్టప్రకారమే వస్తున్నారనే క్రోధంతో పోలీసులకు ప్రభుత్వం ఎన్‌కౌంటర్లు చేయవలసిందిగా ఆదేశాలిచ్చిందని వారు ఆరోపించారు. ఈ దొంగప్రజాస్వామ్యంలోని ప్రభుత్వాలు ఎన్నో ఏళ్లుగా భూసంస్కరణల కల్లబొల్లి కబుర్లు చెబుతూ కాలం వెళ్లబుచ్చితే తాము భూస్వాముల మిగులు భూములు పేదలకు పంచి "దున్నేవానిదే భూమి" అనే మా సిద్ధాంతాన్ని ఆచరిస్తున్నామనీ, దీంతో ప్రభుత్వంలో ఉన్న భూస్వాములు కక్ష గట్టి పోలీసు బలగం ద్వారా మా కార్యక్రమాలను అటంకపరుస్తూ, అవకాశం దొరికినప్పుడల్లా మమ్మల్ని హత మారుస్తున్నారని శ్రీ రాజు అన్నారు. తాము ఈ దౌర్జన్యాన్ని సహించబోమనీ, నిజామాబాద్ జిల్లా ఎస్.పి శ్రీ మీనాను ప్రజాకోర్టులో తప్పక శిక్షిస్తామని వారు తెలిపారు.

రాజీవ్ రాక వాయిదా?

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, జూన్ 13:

ఎ.ఐ.సి.సి. అధ్యక్షుడు, మాజీప్రధాన మంత్రి శ్రీ రాజీవ్‌గాంధీ ఈ నెల 20 నుండి తుఫాన్ దెబ్బతిన్న ప్రాంతాల్లో మూడు రోజులు జరపవలసిన పర్యటన వాయిదాపడే సూచనలు కనిపిస్తున్నాయి.

శ్రీ రాజీవ్‌గాంధీ బీహార్‌లో పర్యటించనున్నందున ఆంధ్రప్రదేశ్ పర్యటన వాయిదా పడగలదని ఇక్కడ కాంగ్రెస్ వర్గాలవారికి సూచనప్రాయంగా తెలియవచ్చింది.

శ్రీ రాజీవ్‌గాంధీ ఈ నెల 8వ తేదీన మద్రాసు వెడుతూ ఇక్కడ విమానాశ్రయంలో కొద్దిసేపు ఆగినప్పుడు తుఫాన్ దెబ్బతిన్న ప్రాంతాల్లో 20వ తేదీనుండి మూడు రోజులు పర్యటిస్తానని ప్రకటించారు.

సంస్థాగత వ్యవహారాల్లో మునిగివుండడమేగాక బీహార్‌లో పర్యటన నిర్ణయమైనందున శ్రీ రాజీవ్ రాష్ట్రపర్యటన వాయిదా పడేసూచనలు ఉన్నట్లు కాంగ్రెస్‌వర్గాలవారు చెప్పారు.

ఎ.ఐ.సి.సి(ఐ) ప్రధానకార్యదర్శి, ఆంధ్రప్రదేశ్‌లో వార్డు వ్యవహారాల ఇన్‌ఛార్జి శ్రీ హెచ్.కె.ఎల్. భగత్ నిన్న ఆకస్మికంగా ఇక్కడకు రావడంతో, పార్టీవర్గాల్లో కొంత సంచలనం కలిగించింది. ఆయన పర్యటనకు పార్టీలోని అసంతృప్తివాదులు చిలవలు, పలవలు అల్లగా శ్రీ భగత్ చేసిన విస్పష్టప్రకటనవల్ల, ఈ సందర్భంగా ఏర్పడిన అపోహలు సడలాయి.

మైనారిటీలో నాగాప్రభుత్వం

కొహిమా, జూన్ 13:

ఆరుగురు మంత్రులతోసహా పదిహేను మంది శాసనసభ్యులు బుధవారం తమ మద్దతును ఉపసంహరించుకోవడంతో శ్రీ కె.ఎల్. విషి నాయకత్వంలోని యునైటెడ్ లెజిస్లేచర్ ఫ్రంట్ నాగాలాండ్ ప్రభుత్వం మైనారిటీలో పడిపోయింది.

నాలుగు వారాల క్రితం అధికారంలోకి వచ్చిన చిరుప్రాయం కలిగిన విషి ప్రభుత్వం - చిక్కుల్లోపడింది.

ఈ పదిహేనుమంది శాసనసభ్యులు సంయుక్త లెజిస్లేచర్ పార్టీ అనే కొత్త పార్టీని ఏర్పరచి నాగాలాండ్ పీపుల్స్ కౌన్సిల్‌కు చెందిన శ్రీ వముజోను నాయకునిగా, కాంగ్రెస్(ఐ)కు చెందిన శ్రీ ఐ.కె. సిమాను ఉపనాయకునిగా ఎన్నుకున్నారు.

నాయకునిగా ఎన్నికైనా అనంతరం శ్రీ వముజో పత్రికలవారితో మాట్లాడుతూ సాయంత్రం గవర్నర్‌ను కలిసి నూతనప్రభుత్వం ఏర్పాటుకు అనుమతినివ్వాలని కోరనున్నామని తెలిపారు.

కాంగ్రెస్(ఐ), ఎన్.పి.సి. సభ్యులు, ఇద్దరు స్వతంత్రులతో కలిపి శాసనసభలో 24 మంది సభ్యుల మద్దతు తనకున్నట్లు శ్రీ వముజో చెప్పారు.

ముఖ్యమంత్రి శ్రీ కె.ఎల్. విషి ప్రస్తుతం న్యూఢిల్లీలో ఉన్నారు. ఈ సాయంత్రం శ్రీ విషి కొహిమా చేరుకుంటారు.

(మిగతా 7వ పేజీలో)

మండల్ సిఫారసులపై మీరేమంటారు!

న్యూఢిల్లీ, జూన్ 13:

మండల్ కమిషన్ నివేదికపై తమ అభిప్రాయాలను రాష్ట్రప్రభుత్వాలు జూన్ మాసాంతంలోగా పంపించాలని ప్రధాన మంత్రి శ్రీ వి.పి. సింగ్ కోరారు.

కమిషన్ సిఫార్సుల అమలుకు కేంద్ర ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకోవడానికి ఇవి ఉపయోగపడతాయని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు రాసిన లేఖలో శ్రీ సింగ్ తెలిపారు.

హైకమాండ్ కోరితే హర్యానాగద్దెపై!

మద్రాసు, జూన్ 13:

జనతాదళ్ అధిష్ఠానవర్గం కోరినట్లయితే ముఖ్యమంత్రి పదవిని తిరిగి చేపడతానని హర్యానా మాజీముఖ్యమంత్రి శ్రీ ఓంప్రకాశ్ చౌతాలా బుధవారం నాడు ఇక్కడ చెప్పారు.

ఇక్కడ విర్నాటుచేసిన పత్రికావిలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర జనతాదళ్ లెజిస్లేచర్‌పార్టీ, పార్టీ కార్యకర్తల, ప్రజల పూర్తి మద్దతు తనకే ఉన్నదని ఆయన అన్నారు.

ఏదిఏమైనప్పటికీ రాష్ట్ర రాజకీయాలను వదులుకొని జాతీయవ్యవహారాలలోకి వెళ్లే సమస్యలేదని ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ స్పష్టం చేశారు.

తనతో, ప్రణాళికా సంఘం డిప్యూటీ చైర్మన్ శ్రీ రామకృష్ణ హెగ్డేతో వ్యవహరించడంలో జనతాదళ్ నాయకత్వం ద్వంద్వ ప్రమాణాలను అవలంబిస్తున్నదని, టెలిఫోన్ ట్యాపింగ్ కుంభకోణంలో బాధ్యుడుగా నిర్ధారించబడిన శ్రీ హెగ్డే "నిజాయితీకలిగిన రాజకీయవేత్త" గా మాన్తున్నారని శ్రీ చౌతాలా అన్నారు.

దక్షిణభారతదేశంలో జనతాదళ్ పార్టీని పటిష్టంచేయడానికి తీసుకోవలసిన చర్యలగురించి, ఆ యా రాష్ట్రాల నాయకులతో చర్చించడానికి శ్రీ చౌతాలా రెండు రోజుల పర్యటనలో భాగంగా ఇక్కడికి వచ్చారు.

సేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం విధానాలను దక్షిణభారత ప్రజలకు తెలియచెప్పాలని ఫ్రంట్ నాయకత్వం కోరిన దృష్ట్యా తాను ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు, అంతమాత్రాన జాతీయనాయకత్వం బాధ్యతను తీసుకునే ఉద్దేశ్యం తనకు లేదని శ్రీ చౌతాలా చెప్పారు.

వారు ఏమనుకుంటున్నప్పటికీ తాను పార్టీలో క్రమశిక్షణ కలిగిన సైనికుణ్ణని, అధిష్ఠానవర్గం ఆదేశాలను అనుసరిస్తానని ఆయన అన్నారు.

హర్యానాలో డిప్టీలాండ్ కోసం సేకరించిన భూములు కేంద్రమంత్రులవి, మాజీమంత్రులవైనందుననే వ్యతిరేకత సృష్టించారని శ్రీ చౌతాలా అన్నారు.

పార్క్‌కోసం పథకం తయారుచేసింది తాను కాదని, మాజీముఖ్యమంత్రి శ్రీ భజన్‌లాల్ దానికి శ్రీకారం చుట్టారని ఆయన చెప్పారు.

నేతాజీ అదృశ్యంపై డాక్యుమెంట్ల పరిశీలన

న్యూఢిల్లీ, జూన్ 13:

ప్రముఖ స్వాతంత్ర్య యోధుడు, అజాద్‌హింద్‌ఫౌజ్ నిర్మాత నేతాజీ సుభాష్‌చంద్రబోస్ అదృశ్యానికి సంబంధించి రహస్య డాక్యుమెంట్లను పరిశీలించవలసిందిగా ప్రధాని శ్రీ వి.పి.సింగ్ విదేశాంగ మంత్రిత్వశాఖను ఆదేశించారు. ఈ డాక్యుమెంట్లు సోవియట్ యూనియన్, బ్రిటన్, అమెరికా, జపాన్‌లలో ఉన్నట్లు భావిస్తున్నారు.

ప్రొఫెసర్ సమర్‌గుహకు వ్రాసిన ఉత్తరంలో ప్రధాని శ్రీ వి.పి.సింగ్ ఈ విషయం వెల్లడించారు. ప్రొఫెసర్ సమర్‌గుహ మే 25న రాష్ట్రపతికి ఒక మెమొరాండం సమర్పించారు. మెమొరాండంను ప్రధానికి పంపినట్లు రాష్ట్రపతి శ్రీ వెంకట్రామన్ శ్రీ గుహకు తెలియజేశారు.

ప్రొఫెసర్ గుహ ఈ మేరకు మంగళవారం ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. దౌత్యపరమైన వ్యవహారాల్ద్వారా ఈ అంశాన్ని సరిగ్గా బయటపెట్టినట్లయితే 1945 అదృశ్యం తరువాత నేతాజీకి నిజంగా ఏం జరిగిందో భారత ప్రజానీకానికి తెలుస్తుందని శ్రీ గుహ అన్నారు.

చెన్నా క్షేమం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, జూన్ 13:

ముఖ్యమంత్రి డాక్టర్ మర్రి చెన్నారెడ్డికి న్యూయార్క్‌లోని బ్రూక్లిన్ ఆసుపత్రిలో మూత్రపిండాల మార్పిడి శస్త్ర చికిత్స అనంతరం ఆయన శీఘ్రగతిని కోలుకుంటున్నారని, మానసిక ఉల్లాసంతో ఉన్నారని వైద్య, ఆరోగ్య శాఖల మంత్రి శ్రీ ఎన్. శ్రీనివాసులు రెడ్డి తెలిపారు.

శుక్రవారం ఆయన కొందరు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ శస్త్రచికిత్స అనంతరం డాక్టర్ చెన్నారెడ్డికి మార్చిన మూత్ర పిండం పనిచేయడం ప్రారంభించిందని మరో 24 నుంచి 48 గంటలలో మూత్రపిండం మామూలు స్థితికి వస్తుందని మూత్రపిండాల విభాగం నిపుణుడు డాక్టర్ గోపాల్‌కృష్ణన్ న్యూయార్క్ నుంచి తనకు తెలిపారని మంత్రి తెలిపారు.

ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డిని ఈరోజు ఇంటెన్సివ్ కేర్ వార్డు నుంచి మూత్రపిండాల మార్పిడి విభాగం ప్రత్యేక రూంలోకి మారుస్తారని ఆయన తెలిపారు.

శస్త్ర చికిత్స అనంతరం డాక్టర్ చెన్నారెడ్డి నడిచి కుర్చీలో కూర్చునే స్థితిలో ఉన్నారని ఆరోగ్య మంత్రి శ్రీనివాసులు రెడ్డి తెలిపారు.

డాక్టర్ చెన్నారెడ్డి ఆరోగ్యంపట్ల డాక్టర్లు వాంగ్, పీడమాన్, టి.కె. రావు, సమర్స్ ప్రభృతులు సంతృప్తిని వ్యక్తం చేసారని, ముఖ్యమంత్రి పెద్దకుమారుడు శ్రీ రవీంద్రరెడ్డి శీఘ్రగతిని కోలుకుంటున్నారని ఒక ప్రకటనలో మంత్రి తెలిపారు.

వంతెనలనిర్మాణానికి మూడుకోట్ల కేంద్రనిధి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, జూన్ 13:

కేంద్ర రహదారి నిధి నుంచి మూడు కోట్ల రూపాయల వ్యయంతో రాష్ట్రంలో మూడు వంతెనలను నిర్మించడానికి కేంద్రప్రభుత్వం అంగీకరించిందని రోడ్లు భవనాల శాఖ మంత్రి శ్రీ ఎన్ శ్రీనివాసులురెడ్డి తెలిపారు.

ఈ రోజు సచివాలయంలో ఆయన పత్రికా విలేకరులతో మాట్లాడుతూ పశ్చిమగోదావరి జిల్లా కొల్లేరు ప్రాంతంలో ఒక వంతెనను, నెల్లూరు జిల్లా పెద గోవిందపల్లి- పట్టపుపా

సబార్డినేట్ లెజిస్లేషన్ కమిటీ సమావేశాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, జూన్ 13:

సబార్డినేట్ లెజిస్లేషన్ కమిటీ సమావేశాలు ఈనెల 14 నుండి 16 దాకా అసెంబ్లీ భవనంలోని కమిటీ రూమ్‌లో జరుగుతాయి. కమిటీ సభ్యులు 14వ తేదీ 3 గంటలకు సమావేశమవుతారు. 15వ తేదీన 11 గంటలకు ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ, న్యాయ శాఖలపై జి.వో.లను ఖరారు చేస్తారు. తిరిగి ఈ నెల 26న విద్యుత్, అటవీ, పర్యావరణ, శాస్త్ర, సాంకేతిక శాఖలకు సంబంధించిన జి.వో.లను ఖరారు చేయడానికి ఉదయం 11 గంటలకు సమావేశమవుతారు.

14న ఉప్పల్ వైస్‌ఛైర్మన్ ఎన్నిక

హైదరాబాద్, జూన్ 13:

ఉప్పల్ మునిసిపాల్టీకి నూతన మూడవ వైస్‌ఛైర్మన్ ఎన్నికకోసం నమీపించడంతో పదవికోసం పోటీపడుతున్నవారిలో ఉత్సాహం పెరిగింది. తమ తమ బలాలు సమీకరించుకోవడంలో వారు నిమగ్నమైనారు.

ఈ నెల 14వ తేదీన ఉప్పల్ మునిసిపల్ కార్యాలయంలో కౌన్సిల్ సమావేశాన్ని ఏర్పాటు చేశామని ఛైర్మన్ శ్రీ ఎం. శివారెడ్డి వివరించారు.

ఉప్పల్ కౌన్సిల్‌లో మొత్తం సభ్యుల సంఖ్య 24. తెలుగుదేశం 4, బి.జె.పి. 1 పోగా మెజారిటీ సంఖ్యలో కాంగ్రెస్‌కు బలం ఉండని ఫ్లోర్‌లీడర్ శ్రీ జె.జ్ఞానేశ్వర్ పేర్కొన్నారు.

తుఫాన్ బాధితుల గృహనిర్మాణాలకు రూ.కోటి ఋణం

హైదరాబాద్, జూన్ 13:

ఇటీవల కోస్తా ఆంధ్రలో తుఫాన్ వలన నష్టపోయిన గృహాల మరమ్మతుల కోసం, పునర్నిర్మాణం కోసం హౌసింగ్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ (హడ్‌కో) కోటి రూపాయల్ని రుణంగా మంజూరు చేసింది. 15 సంవత్సరాలలో చెల్లించే విధంగా ఈ అప్పు మంజూరు చేసారు.

ఈ రుణానికి 7 శాతం మాత్రమే వడ్డీ వసూళు చేస్తారు. ప్రభుత్వసంస్థ ద్వారా ఈ రుణాన్ని సంపిణీ చేస్తారు. ఈ సంస్థ [illegible] డైరెక్టర్ శ్రీ దివాకర్ [illegible] నుకు సంబంధించిన [illegible] ప్రధానకార్యదర్శి శ్రీ వి.పి. రామారావుకు సోమవారం అందచేశారు.

"పరకామణిపై" సభా సంఘ సమావేశం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, జూన్ 13:

తిరుమల తిరుపతి దేవస్థానం "పరకామణి"పై ఏర్పాటుచేసిన "హౌస్ కమిటీ" ఈనెల 14న అసెంబ్లీ కొత్త భవనంలో ఉదయం 11 గంటలకు సమావేశమవుతుంది.

ఉచిత ఆయుర్వేద వైద్యశిబిరం

హైదరాబాద్, జూన్ 13:

మధుమేహం తదితర దీర్ఘకాల వ్యాధులకు చికిత్స గురించి ఉచిత ఆయుర్వేద శిబిరాన్ని ఈనెల 13 నుంచి ఐ.ఎం.ఎ. నిర్వహిస్తుంది. కోఠిలోని ఆయుర్వేదిక్ హెల్త్ సెంటర్‌లో శ్రీ కె. సత్యనారాయణస్వామి సలహాఇస్తారు.

సిమెంటు ధూళి మధ్య పర్యావరణ రక్షణా?

మిర్యాలగూడ, జూన్ 13:

నల్గొండ జిల్లా మిర్యాలగూడ రెవిన్యూ డివిజన్ ప్రాంతం గత 25 సంవత్సరాల క్రితం సుమారు 80 శాతం అటవీ ప్రాంతంగా వుండేది. 1966 లో డివిజన్‌లోని సుమారు మూడు లక్షల ఎకరాలకు నాగార్జునసాగర్ ఎడమ కాలువ నీరు రావడంతో సుమారు 70 శాతం అటవీ ప్రాంతం, చెట్లు అంతరించిపోయాయి. అటవీ భూమి, బీడు సస్యశ్యామలమై పంట పొలాలుగా మారాయి. అటవీ ప్రాముఖ్యతను గమనించకుండా, దీనివల్ల పర్యావరణ పరిరక్షణ జరుగుతుందనే ఆలోచన లేకుండా నీటి పారుదల ప్రాజెక్టు నిర్మిస్తూ అర్థికాభివృద్ధి సాధిస్తున్నారు. అర్థికాభివృద్ధిలో భాగంగానే పరిశ్రమలు చోటు చేసుకుంటున్నాయి.

పది సంవత్సరాల క్రితం మిర్యాలగూడ డివిజన్‌లో పరిశ్రమలంటూ ఏవీ లేవు. 1980 సంవత్సరం నుండి డివిజన్‌లో పారిశ్రామిక ప్రగతి ప్రారంభమై పర్యావరణ పరిరక్షణ అంతమై వాతావరణకాలుష్యం పెరగసాగింది. ప్రారంభంలో 1980 సంవత్సరం పారిశ్రామిక ప్రగతి పేరిట ఇక్కడికి 22 కిలోమీటర్ల దూరంలోని 'వజీరాబాద్' (విష్ణుపురం) గ్రామంలో రాశిసిమెంట్ ఫ్యాక్టరీ స్థాపనతో పర్యావరణ పరిరక్షణకు తిలోదకాలివ్వడం ప్రారంభమైంది. డివిజన్‌లో అప్పటి నుండి ఇప్పటి వరకు భారీ, మధ్యతరహా సిమెంట్ పరిశ్రమలు కృష్ణా నది తీరంలో ఏర్పాటుకావడం ప్రారంభమై ఇప్పటి వరకు సుమారు 12 సిమెంటు ఫ్యాక్టరీలు ఈ ప్రాంతంలో వెలిసాయి. దీనితో కృష్ణానదీతీరంలోని కాలుష్యం పెరిగింది. అడవులు అంతరించాయి. కేవలం ఈ ప్రాంత ప్రజల జీవితాలు యాంత్రికమైపోయాయి. సిమెంటు పరిశ్రమల నుండి వెలువడే దుమ్ము, ధూళితో ఈ ప్రాంత ప్రజలు రోగగ్రస్తులైపోతున్నారు. పంటలు క్షీణించిపోతున్నట్లు తెలుస్తోంది.

సిమెంటు ఫ్యాక్టరీల ఏర్పాటుతో ఈ ప్రాంతంలోని అటవీ భూమంతా నాపరాయిక్వారీలు అయిపోయాయి. క్రిష్ణా నది తీరప్రాంతంలో 'దామరచర్ల' మండలం అత్యధికశాతం అటవీ ప్రాంతం. ఈ అటవీప్రాంతం నాపరాయిక్వారీలుగా మారిపోతున్నది. అడవులను రక్షించలేనిస్థితిలో ప్రభుత్వాధికారులు ఉన్నారు. సిమెంటు ఫ్యాక్టరీల కాలుష్యంవల్ల అర్థికాభివృద్ధి సాధిస్తున్నా ప్రకృతిలో మానవుడు అనుభవించవలసిన యోగ్యం కోల్పోతున్నాడు. ఉత్పాదనశక్తి పెంచాలని, పారిశ్రామిక అభివృద్ధి సాధించాలని పర్యావరణ పరిరక్షణ మరచిపోకూడదన్న విషయాన్ని ఎవరు గుర్తించడం లేదు. స్వావలంబనకోసం అనాలోచితంగా పర్యావరణను చెడగొట్టడం మానవ కర్తవ్యంకాదు.

సిమెంట్ పరిశ్రమలవల్ల కాలుష్యం ఏర్పడి ప్రజలు క్షయ, శ్వాసకోశ సంబంధమైన వ్యాధులు, కాన్సర్ ఘాతిస్తున్నారు. సిమెంటు పరిశ్రమలు ఇలా వుండగా సాగర్ ఎడమకాలువ ఆయకట్టు ప్రాంత రైసుమిల్లులు ముఖ్యంగా మిర్యాలగూడ పట్టణంలో పార్‌బాయిల్డ్ రైస్‌మిల్లుల దుర్వాసన, పొగధూళి ప్రజలను నానా ఇబ్బందుల్లో పడవేస్తున్నాయి.

సిమెంటు, బియ్యం తదితర పరిశ్రమలు అర్థికాభివృద్ధికోసం పాటుపడుతున్నా ప్రకృతి నష్టానికి దోహదం చేస్తున్నాయి. ప్రధానంగా అటవీ ప్రాంతాన్ని పరిరక్షించవలసిన అవశ్యకత ఎంతోవుంది. ప్రస్తుతం అటవీ ప్రాంతం పది శాతానికి పడిపోవడం చాలా విచారకరం కాలుష్య నివారణకోసం శాసనబా సంభూలు నియమించినా వాటి పని వాతావరణ కాలుష్యం ప్రత్యక్షంగా చూసినా దానివల్ల ప్రభావితమై ప్రాణహాని, ప్రకృతిహాని జరిగిందనే ఆధారాలు కావాలంటున్నాయి. ప్రకృతిని పరిరక్షించవలసిన ప్రథమ కర్తవ్యం ప్రభుత్వానిది, తర్వాత ప్రజలదనే విషయం గుర్తించవలసిన అవసరం వుంది. (కం)

నల్లగొండలో హరిజనసంక్షేమ పథకాలు

నల్లగొండ, జూన్ 13:

హరిజన సంక్షేమంకోసం అనేక పథకాలకు ఎక్కువ ప్రాధాన్యత నిచ్చి అమలు పరచేందుకు సకల చర్యలు తీసుకోవాలని హరిజన సేవా సహకార అర్థికసంస్థ ఫేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎం.వి.పి.సి. శాస్త్రి అధికారులను కోరారు. ఇటీవల జిల్లా అభివృద్ధి అధికారుల సమావేశంలో హరిజన సంక్షేమ పథకాలను శ్రీ శాస్త్రి సమీక్షించారు. హరిజనుల కొరకు ఏర్పాటు చేసిన వ్యాపసాయబావులు, బోర్‌బావులు, ఎత్తిపోతల పథకాలు, ఫిల్టర్‌పాయింట్స్‌కు త్వరలో విద్యుత్ సౌకర్యం కలిగించాలని శ్రీ శాస్త్రి కోరారు. 1990-91 లో నీటి పారుదల అభివృద్ధిసంస్థవారు 65 వ్యాపసాయ లోన్లను త్రవ్వవలసియున్నదని, ఎక్కువ విస్తీర్ణంగల ప్రాంతాలలో ప్రాధాన్యతనిచ్చి బోర్లు త్రవ్వాలని సూచించారు. ఈ సంవత్సరం 200 ఫిట్టర్‌పాయింట్లను ఏర్పాటు చేయటం జరుగుతుందని చెప్పారు. సామాజిక అడవుల పెంపకం క్రింద ఇంతవరకు జిల్లాలోని 35 గ్రామాలలో 3560 ఎకరాలను అభివృద్ధి చేయడం జరిగింది. ఇవిగాక 10 వేల ఎకరాలలో పండ్లతోటల పెంపకం మరో 20 గ్రామాలలో రోజ్‌గార్ పథకం నిధులు క్రింద సామాజిక అడవుల పెంపకాన్ని చేపట్టాలని, కాలువగట్లవెంట పండ్ల మొక్కలు నాటి రైతులకు అప్పగించాలని కోరారు.

జిల్లా కలెక్టర్ శ్రీ జనార్దన్‌రావు ప్రసంగిస్తూ నాగార్జునసాగర్ ఎడమకాలువ క్రింద నీరందని చివరి భూములకు ఎత్తిపోతల పథకం ద్వారా నీరు యివ్వాలని, పోచంపల్లి, పరిసర గ్రామాలలో పెద్ద ఎత్తున పట్టుపరిశ్రమ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.

గరిడేపల్లి మండలంలోని కొండాయి పాలెం గ్రామంలో 2 లక్షల 50 వేల రూపాయల ఖర్చుతో 80 ఎకరాల హరిజన భూమికి నీరందించేందుకు నిర్మించిన ఎత్తిపోతల పథకానికి శ్రీ శాస్త్రి ప్రారంభోత్సవం చేశారు. కృష్ణాపురం గ్రామంలోని ఎత్తిపోతల పథకాన్ని సందర్శించారు. జిల్లా హరిజన సేవా సహకార ఆర్థికసంస్థ నిర్వాహక సంచాలకులు శ్రీ ఏకాంబరచార్యులు, గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీ సుందర వదన, నీటిపారుదల వ్యవసాయశాఖాధికారులు పాల్గొన్నారు.

ఆదర్శ మండలంలో ఆకలి కేకలు

ధర్మపురి, జూన్ 13:

కరీంనగర్ జిల్లాలోని ఆదర్శమండలంగా ప్రకటించిన సారంగపూర్‌లోని కండ్లపల్లి గ్రామంలో హరిజనులు, గిరిజనులు ఆకలి చావులకు గురయ్యే పరిస్థితి ఏర్పడింది.

కండ్లపల్లి గ్రామ జనాభా సుమారు రెండువేల దాకా ఉండగా, చీరిలో హరిజన, గిరిజనుల సంఖ్య ఎనిమిది వందలదాకా ఉంటుంది. గత మూడు, నాలుగు సంవత్సరాల నుండి సంభవిస్తున్న అతివృష్టి, అనావృష్టి కారణంగా వేసిన పంటలు చేతికిరాక రైతులు దుర్భర దారిద్ర్యాన్ని అనుభవిస్తున్నారు. కూలి దొరుకక ప్రభుత్వ సంక్షేమ పథకాలు తమదాకా రాక పొట్టగడవమే కష్టమవుతుందని ఆ గ్రామాన్ని సందర్శించిన 'ఆంధ్రపత్రిక విలేఖరికి' ఆ గ్రామస్తులు తెలిపారు.

కండపల్లి గ్రామంలో నివసిస్తున్న సుమారు వంద హరిజన, గిరిజన కుటుంబాలకు జీవనోపాధి లభించక ఇతర ప్రాంతాలకు వలసపోతుండగా మరికొంత మంది వింతగింజల అంబలి త్రాగి జీవిస్తున్నారు. హరిజన, గిరిజన, బలహీనవర్గాల అభ్యున్నతికి అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు సైతం వీరికి అందకపోవడం గమనించవలసిన విషయం.

1967 సంవత్సరంలో ఈ గ్రామంలోని హరిజన-గిరిజనుల సంక్షేమానికి 31వ సర్వే నంబర్‌లోని 32 ఎకరాల ఏస్తీర్ణం గల భూమిని సాగు నిమిత్తం ప్రభుత్వం ఇచ్చింది. రెండు సంవత్సరాల పంట పండించుకున్న తర్వాత ఒక పట్వారీ చేసిన అవకతవకలు, అక్రమాల మూలంగా హరిజన, గిరిజనులకు దక్కవలసిన ఆ భూమి భూస్వాముల వశమైంది. అంతేగాకుండా అక్రమ స్వాధీనం పేరుతో వీరిపై కేసులుపెట్టి భూమిని, అందులోని మువ్వుల పంటను భూస్వాములు స్వాధీనం చేసుకున్నారు.

కండ్లపల్లి గ్రామంలో జీవనోపాధి లభించక, ఆకలిచావుల భయంతో వారపాక లక్ష్మయ్య, రామర్సు, రాజయ్య, గంగయ్య, చినభీమయ్య, నర్సమ్మ, ఎల్లయ్య అనే వ్యక్తులు ఇతర ప్రాంతాలకు తరలిపోయినట్లు తెలిసింది. ప్రస్తుతం రెండు మూడు రోజులకొకసారి మాత్రం గంజి, అంబలి త్రాగుతున్నామని, మరికొద్ది రోజులుపోతే తమకు అది కూడా దొరకక ఆకలి చావులకు గురయ్యే ప్రమాదముందని ఆ గ్రామస్తులు భయపడుతున్నారు.

నగం ధరణే వీర, ధోవతులు, రెండు రూపాయలకే కిలో బియ్యం వంటి సంక్షేమ పథకాలు బలహీనవర్గాల సంక్షేమానికి ప్రవేశపెట్టామని తెలుగుదేశం పార్టీ నగర్వంగా ప్రకటించుకున్నది. కానీ వారికి ఏ సంక్షేమ పథకాలు అందడం లేదు. చిరిగిపోయిన బట్టలతో, తిండానికి ఒకపూటయినా తిండి దొరకక కడు దయనీయస్థితిలో ఉన్న కండ్లపల్లి గ్రామ హరిజన, గిరిజనులకు ఆర్థిక సహాయం అందించి, వారి సంక్షేమానికి కృషి చేయాల్సిన అవశ్యకత ఎంతైనా ఉంది.

సారంగపూర్ మండలాన్ని ఆదర్శ మండలంగా తీర్చిదిద్దుతామని ప్రకటిస్తున్న ప్రభుత్వం దృష్టికి కండ్లపల్లి గ్రామ హరిజనుల కడగండ్లు కనిపించకపోవడం శోచనీయం. ఇకనైనా ప్రభుత్వం మేల్కొని కండ్లపల్లి గ్రామ హరిజనుల సంక్షేమానికి కృషి చేసి మండలాన్ని ఆదర్శవంతంగా చేయాలి. ఒకవైపు ప్రజలు ఆకలిమంటలతో గడుపుతుంటే 'ఆదర్శ మండలం' ఎలా సాధ్యమవుతుందో ఏలిక వారికే ఎరుక!

బాలికలకళాశాల స్థాపనకు కేశవస్మారక విద్యాసమితి కృషి

హైదరాబాద్, జూన్ 13:

1989 జూలై 20వ ప్రారంభింపబడిన కేశవ స్మారక విద్యాసమితి స్వర్ణోత్సవాలు 1990 జూలై 20తో ముగుస్తున్నాయి. ఈ సందర్భంగా జరుగలోయే ముగింపు ఉత్సవంలో పాల్గొనవలసినదిగా రాష్ట్ర గవర్నర్ శ్రీ కృష్ణకాంత్, ఉత్తరప్రదేశ్ గవర్నర్ శ్రీ సత్యనారాయణరెడ్డి (పూర్వవిద్యార్థి, కే.స్మా. విద్యాలయం), రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ మర్రి చెన్నారెడ్డి, మంత్రి హనుమంతరావు (పూర్వవిద్యార్థి)లను ఆహ్వానించబోతున్నారు. ఈ సందర్భంగా ఒక విద్యాసదస్సు, పూర్వ విద్యార్థుల బృహత్ సమ్మేళనం జరుపతలపెట్టారు.

స్వర్ణోత్సవాల సందర్భంగా విద్యాసమితి నూతన సంస్థల ఏర్పాటులో భాగంగా ఈ విద్యాసంవత్సరం నుండి బాలికల జూనియర్ కళాశాల స్థాపించబోతున్నది. ప్రయత్నాలు చురుకుగా సాగుతున్నాయి. విద్యావేత్తల, దాతల, ప్రజల ప్రోత్సాహ ఉత్సాహాలతో భవిష్యత్‌లో ఈ సంస్థ మరిన్ని సాధారణ విద్యాసంస్థలను, సాంకేతిక విద్యాసంస్థలను స్థాపించి సామాజిక శ్రేయస్సు లక్ష్యంగా విద్యా క్షేత్రంలో పురోగమించాలని ప్రయత్నం చేస్తుందని సొసైటీ కార్యదర్శి తెలిపారు.

బస్సు సర్వీసుల్ని రద్దుచేయవద్దు

అమడగూరు, జూన్ 13:

రాడికల్స్ విధ్వంసక చర్యల వలన అమడగూరు మండలంలోని గ్రామాలకు రాత్రిపూట ఆర్టీసీ బస్సు సర్వీసులను రద్దుచేశారు. ఈ రద్దుతో ప్రయాణీకులు తీవ్రమైన కష్టనష్టాల్ని ఎదుర్కొంటున్నారు. రాడికల్స్ బస్సుల్ని దగ్ధం చేస్తున్నారనే కారణంతో ముందు జాగ్రత్త చర్యగా బస్సుల్ని రద్దుచేసినట్లు తెలిసింది.

అసలే వెనుకబడిన ప్రాంతానికి బస్సు సర్వీసులు అంతంతమాత్రంగా వుండటంతో రద్దుచేయటం వలన ప్రయాణీకుల బాధలు వర్ణనాతీతమని కనుక బస్సు సర్వీసుల్ని రాత్రిళ్ళు కూడా పునరుద్ధరించవలసినదిగా ప్రయాణీకులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

అపవిత్రమైపోతున్న మంత్రాలయం

భక్తుల ఆవేదన

కర్నూలు, జూన్ 13:

జిల్లాలో ఉన్న పవిత్ర పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలో మత్తుపానీయాలు కల్లూ, సారా, బ్రాందీ అమ్ముతున్నారనీ, పుణ్యక్షేత్రంలో మాంస విక్రయకేంద్రాలు కూడా వున్నాయని, ఇవి భక్తులకు బాధ కలిగించే విషయమని బి.జె.పి. పట్టణ కార్యదర్శి శ్రీ పి. నాగాంజనేయులు, బి.జె.వై.ఎం, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ దేశాయి చంద్రన్న ఒక ప్రకటనలో విమర్శించారు.

శ్రీశైలంలో వీటి అమ్మకాల్ని నిషేధించినట్లుగా, మంత్రాలయంలో కూడా వీటి అమ్మకాన్ని నిషేధించాలని, లేకుంటే ఉద్యమం నిర్వహించాల్సి వస్తుందనీ వారు తమ ప్రకటనలో హెచ్చరించారు.

ఎమ్మిగనూరు మునిసిపల్ వైస్‌ఛైర్మన్ విలేఖరుల మీద విరుచుకుపడటాన్ని వీరు మరో ప్రకటనలో ఖండించారు. పాత్రికేయుల మీద రాజకీయ నాయకులు మండిపడటం సంస్కారం కాదని వీరు తమ ప్రకటనలో తెలిపారు.

రంగారెడ్డి జిల్లాలో దోపిడీలను నివారించండి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, జూన్ 13:

రాజధాని నగర శివారు ప్రాంతమైన రంగారెడ్డి జిల్లాలో రోజురోజుకు దోపిడీలు, దొంగతనాలు విపరీతంగా పెరుగుతున్నాయని, ప్రభుత్వం వెంటనే జిల్లా పోలీస్ సిబ్బందికి ఆధునిక ఆయుధాలను, వాహనాలను ఎక్కువ సంఖ్యలో కేటాయించి దోపిడీలను నివారించాలని భారతీయ జనతాపార్టీ రంగారెడ్డి జిల్లా ప్రధానకార్యదర్శి శ్రీ పి. సుధాకరశర్మ నేడొక ప్రకటనలో డిమాండ్ చేశారు.

తెలుగుదేశం పార్టీ తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్(ఐ) పార్టీ మూకుమ్మడిగా పోలీసు అధికారులను బదిలీ చేయగలిగింది కాని దోపిడీలను నివారించలేకపోయిందని ఆయన విమర్శించారు.

రాష్ట్రపౌరసరఫరాల కార్పొరేషన్ రికార్డు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, జూన్ 13::

రాష్ట్ర అవతరణానంతరం మొట్టమొదటిసారిగా భారత ఆహారసంస్థకు 21,61,100 టన్నుల బియ్యం సరఫరా చేసి రాష్ట్ర పౌరసరఫరాల కార్పొరేషన్ రికార్డు సాధించిందని రాష్ట్ర పౌరసరఫరాల కమిషనర్ శ్రీ సి.డి. అర్స్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎఫ్.సి.ఐ.కి కేవలం ఇరవై లక్షల టన్నుల బియ్యం సరఫరా చేయవల్సి ఉండగా అదనంగా ఒక లక్షా 61 వేల 100 టన్నుల బియ్యం సరఫరా చేశామని, పన్నెండు లక్షల టన్నుల బియ్యాన్ని సంప్రదింపుల ధరకు కొనగోలు చేయవల్సి వుండగా 12,07,414 టన్నుల బియ్యాన్ని కొనుగోలుచేసిందని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.

రేషన్ కార్డులరద్దుపై 'దేశం', బిజెపి ధర్నా

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, జూన్ 13:

అకువచ్చ బోగస్ రేషన్ కార్డుల పేరిట ఉన్న రేషన్ కార్డులనే రద్దుచేస్తున్నారని ఆరోపిస్తూ నగర శివార్లలోని ఉప్పల్ మండల రెవిన్యూ కార్యాలయం ఎదుట నేడు రెండవరోజుకూడా తెలుగుదేశం, భారతీయ జనతాపార్టీ కార్యకర్తలు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ ధర్నా కార్యక్రమానికి ఉప్పల్ మండల తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీ బుచ్చన్న గౌడ్, రంగారెడ్డి జిల్లా భారతీయ జనతాపార్టీ నాయకులు శ్రీ ప్రభాకర్ నాయకత్వం వహించారు.

రాష్ట్రంలో అట్టడుగు వర్గాలు అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో తెలుగుదేశం పార్టీ ప్రవేపెట్టిన అకువచ్చ కార్డులను ఒక పథకం ప్రకారం రద్దుచేయాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం కుట్ర పన్నుతోందని శ్రీ బుచ్చన్న గౌడ్, శ్రీ ప్రభాకర్ ఆరోపించారు.

మహిళా ఎం.ఆర్.వో.ను ఘెరావ్ చేసిన మహిళలు

అకువచ్చ రేషన్ కార్డుల రద్దుపేరిట ప్రభుత్వ కుట్రను త్రిప్పికొట్టాలని ఉప్పల్ ప్రాంతానికి సంబంధించిన 200 మంది మహిళలు స్థానిక మండల రెవిన్యూ అధికారిని ఘెరావ్ చేశారు. బోగస్ రేషన్ కార్డుల పేరిట అకువచ్చ కార్డులను రద్దు చేయడంపట్ల వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు.

14 ఉప్పల్ బంద్‌కు పిలుపు

రేషన్ కార్డుల పరిశీలన పేరుతో జరుగుతున్న కార్డుల మార్పిడిని విరసిస్తూ ఈ నెల 14 వ తేదీన ఉప్పల్ బంద్‌ను పాటించాలని బి.జె.పి., టి.డి.పి. పార్టీలు నిర్ణయించాయి.

ప్రభుత్వ వైద్యశాల ఆవరణలో నిర్మించిన ఐ.ఎం.ఎ. భవనానికి 95వేలు ఆర్థికసహాయం చేసిన శ్రీ విన్సెంట్ పీరర్. వైద్యవిధానపరిషత్ డిప్యూటీ కమిషనర్ డా. వై.రామసుబ్బయ్య కూడా చిత్రంలో ఉన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంలో తెలుగుదేశం కార్యకర్తలపై దాడులు

నంద్యాల, జూన్ 13:(నవవార్త)

అధికారంలో వున్న కాంగ్రెస్ 6 నెలలో ఎన్నో ప్రజాస్వామిక వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టడమే కాకుండా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలమీద దాడులు, దౌర్జన్యాలు, హత్యలు, దహనకాండలు సాగించడం, అడేవిధంగా హరిజన, గిరిజన, బలహీనవర్గాలపై దాడులు, ఆస్తుల ధ్వంసం, మానభంగాలు చేయడంవంటి ఎన్నో అకృత్యాలు జరుగుతున్నాయని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి శ్రీ మాధవరెడ్డి, మాజీ మంత్రులు శ్రీ బి.వి.మోహన్‌రెడ్డి, శ్రీ ఎస్.ఎం.డి. ఫరూక్ అన్నారు.

ఆళ్ళగడ్డ శాసనసభ్యుడు శ్రీ భూమా వీరశేఖర్ రెడ్డి నిరాహారదీక్ష కొనసాగిస్తున్న సందర్భంగా ఆయనను పరామర్శించడానికి వెళుతూ మార్గమధ్యంలో నంద్యాల ఆర్ అండ్ బి అతిథి గృహంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడారు.

రాష్ట్రంలో జరుగుతున్న అకృత్యాల గురించి ఎన్నో సందర్భాల్లో ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయినా ఏమాత్రం పట్టించుకోవడంలేదని వారు ఆరోపించారు. ఈ రోజు న్యాయబద్ధంగా, చట్టబద్ధంగా, ధర్మబద్ధంగా పని చేయవలసిన పోలీసు అధికారులపై కాంగ్రెస్ నాయకులు వత్తిడి తెచ్చి న్యాయబద్ధంగా వ్యవహరించకుండా అడ్డు తగులుతున్నారని, సమర్థవంతంగా పని చేసే పోలీసు అధికారులు ఎంతో మంది నేడు అధికారంలో వున్నారని, అయితే వారు ఏ పార్టీ అధికారంలో వున్నా ప్రజలకు రక్షణ కల్పించి, న్యాయం చేకూర్చవలసిన బాధ్యతవారిదేనని, నిజమైన నిందితులమీద చట్టాలు తీసుకోవలసిన బాధ్యత కూడా వారిదేనని వారు అన్నారు. ప్రస్తుతం అక్కడక్కడా తెలుగుదేశం కార్యకర్తలను నాయకులను కాంగ్రెస్ నాయకులు వత్తిడికి గురి చేసి తప్పుడు కేసులు బనాయించడం జరుగుతున్నదని ఉప్పల్‌వారిపై అళ్ళగడ్డ ఎం.పి.పి అధ్యక్షుడు శ్రీ నాగిరెడ్డి సైన కాంగ్రెస్‌వారి వత్తిడితో తప్పుడు కేసు బనాయించడం జరిగిందని శ్రీ మాధవరెడ్డి అన్నారు.

తెలుగుదేశం ప్రభుత్వంలో బలహీనవర్గాలవారి కొరకు సంవత్సరానికి 1 లక్ష 50 వేల పక్కా ఇళ్ళు నిర్మిస్తూ అరువు సంవత్సరాలలో 10 లక్షల 50 వేల పక్కా ఇళ్ళు నిర్మించిన మొదట భారతదేశంలో తెలుగుదేశం ప్రభుత్వం అధీనంలో వున్న ఆంధ్రప్రదేశ్‌కు తప్పించి దన్న విషయం జగమెరిగిన సత్యమని వారన్నారు.

హరిజన, గిరిజన, బలహీనవర్గాల సంక్షేమం కొరకు ప్రవేశపెట్టిన 2 పథకాలకు కిలో బియ్యం పథకాన్ని నీతిమాలిన విధంగా రద్దుచేసి ఇప్పుడు పేదలకు కిలో బియ్యం 40 నుండి 50 శాతం కాస్తా పెరిగేటట్లు చేసి పేద దారిద్ర్యరేఖకు దిగువనున్న హరిజన, గిరిజనులకు అన్యాయం చేస్తున్నారని వారు ఆరోపించారు.

రైతులకు పంటబీమాకు, పండించిన పంటకు గిట్టుబాటు ధరలేక నష్టపోతున్న కమిటీలో తెలుగుదేశం ప్రభుత్వం గత పక్షపాతి పార్టీలుగా మారి 35 సంవత్సరాల కాలంలో కేవలం 5 లక్షల వ్యవసాయ కనెక్షన్లు వుండగా, ఆరువర్ల సంవత్సరాలకాలంలో 5 లక్షల 50 వేల వ్యవసాయ కనెక్షన్లు ఇవ్వడం జరిగిందని శ్రీ మాధవరెడ్డి తెలిపారు. రైతులను ఆదుకోవే నిమిత్తం ప్రతిసంవత్సరం 1 లక్ష విద్యుత్ కనెక్షన్లు ఇవ్వడం జరిగిందని, అయితే ప్రస్తుతం 25 వేల కనెక్షన్లు మాత్రమే కేటాయించడం జరుగుతోందని, రాష్ట్రంలో ఖర్చులకే 3 లక్షల తుంది కనెక్షన్లకొరకు దరఖాస్తు చేసుకున్నారని, ప్రతి సంవత్సరం 25 వేల చొప్పున ఇస్తూ వెళ్తే నివర్తివానికి అంటే వరకు 12 సంవత్సరాలు పడుతుందని, దీనివల్ల రైతులకు ఎంతో ఇబ్బంది జరుగుతుందని శ్రీ రెడ్డి వివరించారు.

ప్రస్తుతం కాంగ్రెస్ నాయకులు కరెంటు చార్జీలు పెంచుతాం, స్లాబ్ రేటు పెంచుతామని చెప్పటం జరుగుతున్నదని, ఇప్పటికే ఎన్నో ఇబ్బందులతో, సమస్యలతో, కష్టాలతో, నష్టాలతో బ్రతుకే భారమైపోతున్న రైతుకు కాయితాలు ఇచ్చే బదులు స్లాబ్ రేటు పెంచుతామనడం విచారకరమని శ్రీ రెడ్డి అన్నారు.

1983వ సంవత్సరానికి ముందు ఆర్టీసీ దాదాపు దు.80 కోట్ల నష్టంతో నడుస్తూ వుండేదని, అయితే 'దేశం' ప్రభుత్వం వచ్చిన తరువాత ఎన్నో రకాల చర్యలు తీసుకొని లాభాలబాటలోకి మళ్ళించడం జరిగిందని, ఆర్టీసీ ఇంధనం మిగులులాభాలలో పైర్లు అరుగుటంలో క్రొత్త పంథాలు కనిపెట్టి భారతదేశంలోనే అగ్రగామిగా నిలిచిందని శ్రీ మాధవరెడ్డి తెలిపారు.

ఎక్సైజ్ శాఖలో భారీ బదిలీలు?

కరీంనగర్, జూన్ 13::(నవవార్త)

కరీంనగర్ జిల్లా ఎక్సైజ్ శాఖలో ఈనెలాఖరిలోగా 'భారీ ఎత్తున' సబ్ ఇన్‌స్పెక్టర్ల బదిలీలు జరుగనున్నట్లు విశ్వసనీయంగా తెలియవస్తోంది. జిల్లాలోని కొన్ని రేంజ్‌ల్లో సబ్ ఇన్‌స్పెక్టర్ల పని తీరువట్ల ఆయా నియోజకవర్గాలకు సంబంధించిన ఎం.ఎల్.ఎలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంటుకు ఫిర్యాదులు చేశారని తెలిసింది. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో వున్నప్పుడు ఆ పార్టీకి చెందిన ఎం.ఎల్.ఎలు అడుగుజాడలలో వుంటే సబ్ ఇన్‌స్పెక్టర్లను నియమించడమేనన్నారు. ఈ కారణంగా వారు తమకే తెలుగుదేశంకు చెందిన ఎం.ఎల్.ఎలు సంబంధిత అధికారులపై వత్తిడితెస్తూ మంత్రికి కూడా ఫిర్యాదు చేయడంతో ఈ నెలాఖరులోగా జిల్లాలోని ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్లను బదిలీ చేయమని మంత్రి మౌఖిక ఆదేశాలు ఇచ్చారని తెలిసింది.

జిల్లాలో తీవ్రవాదుల ప్రాబల్యం వున్న అత్యధిక మండలాల్లో పాత దర తగ్గించాలని కుట్రలు జరుగుతోంది. దీంతో చాలా దుకాణాలు మూతపడి ప్రభుత్వానికి రావలసిన లక్షల రూపాయల ఆదాయం రాకుండాపోతోంది. ఈ దుకాణాలు తెరిపించి ప్రభుత్వానికి ఆదాయం వ

వాణిజ్యవీధి

ఎగుమతి-దిగుమతి విధానంలో మార్పులు

న్యూఢిల్లీ, జూన్ 13: వాణిజ్య, పరిశ్రమలవర్గాల సూచనల మేరకు కేంద్రప్రభుత్వం ఎగుమతి-దిగుమతుల విధానంలో క్రింది 12 మార్పులను ప్రకటించింది.

రూపాయలలో చెల్లింపులు జరిగే ఎగుమతులపై కరెన్సీ బ్యాలెన్సు వుండాలన్న షరతు కొన్నిటి విషయంలో మాత్రమే వర్తింపచేయాలి. దేశంలో గట్టి పారిశ్రామిక పునాది వున్న సర్కుకుల ఎగుమతి విషయంలో ఈ షరతు వర్తించదు. ఎగుమతి సంస్థగా గుర్తింపు పొందడానికి ఒక సంస్థ నికరంగా ఆర్జించవలసిన దేశీ ద్రవ్యం మొత్తం రు.5 కోట్ల నుండి రు.4 కోట్లకు తగ్గించబడింది. వస్తుత విధానకాలంలో ఎగుమతి సంస్థ తిప్తి ముగిసే సంస్థలకు మళ్లీ ఆ తిప్తి పొందేలోగా తగిన ప్రయోజనాలు ప్రభుత్వం ప్రకటించిన మార్పులకు కల్పించబడినవి.

ఎగుమతి సరుకుల ఉత్పత్తికి కావలసిన ముడి పదార్థాలు వగైరా 18 నెలలకు తక్కువకు అవసరమన్న దాని ప్రాతిపదికపై నష్టిమెంటరీ లైసెన్సులకు అర్హత ఇప్పుడు నిర్ణయిస్తారు. ఇదివరలో 12 నెలల అవసరాల ప్రాతిపదికపై ఈ లైసెన్సులకు అర్హతను నిర్ణయించేవారు. అడ్వాన్సు లైసెన్సింగ్ పద్ధతి క్రింద, యితీ మంకంతో యంత్రాల దిగుమతి వివరమైన పద్ధతులు ప్రకటింపబడినవి. ఈ పథకం పరిధి విస్తరణకు సంబంధించిన కరకాల సూచనలు చేయబడినవి. ఇందుకు సంబంధించిన కమిటీ సమావేశం గురువారం జరుగుతుంది. ఆ సమావేశంలో ఆ సూచనలు గురించి చర్చిస్తారు.

దుస్తులు, తోలు వస్తువుల ఎగుమతిదారులను ఇప్పుడు ట్రిమ్మింగ్స్‌ను, ఎంబెల్లిష్‌మెంట్స్‌ను దిగుమతి చేసుకోనిస్తారు. అయితే వీటి విలువ ఎగుమతుల ఆధారంగా జారీ చేసే రీప్లెనిష్‌మెంట్ లైసెన్సు విలువలో 5 శాతానికి మాత్రమే పరిమితం చేశారు. అదే విధంగా ఇలాంటి ఎగుమతిదారులు జీప్‌లు, పాసెంజర్లను 5 శాతం వరకు దిగుమతి చేసుకోవచ్చు.

పుస్తకాలు, వార్తాపత్రికలు ఎగుమతి చేసేవారు ఇప్పుడు రీప్లెనిష్‌మెంట్ లైసెన్సులపూర్తి విలువమేరకు న్యూస్‌ప్రింట్ దిగుమతి చేసుకోవచ్చు.

1990-91 ఎగుమతి సంస్థలకు, వాణిజ్యసంస్థలకు మంజూరు చేసిన అదనపు లైసెన్సుల విలువలో 5 శాతం వరకు ఆ సంస్థలు బాదంకాయలు దిగుమతి చేసుకోవచ్చు.

ఎగుమతి, వాణిజ్య సంస్థల ప్రతిపత్తికి, అదనపు లైసెన్సులకొరకు దరఖాస్తులు సమర్పించడానికి ఆఖరు తేదీని డిసెంబర్ 31 వరకు పొడిగించారు. ఇనుపఖనిజం మినహా వర్గీకరించబడిన మినరల్స్, ఖనిజాలన్నీ ఇప్పుడు ఎగుమతి ప్రోత్సాహకాలకు అర్హములు. నమోదైన ఎగుమతిదారులు తమ రీప్లెనిష్‌మెంట్ లైసెన్సులపై సెకండ్‌హ్యాండ్ యంత్రాలను దిగుమతి చేసుకోవచ్చు. అయితే ఆ ఎగుమతిదారులు ఇందుకు నిర్దిష్టమైన విజ్ఞప్తి చేసుకోవలసి వుంటుంది.

త్వరలో ఎగుమతి విధానం

న్యూఢిల్లీ, జూన్ 13 ముందు జనము ఎగుమతి విధానాన్ని సరళంగా కేంద్ర ప్రభుత్వం రూపొందింది

సంవత్సరం జనము వంట సమస్య తీర్చడం ప్రభుత్వం ప్రతిపాదించిన మార్పులలో జనము విషయంలో కూడా ఎగుమతి విధానాన్ని రూపొందిస్తోంది జనము ఈసారి 95 లక్షల బేళ్లదాకా సంపదవచ్చు ఏడాది ఉత్పత్తి అయిన జనము లక్షల బేళ్లు మాత్రమే రైతులకు లాభమైన ధర లభించాలంటే జనము విషయంలో ప్రభుత్వం మద్దతు వర్తింపచేయవలసి వుంటుందని అధికారవర్గాలు పేర్కొన్నాయి

ప్రభుత్వం త్వరలో ప్రకటించనున్న జనము ఎగుమతి విధానం పరిశ్రమ అవసరాలను సబ్సిడీ లేకుండానే తీరుస్తుంది కనీస మద్దతు ధరలకంటే తక్కువస్థాయికి జనము ధరలు పడిపోకుండా మార్కెటింగ్ ప్రభుత్వ విధాన ప్రధాన లక్ష్యం. అంతర్జాతీయ మార్కెట్లలో జనము ధరలు ఎగుమతులకు అనుకూలంగా వున్నాయి. అందువేత బంగ్లాదేశ్ వలెనే భారత్ కూడా ఇందువల్ల ప్రయోజనం పొందాలనుకుంది.

ఇదిలా వుండగా బి-ట్రిల్స్‌కు రెగ్యులర్ ప్రాతిపదికన అర్హతలు ఇచ్చేందుకు ఆహార పౌరసరఫరాల శాఖ లంగీకరించింది భారత్ జూట్ కార్పొరేషన్ జూట్ 'బ్యాలర్' నిల్వలు చేసేందుకు ఆలోచిస్తోంది

పశ్చిమబెంగాల్ పరిశ్రమలకు అజిత్ సింగ్ అభయం

న్యూఢిల్లీ, జూన్ 13: పశ్చిమబెంగాల్‌లోని పరిశ్రమల పునరుద్ధరణకు అవసరమైన సహాయాన్ని అందిస్తామని కేంద్ర పరిశ్రమలశాఖ మంత్రి శ్రీ అజిత్‌సింగ్ హామీ ఇచ్చారు.

నాలుగు దశాబ్దాలుగా నిర్లక్ష్యానికి గురైన పశ్చిమబెంగాల్ రాష్ట్రంలోని పరిశ్రమలకు, తొలగించబడిన కార్మికులకు సహాయాన్ని, పునరావాసాన్ని కలుగజేస్తామని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబసుతో శ్రీ సింగ్ చెప్పారు.

ఆదివారం రాత్రి శ్రీ సింగ్ నివాసంలో ముఖ్యమంత్రి జ్యోతిబసుతో పాటు, రాష్ట్ర ఆర్థికమంత్రి శ్రీ అషిం దాస్‌గుప్తా శ్రీ అజిత్‌సింగ్‌తో సమావేశమైనప్పుడు ఈ హామీ ఇచ్చారు.

మూతపడిన పరిశ్రమలను తెరిపించడానికి మార్గాలను కనుగొనాలని, పెండింగ్ ప్రాజెక్టులకు అనుమతినివ్వాలని శ్రీ జ్యోతిబసు శ్రీ సింగ్‌ను కోరారు.

పశ్చిమబెంగాల్‌లో ఉన్న పరిశ్రమల సమస్యలను శ్రీ బసు వివరించారు.

ఖాయిలాపడిన పరిశ్రమలను మూసివేయటంవల్ల నిరుద్యోగం విపులవిడిగా పెరుగుతున్న విషయాన్ని శ్రీ బసు ప్రధానంగా చర్చించారు. దీనికి ఉదాహరణగా బెంగాల్ లాంప్స్, పెట్రోకెమికల్ ప్రాజెక్టులాంటి పరిశ్రమలను ఆయన గుర్తు చేశారు.

నిత్యావసరసరుకుల జాబితానుండి వంటనూనెలు తప్పించాలి

బరోడా, జూన్ 13: 1955 ముఖ్యావసర సరుకుల చట్టం క్రింద యిచ్చిన నిత్యావసర సరుకుల జాబితానుండి వంటనూనెలను, వనస్పతిని తొలగించాలని నేషనల్ డెయిరీ డెవలప్‌మెంట్ బోర్డు (ఎన్.డి.డి.బి.) సూచించింది.

దేశంలో వంటనూనెల పరిస్థితిపై విడుదల చేసిన నివేదికలో వంటనూనెలను నిత్యావసర సరుకుల క్రింద వర్గీకరించడంవల్ల యిదివరలో వంటనూనెల విధానంలో పలు అవకతవకలకు దారి తీసిందని, వనస్పతి పరిశ్రమకు అతి చౌక ధరకు వంటనూనెలు సప్లయ్ చేయవలసి వచ్చింతని, పెద్ద ఎత్తున వంటనూనెలను దిగుమతి చేసుకోవడంతో దేశంలో ధరలు బాగా పడిపోయాయని ఎన్.డి.డి.బి. పేర్కొంది.

మార్కెట్ యార్డ్ హమాలీల కూలీరేటు పెంచండి

నాగర్‌కర్నూలు, జూన్ 13: వ్యవసాయ మార్కెట్‌లో పనిచేస్తున్న హమాలీ, చోటా కార్మికుల కూలీరేట్లు పెంచాలని, ఈ వృత్తిపై దాదాపు 150 మంది జీవిస్తున్నారని, గత నాలుగు సంవత్సరాలుగా కూలీ రేటు పెంచలేదని దడవాయి కార్మిక సంఘం, చోటా కార్మిక సంఘం వారు ఈ నెల 10వ తేదీనుండి సత్యాగ్రహం చేస్తున్నారు. తమ కూలీరేటు సమస్య పరిష్కరించే వరకు మార్కెట్ కార్యకలాపాలు ఆగిపోతాయని, దానికి తమని నిందించరాదని, రైతులు, వ్యవసాయదారులు తమతో సహకరించి తమ సమస్య పరిష్కరించేటట్లు మాడాలని వారు విజ్ఞప్తి చేశారు. (కం)

హెచ్.పి.సి.యల్‌కు నూతన చైర్మన్

విశాఖపట్నం, జూన్ 13: [నవ పార్టి] : హిందూస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్‌కు నూతన చైర్మన్-మేనేజింగ్ డైరెక్టర్‌గా పి. రామకృష్ణన్ నియామకం జరిగింది.

ఇంతకుముందు శ్రీ రామకృష్ణన్ ఇదే కార్పొరేషన్‌లో మార్కెటింగ్ డైరెక్టర్‌గా పని చేశారు. ఈయన పూనే యూనివర్సిటీ నుండి బి.ఇ. మెకానికల్ పదివారు. ఈ కార్పొరేషన్‌లో వివిధ శాఖల్లో 30 సంవత్సరాల అనుభవం వుంది. తొలుత ఆపరేషన్స్ డైరెక్టర్‌గా కార్పొరేషన్‌లో 1960లో చేరారు. మార్కెటింగ్‌లో 9 సంవత్సరాలు సీనియర్ స్థానంలో వున్నారు. అంతకుముందు ఇంజనీరింగ్ మరియు ప్రాజెక్టులో జనరల్ మేనేజర్‌గా చేశారు. వాషి టెర్మినల్ బొంబే, పూనే పైప్‌లైన్స్, నిగిడిలోని మేనేజ్‌మెంట్ డెవలప్‌మెంటు ఇనిస్టిట్యూట్‌లోను ఆయన పని చేశారు. ఆయన వయస్సు 56 సంవత్సరాలు.

హైదరాబాద్ మార్కెట్

హైదరాబాద్, జూన్ 13:

నేడిక్కడ వ్యవసాయోత్పత్తులు, పప్పుదినుసులు, నూనె విత్తుల క్వింటాల్ కొనుగోలుదరులు యిలా వున్నాయి.	
ధాన్యం:	
(కొత్తవి)	రు 470.00
పంటలు(పాతవి)	రు.
(కొత్తవి)	రు. 335.00
పప్పులుతెల్లవి	రు. 290.00
పచ్చి	రు. 200.00
పాతవి	రు. 190.00
జొన్నలు	రు. 220.00
గోధుమలు	రు.
పుక్కతౌన్నలు	రు. 230.00
నూనెగింజలు:	
వేరుశనగ	రు. 430.00
సన్‌ఫ్లవర్	రు. 400.00
కొబ్బరిబేడలు	రు. 1165.00
ఆముదపప్పు	రు. 1040.00

నూనె, బంగారు ధరలు

హైదరాబాద్, జూన్ 13:

బంగారు(24క్యారెట్లు)10గ్రాములు

నాణెగోలు ధర: రు. 3240.00;

అమ్మకం ధర: రు.3280.00,

శుద్ధమైన నూనె (కె.జి.)

నాణెగోలు ధర: రు. 6550;

అమ్మకం రేటు: రు. 6600;

పిల్లరధర: రు. 67.00

బొంబాయి:

నూనె స్పాట్ (కె.జి.)

0.999 ఫైన్‌నెస్ రు. 6765-00;

0.916 ఫైన్‌నెస్ రు. 6749.00,

స్టాండర్డు బంగారం(10 గ్రా.):

24క్యారెట్లు రు. 3345-00;

22క్యారెట్లు(10గ్రా.):

రు. 3066-00.

మద్రాసు:

బంగారు(24క్యారెట్లు)10గ్రాములు

స్టాండర్డ్ ధర: రు. 3450.00;

ఆభరణాల ధర: రు.3260.00,

శుద్ధమైన నూనె (కె.జి.)

కడ్డీ ధర: రు. 69.70;

పిల్లర ధర: రు. 71.00

పెసరపప్పు	రు. 1055.00
శనగపప్పు	రు. 925.00
మసూర్ గ్రాన్‌దాల్	855.00
నూనెవిత్తులు:	
వేరుసెనగవిత్తులు (80కె.జి.లు)	రు. 1000.00
నువ్వులు	రు. 998.00
ఆముదాలు	రు. 640.00
కరడ్‌విత్తులు	రు. 610.00
నూనెలు	
వేరుశనగనూనె	రు. 2880.00
ఆముదం	రు. 1460.00
నువ్వులనూనె	రు. 3580.00
కేకులు	
వేరుశనగపిట్టు 70కె.జి.లు	రు. 265.00
నువ్వులపిట్టు	రు.
ఆముదం పిట్టు	రు. 104.00
ఎండుమిర్చి	
మొదటిరకం(సన్నది)	రు. 850.00
2వరకం	రు
ఉల్లిపాయలు	రు. 160.00
చింతపండు	రు. 850.00
పసుపు	రు. 700.00
వెల్లుల్లి	రు. 800.00
అల్లం	రు. 800.00
చెల్లం	
అనకాపల్లిరకం	రు. 500.00
నిజామాబాద్‌రకం	
ఉప్పు	రు 60.00
చక్కెర-డి-30	రు 780.00
కోడిగుడ్లు(డజన్)	రు 7.20
తమలపాకులు:	
వెన్నూరు(గరిష్ఠ)	రు 35.00
,, (కనిస)	రు 15.00
ఓరంపాడు(గరిష్ఠ)	రు 25.00
,, (కనిస)	రు 10.00
కూరగాయలు:	
ఉర్లగడ్డలు:	
మలక్‌పేట	రు
సికింద్రాబాదు	రు 33.00
నల్లిమండి	రు 30.00
మీర్‌పాలంమండి	రు 28.00
టమేటోలు:	
మలక్‌పేట	రు 45.00
సికింద్రాబాదు	రు 27.00
నల్లిమండి	రు 35.00

విశ్వదర్శనం

అల్బేనియన్లకు ఆనందం!

కమ్యూనిస్టు దేశాలలో ఒక దాని వెంట ఒకటిగా అనూహ్యమైన పరిణామాలు సంభవిస్తున్నాయి. స్వేచ్ఛావాయువులు ఒక్కసారిగా వీయడం ప్రారంభించి ఇంతవరకు 'ఇనుప బందిఖానాలలో' వున్న ప్రజలకు కొత్త ఊపిరి పోస్తున్నాయి. ఐరోపాలో ఒకే పార్టీ ఆధిపత్యంలోవున్న సనాతన కమ్యూనిస్టు దేశాలలో అల్బేనియా ఒకటి!

"మేమూ తక్కువేం తినలేదు" అన్నట్టుగా అల్బేనియా కూడా తన పౌరులకు ఎన్నో రకాల స్వేచ్ఛలను ప్రకటించింది. ఇందుకు సంబంధించి ఇటీవలనే పార్లమెంటు కొన్ని కొత్త చట్టాలను చేసింది. వీటి ప్రకారం అల్బేనియన్లకు ఇప్పుడు యితర దేశాలను సందర్శించడానికి పాస్‌పోర్టులు లభిస్తాయి. తమ యిష్టం వచ్చిన మత విశ్వాసాలను పాటించడానికి వీలు కలుగుతుంది. కడచిన 23 సంవత్సరాలుగా ఈ స్వేచ్ఛ అల్బేనియన్లకు లేదు. ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి పెరెజ్-డి క్యూలర్ మొదటిసారిగా మొన్న మే నెలలో అల్బేనియా రాజధాని టిరానాను సందర్శించారు.

పోలీసులతో తలపడుతున్న మనిలా ప్రదర్శకులు!

సిలిప్పీన్స్‌లోని అమెరికన్ స్థావరాల భవితవ్యం?

అగ్ర రాజ్యాలు నిరాయుధీకరణ గురించి, శాంతి గురించి పదే పదే ప్రకటనలు చేస్తున్నా, వివిధ ప్రాంతాలలోని తమ సైనిక స్థావరాలను మాత్రం ఉపసంహరించుకునే సంగతిని మాత్రం ప్రస్తావించడం లేదు. ఫిలిప్పీన్స్‌లో అమెరికాకు ఎన్నో సైనిక స్థావరాలు వున్నాయి. అందులో క్లార్క్ వైమానిక స్థావరం, సూబిక్‌బే నౌకా స్థావరం ముఖ్యమయినవిగా చెప్పవచ్చు. ఇవిగాక చిన్నా, పెద్దా సైనిక స్థావరాలు ఇంకా చాలా వున్నాయి. వీటి కాలు కాలం 1991 సెప్టెంబరుతో ముగుస్తుంది.

కాలును పొడిగించాలని అమెరికా కోరుతోంది. పొడిగింపు గురించి మాట్లాడేముందు పాత కాలు క్రింద చెల్లించవలసిన మిగులు 2220 లక్షల డాలర్లకు ముందు చెల్లించి అప్పుడు మాట్లాడండి అని ఫిలిప్పీన్స్ ఒక నొక్కు నొక్కుతోంది.

అమెరికా ప్రత్యేక దూత రిచర్డ్ ఆర్మిటేజ్ పది పదిహేను రోజుల క్రితం మనిలాను సందర్శించి ఫిలిప్పీన్స్ అధికారులతో ప్రాథమిక చర్చలు జరిపారు. "ఫిలిప్పీనీయులు వద్దనుకుంటే మా స్థావరాలను ఉపసంహరించుకుంటాం" అని ఆర్మిటేజ్ స్పష్టంగా చెప్పారు. మరి ఈ స్థావరాల మూలంగా వచ్చే కోట్లాది డాలర్ల ఆదాయాన్ని ఫిలిప్పీన్స్ ప్రభుత్వం వదులుకుంటుందా అనేది ప్రశ్నార్థకంగానే వుంది. ఇదిలా ఉండగా ఫిలిప్పీన్స్‌లో అమెరికా స్థావరాలను తొలగించి వేయాలని కోరుతూ వందలాది మంది మనిలాలో ప్రదర్శనలు జరిపి, పోలీసులతో ఘర్షణలకు దిగారు. ఈ ఘర్షణలనేపథ్యంలోనే ఆర్మిటేజ్ సంభాషణలు సాగాయి!

శ్రీలంక వామపక్షాలు జీవచ్ఛవాలేనా !

శ్రీలంక రాజకీయ వ్యవహారాలను పరిశీలించిన వారికి అక్కడి వామపక్షాలు నిలువునా సమాధి అయిపోతున్నాయా? అన్న సందేహం కలుగకమానదు. 1970 వరకు ఎంతో క్రియాశీలకమయిన, నిర్మాణాత్మకమయిన పాత్రను నిర్వహించిన ఈ వామపక్షాలు, నేడు అయిన పంథానుకోల్పోయి, ప్రజల మద్దతుకు దూరమయి జీవచ్ఛవాలుగా వుంటున్నాయి.

1960 దశాబ్దంలోను 1970 దశాబ్దంలోను శ్రీలంక ఫ్రీడమ్ పార్టీతో కలిసి శ్రీలంకను పరిపాలించిన వామపక్షాలు 1977 నుంచి యునైటెడ్ రూలింగ్ పార్టీ ధాటికి తట్టుకోలేక పూర్తిగా నీరసించిపోయాయి. ఫలితంగా ఉత్తర శ్రీలంకలోను, దక్షిణ శ్రీలంకలోను జనతా విముక్తి పెరమున (జె.వి.పి.) వంటి తీవ్రవాద రాజకీయ సంస్థలు ఆవిర్భవించాయి.

శ్రీలంకలో ప్రస్తుతం ప్రధానమయిన వామపక్షాలు నాలుగే వున్నాయి. అవి - కమ్యూనిస్టు పార్టీ; లంక సమసమాజ పార్టీ, ట్రాట్‌స్కియేట్ నవ సమాజ పార్టీ, శ్రీలంక మహాజన పార్టీ.

శ్రీలంకలోని తమిళులు తమకు స్వయం నిర్ణయాధికారం కావాలని కోరడానికి చాలా కాలం ముందే - అంటే 1950 నాటికే ఈ వామపక్షాలు మైనారిటీలకు స్వయం నిర్ణయాధికారం యివ్వాలని పట్టుబట్టాయి. తేయాకు తోటల కార్మికుల పౌరుకుల కోసం పోరాడాయి.

1947 ఎన్నికలలో వామపక్షాలకు ఘన విజయం లభించింది. దీనితో అప్పటి ప్రధాన మంత్రి యునైటెడ్ నేషనల్ పార్టీ నాయకుడు డి.ఎస్. సేనా నాయకే ఒక కొత్త చట్టాన్ని తీసుకువచ్చారు. పౌరసత్వం చట్టంగా పిలువబడిన ఈ కొత్త చట్టంవల్ల తేయాకు తోటల్లోని తమిళ కార్మికులలో అధిక సంఖ్యాకులు తమ ఓటింగ్ హక్కును కోల్పోయారు.

దరిమిలా వామపక్షాలు తమ పంథాను మార్చుకున్నాయి. 1980లో సార్వత్రిక సమ్మెకు పిలుపు యివ్వడం ద్వారా 70 వేల మంది కార్మికులు ఉపాధి కోల్పోడానికి కారణమయిన వామపక్షాలు జనంలో ముఖ్యంగా కార్మికులలో పలుకుబడిని కోల్పోయాయి! శ్రీలంక వామపక్షాలు ఈవేళ దుస్థితిలో వుండడానికి 1960, 1970 దశాబ్దాలలో అనుసరించిన సంకీర్ణ రాజకీయాలే కారణమని నవసమసమాజ్ పార్టీ ప్రధాన కార్యదర్శి విక్రమబాహా అంటున్నారు. పాత వామపక్షాలు దేశ రాజకీయాలపై ఎలాంటి ప్రభావాన్ని చూపలేవని పరిశీలకులు స్పష్టంగా చెబుతున్నారు. కొత్త వామపక్షం ఆవిర్భవించి జనతా విముక్తి పెరమున మాదిరిగా విప్లవాత్మకంగా వ్యవహరిస్తే తప్ప శ్రీలంకలో సనాతన వామపక్షాలకు ఇక తావులేదనే మాట సత్య విదూరం కాదు.

(- విఆర్.)

చైనాలో ముమ్మరంగా రాజకీయ తరగతులు

వుహాన్, జూన్ 13: టిబెట్ ఆధ్యాత్మిక నాయకుడు దలైలామా చెప్పినట్లు చైనా పరిస్థితి గత సంవత్సరానికీ ఈ సంవత్సరానికీ ఏ మాత్రం మారలేదని తెలియవచ్చింది. సెంట్రల్ చైనాలో విదేశాంగమంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసిన పత్రికా ప్రతినిధులపర్యాటనలో ఈ అంశాలు వెల్లడయ్యాయి.

గత సంవత్సరం జూన్‌లో విద్యార్థులపై సైనిక చర్య జరిగిన తరువాత నిర్బంధ రాజకీయ శిక్షణ తరగతులు ఎక్కువయ్యాయి. హుషాన్ టౌన్‌షిప్ తప్ప మరొకటి ఎరుగని లీడేపెంగ్‌కు కూడా ఇది తప్పలేదు. అతనింతకీ టీలమ్ముకొని బ్రతికేవాడే! అయితేనేం 'రాజకీయ శిక్ష' ణ పొందని వాడితలకాయి చక్కలవుగాక అన్నమాహాగారి సూక్తి ఉందిగా. ఉత్తరాన 1120 కి.మీ.ల దూరంలో ఉన్న బీజింగ్ పదఘట్టనలు ఇక్కడికి ప్రతిధ్వనిస్తున్నాయి.

కమ్యూనిస్టు యూత్‌లీగ్ సభ్యులందరూ వారాంతంలో జరిగే తరగతులకు విధిగా హాజరుకావల్సిందే. చైనా కమ్యూనిస్టుపార్టీ చరిత్రలో చిరస్థానాన్ని సంపాదించుకొన్న సైనికుడు లీ ఫెంగ్ గురించి, సోషలిస్టు సందాలో సాగుతుండడం ఎలా అన్నదాని గురించి ఈ తరగతులలో బోధిస్తారు. సోషలిజాన్ని కీని భోగస్ లిబరలిజంద్వారా కాపాడడం ఎలా అన్న అంశాలనుకూడా ఈ తరగతులు తలకెక్కిస్తాయి.

కేడర్‌కు కార్యకర్తలకు మధ్య సంభంధాలు గరిష్ఠం చేసి రైతులకు దేశాన్ని ప్రేమించడం, సాధారణ జీవనం గడపడం, కష్టించి పనిచేయడం మొదలైనవి చేర్పడానికే ఈ తరగతులు ఉపయోగపడతాయని ఒక అధికారి 'గర్వంగా' చెప్పారు. కేంద్రం ఆదేశాలమేరకు విద్యార్థులపై సైనిక చర్య తరువాత ఈ విద్యాతరగతులు ప్రారంభించినట్లు ఆ అధికారి వివరించారు.

డబ్బేలాక రాజకీయ విద్యకూడా అవసరమని మయి అనే ఆయన చెప్పారు. రోడ్డుపైడుగోడలమీద, పుస్తకాలు-పేపర్లలోను, ఫ్యాక్టరీలలోనూ నినాదాల జోరు ఎక్కువైంది. 'సోషలిజం ప్రజాస్వామ్య నియంతృత్వమన్న ప్రజాపిధానం, కమ్యూనిస్టు పార్టీ నాయకత్వం లేకపోతే గత 40 సంవత్సరాలలో సాధించిన ఘనవిజయాలు సాధ్యంకాదు' అని ఒక ఫ్యాక్టరీ గోడపై రాసి ఉంది.

"శాంతిసాధించేవరకు ఆయుధాలు అవసరమే"

బాన్, జూన్ 13: దక్షిణాఫ్రికా ప్రజలు కోరుతున్న శాంతి కోసం జరుగుతున్న ప్రయత్నాలు ఫలించే వరకు ఆ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడానికి ఆర్థిక ఆంక్షలను కొనసాగించాలని దక్షిణాఫ్రికా జాతి విముక్తినాయకుడు శ్రీ నెల్సన్ మండేలా పిలుపు నిచ్చారు.

సోమవారంనాడు ఇక్కడ దక్షిణాఫ్రికా పోరాటానికి మద్దతు తెలుపుతున్న వేలాది మంది ప్రజలనుద్దేశించి మండేలా ప్రసంగించారు.

పశ్చిమజర్మనీ సోషల్ డెమోక్రటిక్ పార్టీ ప్రధాన కార్యాలయంముందు గుమికూడిన నాలుగు వేల మంది ప్రజలు ఆయనకు అభినందలు తెలిపారు. పశ్చిమజర్మనీలో పర్యటించాలని మండేలాను సోషల్ డెమోక్రటిక్ పార్టీ ఆహ్వానించింది.

అన్నివిధాల దమనకాండను తొలగించడానికి ఆర్థిక ఆంక్షలను విధించాలని ఆఫ్రికా నేషనల్ కాంగ్రెస్ ప్రతిపాదించిందని ఆయన అన్నారు.

దక్షిణాఫ్రికాకు వ్యతిరేకంగా విధించిన ఆర్థిక ఆంక్షల తొలగింపు ప్రయత్నాలకు వ్యతిరేకంగా ప్రచారం చేయడానికి యూరప్, ఉత్తరఅమెరికాలలో నెలలోజుల పర్యటనలో భాగంగా మండేలా పశ్చిమజర్మనీ రాజధాని చేరుకున్నారు.

జాతి వివక్షను అంతంచేయడానికి దక్షిణాఫ్రికా అధ్యక్షుడు ఎఫ్.డబ్ల్యు.డిక్లార్క్ తీసుకున్న కొన్ని చర్యలను బ్రిటన్ లాంటి కొన్ని దేశాలు అభినందిస్తున్నాయి.

"మా గత ప్రభుత్వవిధానాలు అన్ని సరియైనవికావని ధైర్యంగా ప్రకటిస్తున్నాను" అని డిక్లార్క్ ప్రకటించినందుకు ఆయనను అభినందించాలని ఆయన అన్నారు.

దక్షిణాఫ్రికాలో శాంతిస్థాపనదిశగా జరుగుతున్న చర్చలు కేవలం ఒక్క ఆఫ్రికా నేషనల్ కాంగ్రెస్ కృషి ఫలితమేనని మండేలా నొక్కి చెప్పారు.

మధ్యప్రాచ్యంపై సమితిసర్వప్రతినిధి సభ సమావేశం?

ఐక్యరాజ్యసమితి, జూన్ 13: పాలస్తీనియన్లకు రక్షణ కల్పించేందుకు భద్రతా మండలిలో తాము చేసిన ప్రయత్నాన్ని అమెరికా వీటో చేసినందున, మధ్యప్రాచ్యంలో పరిస్థితిని పరిశీలించేందుకు సమితి సర్వప్రతినిధిసభ సమావేశాన్ని కోరుతామని అరబ్ దేశాలు తెలియజేశాయి.

ఆక్రమిత పాలస్తీనా ప్రాంతాలలో ఇస్రాయిలీలు పునరావాస కాలనీలను విస్తృతపరుస్తున్నందున సమితి చర్య తప్పదని అరబ్ దేశాల దౌత్యప్రతినిధులు చెప్పారు.

భద్రతామండలిలో అమెరికా 'వీటో' ప్రయోగించడంతో ఇస్రాయిలీలకు మరింత ధైర్యం వచ్చిందని, అందువేత మధ్యప్రాచ్యంపై సమితి సర్వ ప్రతినిధిసభ సమావేశాన్ని పిలువదలచామని, పాలస్తీనియన్ల రక్షణలకు యిది అవసరమని 22 దేశాలు అరబ్ లీగ్ ప్రతినిధి చెప్పారు.

బాల్టిక్ నాయకులతో గోర్బా భేటి

మాస్కో, జూన్ 13: స్వతంత్రం కోరుతున్న మూడు బాల్టిక్ రిపబ్లిక్‌ల అధ్యక్షులను కలుసుకోవడానికి సోవియట్ అధ్యక్షుడు శ్రీ మిఖాయిల్ గోర్బచెవ్ తొలిసారిగా అంగీకరించారు. సోమవారం రిపబ్లిక్‌ల ప్రతినిధులు ఈ విషయం తెలిపారు. శ్రీ గోర్బచెవ్ సోమవారం బాల్టిక్ నాయకులతో సమావేశమవుతారని, అంతకుముందాయన కొత్త అధ్యక్ష సలహాసంఘం ఫెడరేషన్ కౌన్సిల్‌ను కలుస్తారని వారు చెప్పారు.

గర్భస్రావ మాత్ర వరమా? శాపమా?

హైదరాబాద్, జూన్ 13: తృతీయ ప్రపంచ దేశాల మహిళలకు తాము కనిపెట్టిన 'గర్భస్రావ మాత్ర' వరప్రసాదం కంటిదని ఫ్రెంచి శాస్త్రవేత్త ఎటియన్నే బ్యూలియు వర్ణించారు.

అయితే ఫ్రెంచి శాస్త్రవేత్త అలియన్స్ కెమిగాని, తొందరపడి ఈ మాత్రలు వాడవద్దు అని ఇక్కడ జరిగిన ఒక సదస్సులో వోజరైన నివుణులు హెచ్చరించారు.

గర్భస్రావం కోసం ఈ మాత్ర వాడటం వల్ల ఆశించే ప్రయోజనాల కంటే ప్రమాదాలే ఎక్కువ సుమా అని వారు హెచ్చరించారు.

తృతీయ ప్రపంచ దేశాలలో 'గర్భస్రావ మాత్ర'లను ఉపయోగంలోకి తెచ్చే ముందు చాలా సమస్యలను పరిష్కరించవలసి వుందని వారు సూచించారు.

1988లో రు. 486 అనే పేరుతో ఈ గర్భస్రావ మాత్ర విడుదలైనా ఫ్రాన్స్‌లోనే ప్రస్తుతం లభ్యమవుతోంది.

తీవ్రంగా బ్రూందాలు, ప్రజలు, ఒత్తిడి చేయడం వల్ల 'గర్భస్రావ మాత్ర'అను తయారు చేసే జర్మన్ సంస్థ దిగిలిన దేశాల మార్కెట్ నుండి ఈ మాత్రలను ఉపసంహరించింది.

ఆసియా పసిఫిక్‌కు అది ఎంతో మేలు

మాస్కో, జూన్ 13:: వాషింగ్టన్‌లో గోర్బచెవ్ - బుష్ శిఖరాగ్ర సభ దరిమిలా, ఏర్పడిన వ్యూహాత్మక కీలక ఆయుధాల తగ్గింపు ఒప్పందం అవకాశాలవలన ఎక్కువగా ప్రయోజనం పొందగలిగిన ప్రాంతం ఆసియా పసిఫిక్ ప్రాంతం, ఇది సోవియట్ - అమెరికన్ అణ్వాయుధ సంఘర్షణ సంబంధంగల అవకాశం వున్న ప్రాంతం అని 'నోవోస్తీ' వార్తా విశ్లేషణ కర్త ఒకరు పేర్కొన్నారు. రెండు అది అగ్రరాజ్యాలకు 25 వేల ఆణ్వాయుధాల (న్యూక్లియర్ వార్హెడ్స్) వుండగా, అమెరికా అందులో, చాలావాటిని యూరేషియాకు సమీపాన నెలకొల్పింది. ఆసియా - పసిఫిక్ ప్రాంతం నౌకాయుద్ధానికి తగిన రంగం అనే మన్నట్టుగా అని "నోవోస్తి" వార్తా విశ్లేషణ కర్త పేర్కొన్నారు.

జలాంతర్గామి అధారిత ఖండాంతర క్షిపణులూ, సముద్రంనుంచి ప్రయోగించే క్రూజ్ క్షిపణులు ప్రయోగించబడటానికి అనువైన విశాల గగనతలం అక్కడ అనువుగా వుంటుంది. ఆ ప్రాంతంలో సోవియట్ యూనియన్‌కు సుమారు 2 వేల "న్యూక్లియర్ వార్హెడ్", అమెరికాకు 4500 "న్యూక్లియర్ వార్హెడ్" వున్నాయి. కడచిన 18 నెలల లో అమెరికాలో న్యూక్లియర్ వార్హెడ్ సంఖ్య 7600 నుంచి 15 వేలకు, సోవియట్ యూనియన్‌లో 2750 నుంచి 10 వేలకు పెరగటాన్నిబట్టి పరిస్థితి ముఖ్యంగా ఆసియా-పసిఫిక్ ప్రాంతంలో మౌళికంగా మార్పు చేయాలంటే కీలక ఆయుధాలు తగ్గించి వేయుటకు అందుకు పద్ధతి.

ఆసియా-పసిఫిక్‌లో సోవియట్ అమెరికన్ కీలక ఆయుధాల తగ్గింపు అక్కడ సుస్థిరత నెలకొల్పే చేయడానికేగాక, సైనిక-రాజకీయ సంబంధాలను అమెరికా, సోవియట్ యూనియన్‌లో సంఘర్షణ దశన

సైన్స్ కార్నర్



మానవసిందంపై విశిష్ట ప్రయోగం!

వైద్యశాస్త్రంలో అద్భుతాలకు కొదవలేనట్లే మనిషికి వస్తున్న వ్యాధులు కూడా చిత్రాతి చిత్రంగా ఉంటున్నాయి. కాన్సర్, ఎయిడ్స్ వంటివి అసలు ఎందుకు వస్తాయో కూడా ఇంతవరకు సరిగ్గా తెలియడంలేదు.

అలాగే అనువంశికంగా మనిషికి సంక్రమించే వ్యాధులు కూడా అనూహ్యంగా ఉంటున్నాయి. కనీవినీ ఎరుగని విపరీతాలు ఎదురవుతున్నాయి. గర్భస్రావాలు మామూలు విషయమే కాని ఈ గర్భస్థ పిండాలకు రక్షణ వ్యవస్థ లోపించడం లేదా శుష్కించడం వంటి విపరీతం కారణంగా జరిగే గర్భస్రావాల విషయం ప్రత్యేకించి పరిగణించదగ్గ విషయం. గర్భస్థ పిండానికి రక్షణ వ్యవస్థ లోపించడమనే వ్యాధి సందేహం లేకుండా ఇమ్యునరమైందే. ఈ వ్యాధిని లింఫోసైట్ సిండ్రోమ్ అనిపిలుస్తున్నారు.

ఈ వ్యాధి సోకిన గర్భస్థ పిండాలను గర్భస్రావం ద్వారా తొలగించుకోవడమే ఉత్తమం. లేదా శిశువు నేలమీద పడ్డ వెంటనే తెల్లరక్తకణాలను ట్రాన్స్‌ప్లాంట్ చేయవలసివస్తుంది. ఇలా చేయడం వల్ల ఆ శిశువులో రక్షణ వ్యవస్థ సక్రమంగా రూపొందేందుకు అవకాశం ఏర్పడవచ్చుకాని కచ్చితంగా రూపొందుతుందనే భరోసా మాత్రం ఉండదు. అదీగాక ఈ వ్యవహారం మొత్తం బాగా చిక్కుతో కూడుకున్నది. ఈ కారణంగా రక్షణ వ్యవస్థ లోపించే శిశువుల జన్మ శాస్త్రజ్ఞులకు పెద్ద తలనొప్పిగా తయారైంది.

ఈ దశలో గర్భస్థ శిశువుకు మరో మానవ పిండం కణాలను బయట్నుంచి రాబట్టి తల్లి గర్భంలో ఉండగానే అందించగలిగితే రక్షణ వ్యవస్థ సక్రమంగా రూపొందవచ్చునన్న పరికల్పనకు ఎంతో ప్రచారం లభించింది. అయితే మానవ పిండాలతో మళ్లీ మానవ పిండాలపై ప్రయోగాలు జరపడం వల్ల ఆక్షేపణలు కూడా ఎదురయ్యాయి. పరిశోధనా రంగంలో ఇటువంటివి మామూలే కూడా!

యునైటెడ్ స్టేట్స్‌కి చెందిన డా. జీన్ బూయిస్, డా. డేనియల్ అనే నిపుణులు లింఫోసైట్ సిండ్రోమ్ వ్యాధితో బాధపడుతున్న ఒక గర్భస్థ పిండానికి బయటనుంచి మరో మానవ పిండం కణాలను అందించి ఆ వ్యాధిని నిరోధించడానికి గట్టి కృషి చేసారు. పసికందు భూమి మీద పడ్డాక కూడా ప్రయోగశాల వాతావరణంలోనే ఆ బిడ్డను కొన్ని నెలలనుంచి కాపాడగలుగుతున్నారు.

ఈ బిడ్డ బతకడం, బతకలేకపోవడం పెద్ద సమస్య కాదుకాని ఈ పద్ధతిని కొనసాగించి రకరకాల పరీక్షలు నిర్వహించి రక్షణ వ్యవస్థను రూపొందించడమనే అంశం మాత్రం ఎంతో గొప్ప విషయంగా చెప్పక తప్పదు. గర్భస్థ శిశువుకు 30 వారాల వయస్సులో 7 సి.సి.ల ద్రవపదార్థంతో 160 రక్షల వ్యాధి నిరోధక కణాలను అందించడం చారిత్రాత్మిక మనిపిస్తుంది. ఈ మాటను కాదనడానికి వీలులేదు.

[illegible] పరోక్షంగా జరిగే చిత్రమైతే అలా ప్రత్యక్ష జరగడానికి వీలుకాకుండా అడ్డుగా నిలిచే నిరోధకాలను సృష్టికన్నా చిత్రంగా తొలగించడం ఈ సైంటిఫిక్ యుగంలో మనిషి సాధిస్తున్నా విచిత్రమని ఒప్పుకోకతప్పదు.

మానవ మృత పిండాల నుండి సేకరించిన కణాలు సయితం ఉపయోగపడగలవని అనడం మరింత విస్మయాన్ని కలిగిస్తుంది.

-శ్రీ రమేశ

పంజాబ్ గవర్నర్‌గిరీ తెరమరుగు కథ

విశాలభారతం

న్యూఢిల్లీ, జూన్ 13: పంజాబ్ గవర్నర్‌గా శ్రీ వీరేంద్ర వర్మను నియమించటం పంజాబ్‌లోని రాజకీయ నాయకులకుగాని, పార్టీలకు గానీ సంతృప్తికలిగించలేదని తెలుస్తున్నది. పంజాబ్ వ్యవహారాలు తనకంతగా తెలియవని, ఇకపై తెలుసుకోవటానికి ప్రయత్నిస్తానని శ్రీ వర్మ అరమరికలులేకుండా అంగీకరించారు. ఆయనకు కాంగ్రెస్‌తోనూ, ఆతరువాత లోక్‌దళ్‌తోనూ సుదీర్ఘ సంబంధాలువున్నా పరిపాలనా దక్షుడుగా పేరుపొందినవ్యక్తి కాదు. ఆయన మంత్రి పదవులు నిర్వహించిన కాలం అంతాకలిపి మూడూ నాలుగు సంవత్సరాలకన్నాలేదు. జీవితంలో ముఖ్యమంత్రిపదవి ముఖమన్నా మూడని వ్యక్తిని అమాంతం సమస్యాత్మక రాష్ట్రమైన పంజాబ్‌కు గవర్నర్‌గా నియమించటం అంటే సర్కస్‌లో పళ్ళాలు తిప్పేవానికి పాంటర్ ఇచ్చి సింహాలను ఆడించమనటమే అవుతుంది.

గవర్నర్‌గా ఎవరిని నియమించాలన్న విషయంపై అధికారలాబీలలో తర్జన భర్జనలు జరిగి కొందరిని కాదన్న తరువాత, అవునన్న వారంతా అంగీకరించక పోవటంతో ఆఖరువ్యక్తిగా శ్రీ వర్మ పేరు పరిశీలనలోకి వచ్చిందట. గవర్నర్ విషయంలో ఏకాభిప్రాయం కుదరకపోవటం గమనించిన పరిశ్రమల మంత్రి శ్రీ అజిత్‌సింగ్ తమ తండ్రికి చివరి సంవత్సరాలలో చేరువ అయిన శ్రీ వర్మ పేరు సూచించారట. శ్రీ వర్మ జాట్ కులస్థులు. పంజాబ్‌లో జాట్‌లు తగినంత మంది వున్నారు. అదీ ఆయన క్వాలిఫికేషన్. అప్పటికే అనేక పేర్లు పరిశీలించి వినిగిసేసారివున్న అధికార లాబీలో శ్రీ వర్మ పేరును అంగీకరించినవారూలేరు, వ్యతిరేకించినవారూ లేరు. అందుతో ఆయన గవర్నర్ అయ్యారు.

గవర్నర్ నియామకంపై జరిగిన తర్జన భర్జనలలో ప్రధాని శ్రీ విశ్వనాథ ప్రతాప్‌సింగ్ పాల్గొనలేదనీ, ఆయన పట్టుదల అల్లా తాను పెట్టిన గడువులోపల ఎవరో ఒకర్ని నియమించాలానికే పరిమితమైందనీ తెలుస్తున్నది.

పంజాబ్ గవర్నర్‌గిరీ అంటే ఆషామాషీకాదు. ఒక ప్రక్క టెర్రరిస్టులు, వారికి పాకిస్తాన్ ద్వారా అందుతున్న సహాయం. వేరొక ప్రక్క ఎడముఖం పెడముఖంగా వున్న అకాలీవర్గాలు. ఇవికాక కాంగ్రెస్, బి.జె.పి., సి.పి.ఐ, సి.పి.ఎం. వంటి పార్టీలు. అనుక్షణం మృత్యుభయంతో అల్లాడుతున్న ప్రజలు. టెర్రరిస్టులకూ పోలీసులకూ మధ్య కాల్పులు. టెర్రరిస్టులకూ టెర్రరిస్టులకూ మధ్య సాయుధ సంఘర్షణలు. ఒక ప్రక్క మతరాజకీయాలు, వేరొక ప్రక్క లౌకికరాజకీయాలు. ఖలిస్థాన్ నినాదంతో సిక్కులు కానివారిపై ఆరంభమైన దౌర్జన్యకాండ. మతశృంఖలాలు తెంచుకొని అన్నిమతాలవారినీ బలిగొనే స్థితికి ఎదిగిపోయిన తరుణంలో కేంద్ర ప్రభుత్వం పావం వీరేంద్ర వర్మను గవర్నర్‌గా నియమించింది.

పంజాబ్‌లో తన రాజకీయ నైపుణ్యాలను కప్పిపుచ్చుకోవటానికి శ్రీ నిర్మల్ ముఖర్జీని బలిపశువుగా వాడుకున్న ప్రభుత్వం, యిప్పుడు జాగ్రత్తగా మరో బలిపశువును ముందుగానే సిద్ధం చేసి పంపించిందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

శ్రీ నిర్మల్ ముఖర్జీ అధికార వర్గానికి చెందిన వాడు కావటంవల్ల ఎంతటి పరిపాలనా దక్షుడైనా రాజకీయ కార్యవిధానాన్ని తిరిగి ప్రారంభించలేక పోయాడనీ, అందువల్ల టెర్రరిజం మరింత పెరిగిపోయిందనీ కేంద్రం అభిప్రాయపడింది. పంజాబ్‌లో పరిపాలనా పరంగా కొన్ని విజయాలు సాధించిన శ్రీ ముఖర్జీ, రాజకీయపరంగా వివిధ పార్టీలతో సంబంధాలు పెంపొందించుకోనిమాట నిజమే. అందుకని ఇప్పుడు శ్రీ వీరేంద్రవర్మను అక్కడికి పంపాలని నిర్ణయించారు. శ్రీ వర్మకు రాజకీయాలలో వున్న అనుభవం ఎంత? ఒకపార్టీలో దశాబ్దాల తరబడి వున్నంత మాత్రాన అనుభవం లభిస్తుందా? ఆయన ఉత్తర ప్రదేశ్‌లో నిర్వహించిన కీలక పాత్ర ఏమిటి? నాలుగు దశాబ్దాల రాజకీయ జీవితంలో అతికొద్ది కాలం మంత్రిపదవి నిర్వహించటాన్నిబట్టి పార్టీని, మనుషులను కూడగట్టడంలో ఆయనకు అనుభవం లేదన్న విషయం విదితమౌతున్నదికదా. స్వంత రాష్ట్రంలోనే రాణించని వ్యక్తి పంజాబ్‌వంటి సమస్యాత్మక రాష్ట్రంలో సరికొత్త సమస్యలను సృష్టించరా? కేంద్రం ఈ విషయాలేమీ ఆలోచించినట్లు కనిపించదు.

శ్రీ ముఖర్జీని తప్పించాలని నిర్ణయించిన వెంటనే గవర్నర్ పదవి శ్రీ పి.కె. కౌల్‌కు యివ్వాలనే ప్రతిపాదన వచ్చింది. శ్రీ వి.పి. సింగ్ ఆర్థిక మంత్రిగా వుండగా శ్రీ కౌల్ ఆయనకు కార్యదర్శిగా పనిచేశారు. (శ్రీ కౌల్ తరువాత అమెరికాలో మన రాయబారిగా పని చేశారు) శ్రీ సింగ్‌కు ఆయనతో పరిచయం అక్కడే ప్రారంభం. ప్రధానిని ఆనాటి నుంచీ బాగా అర్థం చేసుకున్న శ్రీ కౌల్ మర్యాదగా గవర్నర్‌గిరీని నిరాకరించారు. ఆ తరువాత ఆవదవని జనతాదల్ ఎం.పి. శ్రీ యశ్వంత సిన్హాకు ఇస్తామన్నారు. అప్పట్లో ఆయన స్వర్ణదేవాలయంపై సైనికచర్యను ఖండించారట. అందువల్ల సిక్కులఅభిమానాన్ని చూరగొని వుంటారని ఒక ఆలోచన. శ్రీ సిన్హాకు మాత్రం అలాంటి నమ్మకం లేదు. అందువల్ల ఆయన కూడా ఈ గవర్నర్‌గిరీ తమకువద్దన్నారు. ఆ తరువాత రిటైర్డ్ అధికారి రుస్తుంజీ పేరు పరిశీలనకువచ్చింది.

ఈ దశలో అకాలీ నాయకుడూ, ఎన్నిసార్లు జరిగితే పంజాబ్ ముఖ్యమంత్రి అయ్యే అవకాశాలు వున్నవాడూ అయిన శ్రీ ప్రకాష్‌సింగ్ బాదల్ ఢిల్లీకివచ్చి ప్రధాని శ్రీ విశ్వనాథప్రతాప్ సింగ్‌నూ, ఉపప్రధాని శ్రీ దేవీలాల్‌నూ కలుసుకున్నారు. ఒకసారికాదు. అనేకసార్లు కలుసుకొని వారూవీరూవద్దు శ్రీ ఎన్.ఎస్. మహాపాత్రను పంజాబ్ గవర్నర్‌గా నియమించమని అభ్యర్థించారు. ప్రస్తుత అధికారులనుగానీ, రిటైర్డ్ అధికారులను గానీ నియమించవద్దన్నారు. శ్రీ మహాపాత్ర ఎ.ఐ.సి.సి. కార్యదర్శిగా వుండగా పంజాబ్ పార్టీ వ్యవహారాలను క్షుణ్ణంగా అవగాహన చేసుకున్నారనీ, ఆయనకు తగినంత రాజకీయ అనుభవం వుందనీ, దేశ విదేశాలలోని సిక్కువాయకులు, సంస్థలూ ఆయనకు క్షుణ్ణంగా తెలుసనీ శ్రీ బాదల్ ప్రధానికి తెలియచేశారు. శ్రీ మహాపాత్రను గురించి మాజీ రాష్ట్రపతి శ్రీ జైల్ సింగ్‌ను అడుగగా ఆయనకూడా ఇదేవిధమైన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారట. అయినా జనతాదల్ పెద్దలకు శ్రీ మహాపాత్ర పేరునచ్చలేదు. కారణం వేరే చెప్పవలసిన అవసరంలేదు. ఈవర్గం వారు పంజాబ్ గవర్నర్ ఉత్తర భారతానికి చెందివాడై వుండాలని పట్టుపట్టారట.

పంజాబ్ డి.ఐ.జి.గా పనిచేసిన శ్రీ అశ్వనీ కుమార్ సమర్థుడని కొందరు జనతా దల్ నాయకులు అభిప్రాయపడగా ఆయన రాజకీయరంగం నుంచిరాలేదని మరికొందరు అన్నారట.

ఈ దశలో విదేశాంగ మంత్రి శ్రీ ఐ.కె. గుజ్రాల్ పంజాబ్ గవర్నర్‌గిరికి అన్ని విధాలా తగినవాడని కొందరు దల్ నాయకులు సూచించగా ఆ ఆలోచన తమకురానందుకు మిగిలిన నాయకులు విస్తుపోయారట.

శ్రీ గుజ్రాల్ పంజాబీ. ధేశీయాంగ మంత్రి శ్రీ ముఫ్తీ మహమ్మద్ సయూద్‌వంటి కాశ్మీరికాదు. పంజాబ్‌లోని జలంధర్‌నుంచి లోక్‌సభకు ఎన్నికకావటమే ఆయనకు గల ప్రజాదరణకు నిదర్శనం. రాజకీయాలలో పెద్దమనిషి అన్న పేరువుంది. పంజాబ్‌లోని అన్ని పార్టీల నాయకులూ ఆయనకు తెలుసు. అందరి సుపృద్భావమూ ఆయనకువుంది. ఇంతకన్నా కావలసిందేముంది. శ్రీ గుజ్రాల్‌పేరు. అన్నివర్గాల ఆమోదాన్ని పొందినా ఆయన ఆమోదానికి నోచుకోలేదు. విదేశాంగశాఖను వదులుకొని కంటకావృతమైన గవర్నర్ గద్దె ఎక్కటానికి మనసురాలేదు. ఆయన ఈ విషయం ప్రధానికి చెప్పారో లేదో, చెబితే ఏ పద్ధతిలో చెప్పారో తెలియదుకాని శ్రీ గుజ్రాల్‌ను గవర్నర్‌గా నియమిస్తే జలంధర్ లోక్‌సభా స్థానానికి ఉపఎన్నిక జరుగవలసివస్తుందనీ, ఆ ఎన్నికలో జనతాదల్‌కు గుజ్రాల్‌వంటి అభ్యర్థి దొరకటం కష్టమనీ, దొరికినా అతడు గెలవటం కష్టమనీ, గెలవకపోతే పాలకపక్షం పరువుపోతుందనీ ఒక వాదం ప్రచారంలోకి వచ్చింది. అందుతో శ్రీ గుజ్రాల్ తృప్తిగా విట్టూర్చారు.

ఈ దశలోనే జనతాదల్ అధికార ప్రతినిధిగా కొంతకాలం పనిచేసిన శ్రీ జైపాల్ రెడ్డి పేరుకూడ పరిశీలనకు వచ్చినట్లు తెలిసింది. పార్లమెంటేరియన్‌గా మంచి పేరు తెచ్చుకున్న శ్రీ రెడ్డి లోక్‌సభ ఎన్నికల్లో వోడిపోయి ఇటీవలనే ఆంధ్రప్రదేశ్‌నుంచి తెలుగుదేశం మద్దతుతో రాజ్యసభకు ఎన్నికయ్యారు. సర్వదా ప్రతిపక్షంలో రాణించిన శ్రీ రెడ్డికి పరిపాలనలో అనుభవం పూజ్యం. అదికాక ఆయన రాజ్యసభకు రాజీనామా చేస్తే అస్థానాన్ని కాంగ్రెస్ గెలుచుకుంటుంది. ఎన్నాళ్ళు వుంటుందో తెలియని గవర్నర్ గిరికోసం ఆరేళ్ళపాటు ఢోకాలేని రాజ్యసభ సభ్యత్వం వదులుకోమని చెప్పటానికి జనతాదల్ నాయకులకు మనసురాలేదట.

పంజాబ్ ఎలెక్ట్రిసిటీ బోర్డు చైర్మన్ శ్రీ ఎన్.ఎస్. వసంత్ పేరుకూడా పరిశీలనకు వచ్చింది. ఆయనకు అధికారిగా గట్టివారన్న పేరుంది. అకాలీ నాయకుడు శ్రీ సిమరంజిత్‌సింగ్‌మాన్‌కు బంధువన్నది అదనపు క్వాలిఫికేషన్. అయినా ఆయన పేరు జనతాపెద్దలకు రుచించలేదు.

ఈ పరిస్థితుల్లో జరిగింది శ్రీ వీరేంద్రవర్మ నియామకం. మన రాజకీయ రంగంలో అవకాశం రాక రాణించనివారు అనేకులు. అందరూ భయపడిన అవకాశం అయాచితంగా ఆయనకు లభించింది. దాన్ని వినియోగించుకొని విజయం సాధిస్తే ఆయనకూ, దేశానికి అంతకన్న కావలసిందేముంది.

నెలలో 400మంది బలి

ఇస్లామాబాద్, జూన్ 13: పాకిస్తాన్ ప్రధాని బెనజీర్‌భుట్టో స్వంత రాష్ట్రంలో తలెత్తిన హింసాకాండలో ఒక్కనెలలోనే 400 మంది ప్రాణాలు కోల్పోయారు. దీనితో దేశంలో ప్రజాస్వామ్య ప్రయోగానికి ప్రమాదం వాటిల్లే పరిస్థితి ఏర్పడింది. సైనికపాలన నుండి పాకిస్తాన్‌కు విముక్తి కలిగించేందుకు శ్రీమతి భుట్టో సుమారు దశాబ్దంపాటు పోరాటం సాగించారు. కానీ దక్షిణ పాకిస్తాన్‌లోని ఆమె స్వరాష్ట్రం అయిన సింధ్‌లో పరిస్థితి అదుపు చేసేందుకు సైన్యాన్ని దింపవలసి వచ్చింది.

ఎవరు ఎవర్ని చంపుతున్నారో తెలియడంలేదు. ప్రైవేట్ సైన్యం, మాదకద్రవ్యాల ముఠాలు, ఉగ్రవాదులు ఇష్టం వచ్చినట్లు ప్రవర్తిస్తున్నారు. కిడ్నాపులు, విచక్షణారహిత కాల్పులు, దోపిడీలు సర్వసాధారణం.

జాతి రాజకీయ ఉద్యమాన్ని శాంతిపరచడంలో శ్రీమతి భుట్టో విజయంపై పరిష్కారం ఆధారపడి వుంటుందని పరిశీలకులు అంటున్నారు. గత ఏడాది ఆ ఉద్యమం మద్దతు కోల్పోయినందున ప్రభుత్వం దాదాపు కూలిపోయే పరిస్థితి ఏర్పడింది.

"దీర్ఘకాలం విచారణలో ఉన్నందునే ఆమె "వారు" "మేము" అనే ధోరణిలో ఆలోచిస్తున్నారని" ఒక ప్రభుత్వ అధికారి తెలిపారు.

"పార్టీ రాజకీయాల ఆట ఆమె ఇక నైనా ఆపాలి. పాకిస్తాన్ పీపుల్స్ పార్టీ నాయకురాలిగా మాత్రమే నటించడం మానివేసి ప్రధానిగా కృషిచేయాలి. లేకుంటే ఆరునెలలకంటే ఎక్కువ కాలం ఉండరు" అని పరిశీలకులు భావిస్తున్నారు. పాకిస్తాన్ 43 ఏళ్ళలో సగానికిపైగా కాలంలో సైన్యమే అధికారంలో ఉంది. మళ్ళీ సైన్యం రావలసిన పరిస్థితి ఏర్పడింది.

హింసాకాండలో ప్రధానపాత్రధారులు మొహాజిర్‌లు, ముస్లిం భారతీయులే. 1947 విభజననాడు పాకిస్తాన్ వచ్చిన వారే వారు.

సింధ్ రాష్ట్రంలో రెండు ప్రధాన పట్టణాలైన కరాచి, హైదరాబాద్‌లలో మొహాజిర్‌లు నివాసం ఏర్పరచుకున్నారు. వారు పేదవారు, భూమిలేనివారు అయినా మంచి చదువుఉన్న వారు కావడంతో త్వరలోనే ఉద్యోగాలు సంపాదించగలిగారు.

సింధ్ 2కోట్ల జనాభాలో వారు 6శాతం మాత్రమే ఉన్నా, పట్టణాలలో వారి ఆధిపత్యం ఎక్కువగా ఉంది. పారిశ్రామిక ప్రాంతాలలో కార్మికసంఘాలు వారి చేతుల్లోనే ఉన్నాయి.

బెనజీర్ రాష్ట్రంలో కల్లోలం

అక్కడ సింధీలు రాజకీయంగా, ఆర్థికంగా అణచివేయడంతో నిరాశ, నిరసన పెరిగి వీధి పోరాటానికి దారితీసింది. 1980 ప్రారంభంలో హింసాకాండ పెరిగింది. "కాల్షినికోల్, హిరాయిన్ సంస్కృతి" దానికి కారణం. ఆఫ్ఘన్ యుద్ధం కారణంగా ఆయుధాలు సులభంగా లభించడం, మాదకద్రవ్యాల వ్యాపారం పెరగడం వలన ఈ సంస్కృతి పాటు భయానక పరిస్థితులు ఏర్పడ్డాయి. కరాచీలో 200 మంది ప్రాణాలు కోల్పోయారు.

హింసాకాండ ఆపేందుకు గట్టి ప్రయత్నాలేవీ చేయలేదని శ్రీమతి భుట్టో త్రివిమర్శలకు గురయ్యారు. ఈ ప్రయత్నాలేవీ చేయకుండా సైన్యాన్ని దింపారని పలువురు విమర్శించారు.

హింసాకాండకు పాల్పడ్డవారిని అరెస్టు చేస్తాం కానీ, ప్రధాని నాయకత్వం క్రింద గల రాష్ట్రప్రభుత్వం జోక్యం చేసుకోకూడదని సైన్యాధికారులు పేర్కొన్నారు.

శిక్షించే అంశాలలో సివిల్ కోర్టులు కాక సైనిక కోర్టులు తమపై చర్యలు నిర్ణయించాలని కూడా సైన్యం డిమాండ్ చేస్తున్నదని తెలిసింది.

రాజకీయనాయకులు అవినీతికి పాల్పడుతున్నారని సైన్యం 1958, 1977లో అధికారం చేజిక్కించుకొంది.

శ్రీమతి భుట్టోకు వ్యతిరేకంగా సైనికకుట్ర జరగదని పలువురు పరిశీలకులు భావిస్తున్నారు. సైన్యంతో, సైనికదళాధికారి జనరల్ మీర్జా అస్లం బేగ్‌లతో ఆమె మొదటి నుండి మంచి సంబంధాలు పెట్టుకున్నారు.

దేశాన్ని పాలించడంవల్ల సైన్యంలో అవినీతి పెరిగిందని, మాదకద్రవ్యాల వ్యాపారం పెరిగిందని పలువురు అధికారులు భావిస్తున్నారు.

"ప్రస్తుత పరిస్థితుల్లో అధికారం చేపట్టి హింసాకాండను ఎందుకు ఆపరని ప్రజలు అడుగుతున్నారు. కానీ అది ప్రభుత్వం పని అని సమాధానం చెప్తున్నాను" అని బేగ్ చెప్పారు.

ఇంకా కొద్ది నెలలలో హింకాండ ఆగకుంటే సైన్యం తప్ప మరో గత్యంతరం లేదని పలువురు భయపడుతున్నారు. ఇది పాకిస్తాన్ పీపుల్స్ పార్టీ సైన్యానికి విదరృనం అని రాజకీయ పరిశీలకుడు ముషాహిద్ హుస్సేన్ చెప్పారు.

ఇంతకుముందు ప్రభుత్వానికి మద్దతు నిచ్చిన చిన్న పార్టీ మొహాజిర్ ఖయామి ముమ్‌మెంట్ ప్రస్తుత హింసాకాండకు కారణమని శ్రీమతి భుట్టో, పాకిస్తాన్ పీపుల్స్ పార్టీ ఆరోపిస్తున్నారు.

శ్రీమతి భుట్టో, మొహాజిర్ ఖయామి ముమ్‌మెంట్ మధ్య అవగాహన [illegible] తేనే సమస్యకు పరిష్కారం లభిస్తుందని పరిశీలకులు,విమర్శకులు, మద్దతుదారులు అంగీకరిస్తున్నారు.

అయితే అటువంటి అవకాశాలేమీ కనిపించడంలేదు. ఎం.క్యు.ఎం. 30వేల మందికి శిక్షణ ఇచ్చి అండర్‌గ్రౌండ్‌కు పంపి కార్యకలాపాలు నిర్వర్తిస్తున్నది. వారు చర్చలకు సుముఖంగా లేరు

ఈ ప్రజలు ఏ రాష్ట్రానికి చెందుతారు?

బెంగుళూరు, జూన్ 13: మహారాష్ట్ర, కర్ణాటకలలో తమదేరాష్ట్రమో కూడా తెలియని అయోమయ స్థితిలో బెల్గాం కొట్టుమిట్టాడుతోంది.

1956లో బెల్గాం, బీజాపూర్, ధార్వార్ కార్వార్ జిల్లాలను అప్పటి బొంబాయి రాష్ట్రంలో భాగాలుగా పరిగణించేవారు. అయితే రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ సందర్భంగా బెల్గాం జిల్లాలోని ఛాందగడ్ తాలూకాను మినహాయించి మిగతా జిల్లాలన్నింటిని కర్నాటక రాష్ట్రంలో చేర్చాలని రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ సంఘం సూచించింది. ఈ సూచనకు రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ చట్టం క్రింద గుర్తింపు లభించింది. ప్రాంతీయ వివాదాలను పరిష్కరించడానికి ప్రాంతీయ మండలులను ఏర్పరచాలని కూడా ఈ చట్టం సూచించింది. ఈ చట్టం ప్రకారం ఏర్పాటైన పరిపాలనా రేఖ అప్పటి బొంబాయి ప్రాంతీయులకు నచ్చలేదు.

'మరాఠీ మాట్లాడే ప్రాంతాలు' కర్నాటకలోను, 'కన్నడ మాట్లాడే ప్రాంతాలు' మహారాష్ట్రలోనూ చేరాయని, ఏ రాష్ట్రానికి చెందిన వాటిని ఆ రాష్ట్రంలో కలపాలని డిమాండ్ చేస్తూ 1957, జూన్ 25న పశ్చిమ ప్రాంతీయ మండలికి చెందిన ప్రజలు ఒక మెమొరాండంను సమర్పించారు. 1957లో ఉత్పన్నమయిన సమస్య ఇప్పటివరకు కూడా పరిష్కృతంగానే మిగిలిపోయింది. కేంద్రం సలహాపేరుకు మహారాష్ట్ర, కర్నాటక ముఖ్యమంత్రులు ఈ సమస్యను పరిష్కరించడానికి నలుగురు సభ్యులతో ఒక కమిటీని నియమించారు. 1960 నవంబర్ 30న ఏర్పాటైన ఈ కమిటీ ఈ సమస్య పరిష్కారానికి రెండు సంవత్సరాలపాటు కృషిచేసి విఫలమైంది.

ఈ విషయాన్ని రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కలిసి చర్చించాలన్న కాంగ్రెస్ [illegible] మేరకు రెండు రాష్ట్రాలముఖ్యమంత్రులు అనేక పర్యాయాలు సమావేశమై చర్చలు జరిపినప్పటికీ ఒక నిర్ణయానికి రాలేకపోయారు. ఆ తరువాత 1966 అక్టోబర్‌లో ప్రధాని చేసిన ప్రయత్నాలవల్ల కూడా ఎటువంటి ఫలితం కనిపించకపోవడంతో ఈ సమస్య పరిష్కారానికి భారత మాజీ ప్రధాన న్యాయమూర్తి శ్రీ మెహర్‌చంద్ మహాజన్‌ను కేంద్రం నియమించింది. 1966 నవంబర్ 15న తన పరిశీలనను ప్రారంభించిన మహాజన్ కమిషన్ 1967 ఆగస్టు 27న నివేదికను సమర్పించింది. ఈ పరిశీలనలో 2,780 చదరపు మైళ్ల విస్తీర్ణం, 865 గ్రామాలు తనవని మహారాష్ట్ర పేర్కొంది. అయితే, 656.3 చదరపు మైళ్ల విస్తీర్ణంలోని 264 గ్రామాలు మాత్రమే మహారాష్ట్రకు చెందుతాయని నివేదిక పేర్కొంది. బెల్గాం మహారాష్ట్రకు చెందదని కూడా నివేదికలో స్పష్టం చేశారు. అంతేగాక కర్నాటకకు 213 గ్రామాలు మాత్రమే చెందుతాయని మహారాష్ట్ర పేర్కొనగా, 247 గ్రామాలు కర్నాటకు చెందుతాయని నిపేక్షిక తీర్పుయిచ్చింది.

మహాజన్ కమిషన్ సూచనలను కర్నాటక ఆమోదించింది. అయితే మహారాష్ట్ర మాత్రం తిరస్కరించింది. ఈ విషయమై మహారాష్ట్రలో నాలుగు రోజులపాటు సరిహద్దు అల్లర్లు చెలరేగి 1986 జూన్-జూలై మధ్యలో ఎనిమిది మంది మరణించారు.

బెల్గాంను కర్నాటకలో కలపడానికి ప్రజలు సుముఖతను వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో మరాఠీ మాట్లాడేవారు. 46.30 శాతం మంది ఉండగా, కొంకణి, గుజరాతి, కన్నడ, తమిల్, ఉర్దూ భాషలు మాట్లాడే ప్రజలు 53.70 శాతం నుండి ఉన్నారని కమిషన్ పేర్కొంది. 26.70 శాతం మంది కన్నడ భాషను మాట్లాడే ప్రజలు ఉన్న బెల్గాం మహారాష్ట్ర సరిహద్దు 12 కి.మీ దూరంలోనే ఉన్నప్పటికీ, ఈ ప్రాంతం మహారాష్ట్రలో ఎటువంటి వాణిజ్య సంబంధాలు నెలకొల్పుకోరాదని కమిషన్ నిర్ణయించింది. మహారాష్ట్ర మాత్రం కమిషన్ గురైన నిర్ణయాలు చేయలేదని ఆరోపించింది.

గత 34 ఏళ్లుగా సాగుతున్న ఈ పోరాటానికి అంతం ఎప్పుడో పేచిచూడాలి. ఈ ప్రాంతంలో 1200 గ్రామాలు, డజనుకుపైగా పట్టణాలకు చెందిన దాదాపు 20 లక్షల మంది ప్రజలు తమ భవిష్యత్తు తెలియక సతమతమవుతున్నారు. తాము ఏ రాష్ట్ర ప్రజలమో నిర్ధారించుకోలేక కలవరపడుతున్నారు.

తమిళనాడు రహదార్ల అభివృద్ధికి ప్రపంచబ్యాంకు సహాయం

తంజావూర్, జూన్ 13: రాష్ట్రంలోని రహదారులను మెరుగుపరచడానికి రు.190 కోట్ల ఖర్చుతో తమిళనాడు ప్రభుత్వం ఒక పథకాన్ని ప్రవేశపెడుతోంది. ఈ మేరకు ప్రపంచ బ్యాంకు సహాయం అందిస్తుందని ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి తెలిపారు.

ఇందులో భాగంగా కుదామురుతి, తిరుమలైరాజన్ నదులపై రెండు బ్రిడ్జిలతో బైపాస్ రోడ్డు నిర్మాణాన్ని ప్రారంభించారు. తంజావూరు-కుంభకోణం రహదారిలోని సుందర పెరుమాల్ కోయిల్ వద్ద చేపట్టిన ఈ కార్యక్రమానికి రు.86 లక్షలు కేటాయించారు. తంజావూర్-మద్రాసు హైవేపై 174 కి.మీ పొడవున రు.21 కోట్ల ఖర్చుతో మరమ్మత్తులు చేపడుతారని, దీనితోపాటు ఈ పథకం క్రింద 7 హైవేల మరమ్మత్తులు జరుగుతాయని శ్రీ కరుణానిధి తెలిపారు.

వెలన్‌కన్ని, కొడైకరై, తిరువరూర్ వంటి పర్యాటక కేంద్రాలలో రోడ్డు సౌకర్యాలను మరింత విస్తృతం చేసే విషయాన్ని ప్రభుత్వం యోచిస్తోందని కూడా ఆయన తెలిపారు.

సంగీత జగత్తులోకి కంప్యూటర్ల ప్రవేశం

మద్రాసు, జూన్ 13: కంప్యూటర్లు మానవుని నిత్యజీవితంలో భాగమైపోయాయి. 40 సంవత్సరాలక్రితం పాశ్చాత్య సంగీత విద్వాంసులు జాన్‌కేజ్ సంగీతంలో కొన్ని ప్రయోగాలు చేసిన అనంతరం సంగీతం కూడా దీనినుండి తప్పించుకోలేదు. అందులో భాగంగానే ఎలక్ట్రానిక్ సంగీతం ప్రాముఖ్యంలోనికి వచ్చింది.

భారతీయ సంగీతం ఎలక్ట్రానిక్ సంగీతానికి ఇప్పటికీ దూరంగానే వుంటున్నది. చాలాకాలం తరువాత ఈ విషయంపై వివాదం చెలరేగింది. ఇటీవల జరగిన ప్రముఖ సంగీత విద్వాంసుడు స్వర్గీయ శ్రీ అరియక్కుడి రామానుజ అయ్యంగారి శతజయంతి ఉత్సవాలు ఈ వివాదానికి వేదిక అయ్యాయి.

ఈ ఉత్సవాల నిర్వాహకులు, సంగీత అభిమాని శ్రీ అలెప్పీ వెంకటేశన్ ఈ విషయమై తన అభిప్రాయాలను వెలిబుచ్చారు. కర్ణాటక సంగీతంలాంటి సృజనాత్మక విషయాలలో ఎలక్ట్రానిక్ ప్రయోగాలను, కంప్యూటర్లలోకి సంగీతాన్ని ఎక్కించే డాటా ప్రాసెసింగ్ విధానాన్ని అనుమతించకూడదని ఆయన అన్నారు. ప్రముఖ సంగీతకారులు శ్రీ శెమ్మంగుడి ఆర్.శ్రీనివాసయ్యంగార్, శ్రీమతి డి.కె.పట్టమ్మాల్ ఆ సమయంలో ఆ వేదికమీద వున్నారు.

కొంత మంది యువసంగీత విద్వాంసులు సమన్వయంలేని కొన్ని "జిమ్మాస్టిక్‌లాంటి కల్పన స్వరముల"ను సృష్టిస్తున్నారని, ఇటువంటి చర్యలు దేశం యొక్క వారసత్వాన్ని దెబ్బ తీస్తాయని ఆయన చెప్పారు.

కర్ణాటక సంగీతం ఖచ్చితమైన కొన్ని విలువలను నైతిక విధానాలను ప్రబోధిస్తున్నదని ఆయన అన్నారు. సంగీత వారసత్

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథములకెల్లన్

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్
సంపాదకులు : 1938-1972

ఇన్‌శాట్ 1-డి

శాస్త్రజ్ఞులు నిరంతర మేధోమథనం గావించి కనుగొన్న కృత్రిమ ఉపగ్రహాలు నేడు మానవుడి జ్ఞాన నేత్రాలుగా వెలుగొందుతున్నాయి. అంతరిక్ష రహస్యాల శోధనలో మనిషి సాధించిన విజయాలను దైనందిన ప్రపంచ అవసరాలకు అనుగుణంగా మలచి వినియోగంలోకి తెస్తున్న ఘనత కృత్రిమ ఉపగ్రహాలదే. దేశాలమధ్య సమాచార వారధులుగా సుదూర తీరాలకు విద్య, విజ్ఞానవ్యాప్తి వాహికలుగా పని చేస్తున్న ఈ ఉపగ్రహాలు అంతరిక్షంలో ఎగురుతున్న మానవుని దిగ్విజయ కేతనాలు.

ఉపగ్రహాల ద్వారా సమాచార, ప్రసార అవసరాలు నెరవేర్చుకోవడం ప్రారంభించిన తరువాత మన దేశం ఈ రంగంలో అబ్బురం కలిగించే విజయాలను, ప్రయోజనాలను సాధించుకోగలిగింది. ఈ అపూర్వ అసాధారణ సమాచార విప్లవానికి సంకేతమే మన ఇన్సాట్ ఉపగ్రహ వరంవర.

మంగళవారంనాడు అమెరికాలోని కెనడీ అంతరిక్షం కేంద్రంనుంచి దూసుకుపోయి కక్ష్యలో ప్రవేశించిన ఇన్‌శాట్ 1-డి బహార్థసాధక ఉపగ్రహం మనదేశంలో సమాచార సంబంధాల మెరుగుదలకు, ప్రసార నాణ్యత పెరుగుదలకు ఇనుమిక్కిలిగా దోహదం చేస్తుంది. ఇన్‌శాట్ 1-సి ఉపగ్రహం కుంటువడినందువల్ల కలిగిన ఇబ్బందిని ఇన్‌శాట్ 1-డి తొలగిస్తుంది.

ఉపగ్రహం ద్వారా సమాచారం తెలుసుకొనే ప్రక్రియను అభివృద్ధి పరచుకొన్న తరువాత మనం అనేకానేక ప్రయోజనాలను పొందగలుగుతున్నాము. ముఖ్యంగా వాతావరణ పరిణామాలను ఎంతో ముందుగాను, ఖచ్చితంగాను తెలుసుకోగలుగుతున్నాము. తుఫానుల రాకడను, పోకడను పొంచి వుండ్రి గమనించగలుగుతున్నాము. తుఫాను ప్రళయ సంకేతాలను ఉపగ్రహం ద్వారా తెలుసుకోవడం 1987 నుంచి ప్రారంభించాము. తరచూ వాయుగుండాలకు ప్రభంజన ప్రళయాలకు గురి అవుతున్న ఆంధ్రప్రదేశ్, తమిళనాడు తీరంపొడుగునా వంద ఇన్‌శాట్ ఉపగ్రహాలద్వారా ప్రతి అరగంటకు ఒకసారి భూచిత్రాలను గ్రహించి వాతావరణ విశేషాలను తెలుసుకోగలుగుతున్నాము. టెలి కమ్యూనికేషన్‌లకు, రేడియో టెలివిజన్ ప్రసారాలకు ఉపగ్రహాలు ఉపయోగపడుతున్న తీరు ముచ్చట గొలుపుతున్నది. అంతేగాదు పత్రికా రంగంలో ఫాసిమిలి సౌకర్యానికి ఇన్‌శాట్ ఉపగ్రహాలు ఇస్తున్న ఊతం ఇంతా అంతా కాదు. మొట్టమొదటి భారతీయ రిమోట్ సెన్సింగ్ ఉపగ్రహం ఐ.ఆర్.ఎస్ 1-ఎను 1988 మార్చిలో సోవియట్ రాకెట్ ద్వారా ప్రయోగించగలిగాము. దేశం నలుమూలలకు సంబంధించిన భూగర్భ విశేషాలను, ప్రకృతి వనరుల వివరాలను ఎప్పటికప్పుడు చిత్రాలుగా తీసి ఈ ఉపగ్రహం పంపించగలుగుతున్నది. ఐ.ఆర్.ఎస్ 1-బి ఉపగ్రహాన్ని అనుకున్నట్టు వచ్చే ఏడాది ప్రయోగించగలిగితే అది మనకు మరింత గర్వకారణమౌతుంది.

ఇన్‌శాట్-1 ఉపగ్రహ వరంవరలో ఇన్‌శాట్-1డి నాలుగోవది. చిట్టచివరిది. ఇన్‌శాట్-1 ఉపగ్రహాలు నాలుగింటిని అమెరికాలోని ఫోర్డ్ ఏరోస్పేస్ కార్పొరేషన్‌వారు తయారు చేశారు. ఇన్‌శాట్-2 ఉపగ్రహాలను మరింత మెరుగయిన సౌకర్యాలతో మన దేశంలోనే తయారుచేసి ఇక్కడి నుంచే ప్రయోగించే సన్నాహాలు ఘుమ్మరంగా సాగుతున్నాయి. ఇన్‌శాట్-1 ఉపగ్రహాలు ఒక్కొక్కటి ఏడు సంవత్సరాల ఆయుష్షు గలవి. అయితే ఇన్‌శాట్-1బి ఆశించిన దానికి మించిన ఆయుష్షుతో ఇప్పటికీ సులక్షణంగా పని చేస్తున్నది. 1983 ఆగస్టులో ప్రయోగించిన ఇన్‌శాట్-1బి ఉపగ్రహం 1989 సెప్టెంబర్, అక్టోబర్ మాసాలలో అవసాన దశకు చేరుకుంటుందని శాస్త్రజ్ఞులు ఊహించారు. వారి ఊహకు అతీతంగా అది ఇప్పటికీ ఇతోధిక చైతన్యంతో అన్ని సంకేతాలను అందజేస్తున్నది. అన్ని అవసరాలను నెరవేరుస్తున్నది. ఇంతవరకు 28,447 వాతావరణ పటాలను ప్రసారం చేసింది. 500 టెలివిజన్ కేంద్రాలకు, వంద రేడియో స్టేషన్లకు సేవలు అందిస్తున్నది. ఇన్‌శాట్ 1-సి మాత్రం ఆశించినమేరకు ప్రయోజనం కలిగించలేకపోయింది. 1988 జూలైలో ప్రయోగించిన ఇన్‌శాట్ 1-సి 1989 నవంబర్‌లో అచేతనమైపోయింది. దానితో మన సమాచార ప్రసార అవసరాలకు అన్య ఉపగ్రహాల సేవలను అర్థించవలసివచ్చింది. ఇప్పుడు ఇన్‌శాట్ 1-డి రంగప్రవేశం చేయడంతో ఈ లోటు భర్తీ అవుతుంది. ఇన్‌శాట్ 1-డి వచ్చే నెలలో పని ప్రారంభిస్తుంది. ఇప్పటి గత ఏడాది ఇదే సమయంలో అంతరిక్ష ప్రవేశం చేసి వుండవలసింది. అయితే ప్రమాదానికి గురి అయి ప్రధాన భాగాలు చెడిపోయినందున దానిని మరమ్మత్తు చేసి తిరిగి సిద్ధం చేయడానికి ఏడాది పట్టింది.

విదేశాలలో తయారయి విదేశీ భూభాగాలనుంచే ప్రయోగించబడిన ఇన్‌శాట్-1 ఉపగ్రహ వరంవరకు భిన్నంగా మన దేశంలోనే తయారయి మన గడ్డమీదనుంచే మన రాకెట్ల ద్వారానే కక్ష్యలో ప్రవేశించే ఇన్‌శాట్-2 ఉపగ్రహాల వితరణతో మనం ఉపగ్రహ సమాచార ప్రసార రంగంలో స్వావలంబనను పొందుతాము. ఇన్‌శాట్ 1-డి బరువు 1295 కిలోగ్రాములు కాగా ఇన్‌శాట్-2 ఉపగ్రహాల బరువు 1900 కిలోగ్రాములకు మించే వుంటుంది. ఇతరేతర అన్ని విషయాలలోను ఇన్‌శాట్-2, ఇన్‌శాట్-1 కంటే ఎంతో మెరుగుగా వుంటుందని ఆశిస్తున్నారు. అర్యభట్టతో అంతరిక్ష పరిజ్ఞానం కలిగిన దేశాల కుటుంబంలో చేరిన మనం అంగలు చాచుకుంటూ ఈ రంగంలో అసాధారణ విజయాలు సాధిస్తున్నామని రేపటి మన ఇన్‌శాట్-2 ఋజువు చేయాలి.

'జాతీయ ప్రభుత్వం' ప్రతిపాదన

కేంద్రంలో జాతీయ ప్రభుత్వ స్థాపనకు ప్రతిపాదనలు వచ్చిన సంగతి అందరికీ తెలిసిందే. భారతదేశం నలుమూలలా ఈ ప్రస్తావన రాజకీయ నాయకుల శిబిరాల్లోనే గాక మేధావి వర్గాల నుంచి సామాన్యుల వరకు చర్చనీయాంశమైంది. కేంద్రంలో నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం ఏర్పడి ఏడు మాసాలైనా గడవకముందే ఈ ప్రతిపాదన రావడం గమనార్హం. ఈ యోచన అసలు బయటకి ఎలా వచ్చింది? ఎవరికి వచ్చింది? అనే వాటికి సమాధానం చెప్పకొనే ముందు ఒక వాస్తవం మనం గుర్తించాలి. గత నవంబరులో ఎన్నికలు పూర్తికాగానే కేంద్రంలో కాంగ్రెస్ (ఐ) ప్రభుత్వం పరాజయం పొందడంవల్ల కొత్తగా నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే తరుణంలోనే బి.జె.పి. నాయకుడు అటల్ బిహారీ వాజ్‌పాయ్ ఒక మాట అన్నారు. "కేంద్రంలో అన్ని షఫ్లాలతో కూడిన జాతీయ ప్రభుత్వం ఏర్పాటుకు బి.జె.పి. సుముఖంగా ఉంటుంది." అని, దేశం బహుముఖంగా సమస్యల్ని ఎదుర్కొంటున్న ఈ దశలో జాతీయ సమస్యల్ని పరిష్కరించి పరిస్థితిని మెరుగుపరచడానికి జాతీయ ప్రభుత్వం అవసరం అని ఆయన అభిప్రాయపడ్డారు. దరిమిలా మళ్లీ నిన్న, మొన్నటివరకు ఈ ప్రతిపాదన మళ్లీ తలెత్తలేదు. ఐతే ఈరోజున ఈ ప్రతిపాదనలోని ఔచిత్యం గురించి, అసలు 'జాతీయ ప్రభుత్వం' అవసరం గురించి తర్జనభర్జనలు జరుగుతున్నాయ్. మే 31వ తేదీన 'ది న్యూ సైయిట్ టైమ్స్' పత్రికకు ఇచ్చిన ఇంటర్‌వ్యూలో ప్రధాని వి.పి. సింగ్ "నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం ఎక్కువకాలం కొనసాగబోదన్న భయాందోళన నరైనది కాదు" అన్నట్టు వార్తలొచ్చాయ్. తమ ప్రభుత్వం సుస్థిరమైనదని, ప్రజల మద్దతునించి తమకు స్థిరత్వం చేకూరిందని ఆయన అభిప్రాయపడ్డారు. అయితే ఇటీవల మలేషియా పర్యటన ముగించుకుని ఆయన తిరిగివస్తున్న సమయంలోనే జనతాదళ్ సభ్యులు కొందరు తమంతట తామే జాతీయ ప్రభుత్వ స్థాపన గురించిన ప్రతిపాదనలు చేస్తున్నారన్న విషయం విలేకరులు ఆయన చెవిని వేయగా "అలాంటి ప్రతిపాదన నాకూ సమ్మతమే" అన్నట్టూ వార్తలొచ్చాయ్. తాను ప్రయాణిస్తున్న ప్రత్యేక విమానంలోనే ఆయన అలా అనడం గమనార్హం. అంతేగాదు - "అన్ని రాజకీయ పార్టీల ఆమోదంతో కేంద్రంలో జాతీయ ప్రభుత్వం ఏర్పడ్డం సముచితం అనీ, అటువంటి ఏకాభిప్రాయ సాధనకు తాను ప్రధాని పదవినించి వైదొలగడం అవసరమనుకుంటే అందుకు కూడా వెనుకాడనని చెప్పారు. జటిలమైన దేశీయ సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రజాక్షేమం కోసం ప్రధానిగా ఆయన పడుతున్న ఆరాటం ఆయన ప్రతిస్పందనలో ధ్వనితం అవుతున్నది. ఐతే ఈ నేపథ్యంలో మరో వాస్తవం చెప్పకోక తప్పదు. రాబోయే స్వాతంత్ర్య దినోత్సవంలో ఢిల్లీలోని ఎర్రకోటపై జాతీయ పతాకాన్ని ఉపప్రధాని దేవీలాల్ ఎగురవేస్తారనే మాట దేశమంతటా సంచలనం రేపింది. ఈ విషయం ప్రధాని వి.పి. సింగ్‌కు కూడా తెలిసిందని, రాజకీయాల్లో ఇదో పెద్ద సంక్షోభాన్ని సృష్టించవచ్చనీ కూడా వార్తలొచ్చాయ్. ఇందుకు తగ్గట్టుగా తమ నాయకుడు దేవీలాల్ ప్రధానమంత్రిగా ఆగస్టు 15న జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తానని భారత్ కిసాన్ నాయకుడు మహేంద్ర సింగ్ తికాయత్ లక్నోలోనూ ఇతరచోట్ల కూడా ప్రచారం చేస్తున్నట్టు తెలుస్తోంది. ఆమధ్య ఉపప్రధాని పదవికి దేవీలాల్ రాజీనామా చెయ్యడం, ఆ తర్వాత ఉపసంహరించుకోడం, ఆ తర్వాత హర్యానా ముఖ్యమంత్రి పదవికి తావూజీ కుమారుడు చౌతాలా తప్పని సరి పరిస్థితుల్లో రాజీనామా చెయ్యడం, దరిమిలా ఎన్నికల్లో చౌతాలా విజయం సాధించడం ఈ పరిణామాల ప్రభావం కొంతలో కొంత ప్రస్తుత రాజకీయ ముఖచిత్రం మీద ఉండవచ్చు. ఐతే - జాతీయ ప్రభుత్వం ప్రతిపాదన విషయంలో "ఇదో మూర్ఖపు ఆలోచన" అంటూ దేవీలాల్ మొత్తంగా ఆ సూచనల్ని కొట్టిపారేసారు.

జాతీయ ప్రభుత్వ ఏర్పాటుకు 'చిత్తశుద్ధి'తో ఎవరు మంచి సూచనలు తమ ముందుంచినా తాము పరిశీలించగలమని పార్టీ తరపున బి.జె.పి. అధ్యక్షుడు అద్వాని అంటున్నారు. సైద్ధాంతికంగా విభేధాలున్నా బి.జె.పి., వామపక్షాలు ఫ్రంట్ ప్రభుత్వానికి అండగా ఉన్నాయనీ, ప్రస్తుత పరిస్థితి ఇలాగే కొనసాగాలని తమ పార్టీ కోరుకుంటుందనీ కూడా ఆయన అన్నారు. కాశ్మీర్ సమస్యని ఆధారంగా తీసుకుని ఫ్రంట్ ప్రభుత్వంమీద ఆడిపోసుకోడం తగదన్నారు. ఇక రాజీవ్‌గాంధీ అంటున్నది మరో పంథాలో ఉంది. జాతీయ ప్రభుత్వం ప్రతిపాదనలో పసలేదని, ఒక్క కాంగ్రెస్ (ఐ) పార్టీ తప్ప దేశంలో ఉన్న తక్కిన దాదాపు అన్ని పార్టీలూ ఏదో విధంగా ప్రత్యక్షంగానో పోరోక్షంగానో ఫ్రంట్ ప్రభుత్వంలో 'కావలసినవారు'గా ఉన్నాయనీ, అలాంటప్పుడు మళ్లీ ఈ ప్రతిపాదన ఎందుకనీ ఆయన అన్నారు. జాతీయ ప్రభుత్వం అంటూ కొత్తగా మరొకటి వచ్చినా అందులో కాంగ్రెస్ (ఐ) పాలుపంచుకోవలసిన అవసరం ఏమిటి? అని ఆయన ప్రశ్నిస్తున్నారు. 'జాతీయ ప్రభుత్వం' ప్రస్తుత సమస్యలకి పరిష్కార మార్గంగా చెప్పడం సరికాదు' అనికూడా ఆయన వ్యాఖ్యానిస్తున్నారు. ఇది ఇలా ఉండగా మరోవైపున వామపక్షాలవారు "జాతీయ స్థాయిలో ఏకాభిప్రాయ సాధన" అవసరం అంటున్నారు. యుద్ధం వంటి అత్యవసర పరిస్థితుల్లో తప్ప జాతీయ ప్రభుత్వం ఏర్పాటు అవసరంలేదని కమ్యూనిస్ట్ పార్టీ (మార్క్సిస్టు). నాయకుడు హరికిషన్ సింగ్ సూర్జిత్ అంటూంటే మతతత్వ పార్టీలతో జాతీయ ప్రభుత్వం ఏర్పడ కూడదని పార్లమెంట్ సభ్యుడు చిత్తబసు అంటున్నారు. ఇలా భిన్నస్వరాలు వినవస్తున్న ఈ తరుణంలో అసలు ఈ ప్రతిపాదనలోని ఔచిత్యం ఎంత అనేది మేధావులు ఆలస్యం చెయ్యకుండా తేల్చవలసిన విషయం. రాజకీయ పరిజ్ఞానం విశేషంగా లేకపోయినా సామాన్యులకి సైతం తెలిసిన కొన్ని యదార్థాల దృష్ట్యా ప్రజాబాహుళ్యంలో ప్రతిస్పందన ఎలా ఉందో ఊహించవచ్చు. నిజానికి ప్రధాని వి.పి. సింగ్ పదవి చేపట్టి నదాదిగా దేశాన్ని ప్రస్తుతం ఎదుర్కొంటున్న కొన్ని జటిలసమస్యలమీద "స్థూలమైన ఏకాభిప్రాయం అవసరం అంటూనే ఉన్నారు. 'పదవిలోదు ముఖ్యం - ప్రజా సంక్షేమం ప్రధానం' అని ఇటీవల నొక్కి చెప్పారు. తాను ఎంత చిత్తశుద్ధితో ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ కొన్ని సమస్యలు దారికి రావడంలేదు సరిగదా పరిష్కారమయ్యే సూచనలు కూడా కన్పించటంలేదని ఆయనకు తెలుసు. దేశ ప్రధానిగా ఆయన అందుకు మనోక్లేశం చెందడం సహజమే. ఈ సమస్యల్లో ప్రధానమైనవి జమ్ము-కాశ్మీర్, పంజాబ్, అధికధరలు వగైరా అని చెప్పుకోవచ్చు.

ఏది ఏమైనా 'జాతీయ ప్రభుత్వం' అన్నది నిజంగా రూపుదాలిస్తేమటుకు దేశంలోని ఈ సమస్యలకి పరిష్కారం దొరుకుతుందా? ఒకరి పాడ మరొకరికి కిట్టని నాయకులు చిత్తశుద్ధితో ముందుకు సాగుతారా? అనేది కాలమే సమాధానం చెప్పవలసిన ప్రశ్నలు.

- దంతుర్తి చినరామచంద్రరావు

విజయ్ అమృతరాజ్ జయపతాక

అమెరికాలో జరిగే "హాల్ ఆఫ్ ఫేమ్" టెన్నిస్ టోర్నమెంటులో విజయ్ అమృతరాజ్ మూడు సార్లు విజయం సాధించి ప్రపంచ రికార్డు సృష్టించారు. 1978, 1980, 1984 సంవత్సరాలలో విజయ్ అమృతరాజ్ ఈ హాల్ ఆఫ్ ఫేమ్ పోటీలో గెలుపొందారు.

పిట్టకొంచెం కూత ఘనం

భారతీయ సినిమాలలో అత్యధిక అంతర్జాతీయ ఫిల్మోత్సవాలలో పాల్గొన్న ఘనత ఒక బాలల చిత్రానికి చెందుతుందంటే ఆశ్చర్యంవేయక మానదు. తవన్ సిన్హా దర్శకత్వం వహించిన "ఆజ్ కా రాబిన్ హుడ్" అనే ఈ పిల్లల కథాచిత్రాన్ని పన్నెండు అంతర్జాతీయ ఫిల్మోత్సవాలలో ప్రదర్శించారు. దీన్ని ఇంగ్లీషు భాషలోకి డబ్‌చేసి "టర్న్ ఆఫ్ ది రాబిన్ హుడ్" అనే పేరు పెట్టారు. ఎనభై నిమిషాలపాటు నడిచే ఈ సినిమాను మాస్కో, లెనిన్‌గ్రేడ్, బెర్లిన్, తాష్కెంట్, అడిలైడ్, సోఫియా, గిఫోని, ఫ్రాంక్‌ఫర్ట్, టొబు (ఫిన్‌లాండ్), టెహ్రాన్, లియోన్, లిస్బన్, ఎస్టోరియల్ కోస్ట్ (పోర్చుగల్)లో జరిగిన ఫిల్మోత్సవాలలో ప్రదర్శించారు. దీన్ని భారత బాలల ఫిల్మ్ సొసైటీ ఒక ప్రయివేటు నిర్మాత అయిన ఆర్.ఎ. జలన్‌లు సంయుక్తంగా నిర్మించారు.

సమాచారాన్ని తెలుసుకునే హక్కు- వ్యక్తి ప్రాథమిక హక్కు

1

మన రాజ్యాంగం భారతదేశాన్ని సర్వసత్తాక గణతంత్ర ప్రజాస్వామ్య దేశంగా ప్రపంచానికి ఎలుగెత్తి చాటి చెప్పడమే కాకుండా, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం విలువలను పరిరక్షించుకుంటూవొస్తున్నది. మన రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులు, ప్రభుత్వ విధాన ఆదేశ సూత్రాలు అధ్యాయాలు భారతదేశ పౌరులకు, పరిపుష్టమైన మానవ ప్రపంచానికి సరిపడే మనోనిబ్బరాన్ని ప్రసాదించడానికి గట్టి హామీని ఇస్తున్నది. భారత రాజ్యాంగ చట్టంలో పొందుపరచబడివున్న ఇలాంటి హామీలను నెరవేర్చడానికి మన రాజ్యాంగం నిరంతర కృషిని సల్పుతూనే ఉన్నది. ఇదిలా ఉండగా భారతరాజ్యాంగం చట్టంలో నిర్దుష్టంగా పేర్కొనబడివున్న ప్రాథమిక హక్కులు కాకుండా, భారతదేశ పౌరులకు పనిహక్కు సమాచారాన్ని తెలుసుకునే హక్కులను కూడా రూపొందించి, శాసనాలుగా మలచి ప్రాథమిక హక్కుల స్థానంలో తీసుకురాగలమని కేంద్రంలో అధికారంలో వున్న నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం హామీని ఇవ్వడంతో దేశవ్యాప్తంగా ఈ అంశంపై ఆసక్తికరమైన వాదోపవాదాలు కొనసాగుతూ ఉండడం మనం ప్రతిరోజూ గమనిస్తూనే వున్నాం. ముఖ్యంగా పౌరులు సమాచారాన్ని తెలుసుకునే హక్కు ఎంతవరకు సఫలీకృతం అవుతుంది? సమాచారాన్ని తెలుసుకునే హక్కుకు సంబంధించి నిర్దుష్టమైన అంశాలు ఏవి? అమలు చేయడంలో ఎదురయ్యే సాధక బాధకాలు ఏమిటి? సమాచారాన్నితెలుసుకునే హక్కును సద్వినియోగం చేసుకోవడంలో పౌరుల పాత్ర ఎటువంటిది? ఇందుకై విద్య, పత్రికలు, ప్రచార సాధనాలు నిర్వహించే పాత్ర ఎలాంటిది? ఇత్యాది అంశాలు ఈనాడు దేశంలోని ప్రతి పౌరుని మెదడులో కదలాడుతున్నాయనడంలో సందేహంలేదు. కేంద్రంలో కొత్తగా ఏర్పడిన నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం సమాచారాన్ని తెలుసుకునే హక్కు కోసం శాసనాన్ని తీసుకురావాలని ప్రతిపాదించడం ప్రసంనీయం అయితే నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం ప్రతిపాదించనున్న సమాచారాన్ని తెలుసుకునే హక్కును పౌరులు సక్రమంగా సద్వినియోగం చేసుకున్నప్పుడే ఫ్రంట్ ప్రభుత్వ ఆశయం నెరవేరగలదు. ఈ సందర్భంలో ప్రస్తుత కేంద్రప్రభుత్వం చేపట్టిన సమాచారాన్ని తెలుసుకునే హక్కుకు సంబంధించిన పూర్వాపరాలను గూర్చి దాని ప్రాముఖ్యాతను గూర్చి తెలుసుకోవలసిన అవసరం ఎంతైనా ఉన్నది.

ప్రపంచంలోని అన్ని ప్రభుత్వ విధానాలలో కెల్లా ప్రజాస్వామ్య విధానంలోనే పౌరులకు ప్రసాదించిన హక్కులు విజయవంతంగా అమలుచేయడానికి అవకాశం ఉంటుంది. ఎందుకంటే ప్రజాస్వామ్య వ్యవస్థలో కార్యనిర్వాహక శాఖ చేసే అప్రజాస్వామ్య విధానాలకు న్యాయశాఖ అడ్డుగానిలిచి ప్రజలకు అనుగుణమైన శాసనాల తయారీకి కృషిచేస్తుంది. అలాగే పత్రికలు కూడా ప్రభుత్వం తీసుకునే విధాన నిర్ణయాల మీద ఆచరణాత్మకమైన పాత్రను నిర్వహించి పౌరుల ప్రాథమిక హక్కులకు ఎల్లవేళలా కవచాలుగా పనిచేస్తాయి. ఏదేశంలో అయితే పత్రికా స్వేచ్ఛకు పరిపూర్ణమైన అవకాశాలుంటాయో, ఆదేశంలోని ప్రభుత్వ విధాన నిర్ణయాలు పౌరుల హక్కులకు ప్రతిబింబాలుగా ఉంటాయి. సమాచారాన్ని తెలుసుకునే హక్కు పత్రికా స్వాతంత్ర్యం క్రిందికి వస్తుంది. సమాచారాన్ని తెలుసుకునే హక్కులో పత్రికలు కీలక పాత్రను వహిస్తాయి. ప్రపంచంలో ప్రజాస్వామ్య దేశాలుగా విరాజిల్లుతున్న బ్రిటన్, అమెరికా, ఇండియా వంటి దేశాలలో పత్రికలు నిర్వహిస్తున్న ప్రముఖ పాత్రను మనం ప్రతిరోజు చూస్తూనే ఉన్నాం. అయితే, సమాచారాన్ని తెలుసుకునే హక్కును ఆయా దేశాలు ఒక మేరకే కల్పించాయి. సమాచారాన్ని తెలుసుకునే హక్కుకు సంబంధించి ప్రపంచంలోని వివిధ దేశాలు తమతమ రాజ్యాంగాలలో కల్పించిన అధికారాలను గూర్చి తెలుసుకుందాం.

బ్రిటన్ ప్రపంచ ప్రజాస్వామ్య దేశాలకు మాతృకవంటిది. బ్రిటన్‌లో ప్రజలు సమాచారాన్ని తెలుసుకునే హక్కుకు సంబంధించి 1911 వ సంవత్సరం నుంచి "అఫీషియల్ సీక్రెట్ యాక్ట్" అమలులో వున్నది. ఆ తర్వాత ఆదేశంలో దానిస్థానే 1978 వ సంవత్సరంలో "అఫీషియల్ ఇన్ఫర్మేషన్ బిల్లు" ను ప్రవేశపెట్టారు. అయితే అప్పటికి బ్రిటిష్ కామన్సు సభ రద్దుకావడంతో అది మధ్యలోనే నిలిచిపోయింది. కానీ, బ్రిటన్‌లోని పౌరులకు ప్రభుత్వం నుంచి సమాచారాన్ని తెలుసుకునే హక్కుకు అన్ని విధాల ప్రభుత్వం నుంచి, పత్రికల నుంచి విశేషాధికారాలు లభిస్తూనే ఉన్నాయి. దీనికి తోడు న్యాయస్థానాల నైతిక మద్దతు కూడా అక్కడి పౌరులకు లభిస్తూవున్నది. అందుకే, బ్రిటన్‌లోగల పౌరులకు ప్రభుత్వం నుంచి కావలసిన ఎటువంటి సమాచారాన్ని అయినా అతి సులువుగా పొందగల్గుతున్నారు.

ఇకపోతే, ప్రపంచంలోనే అతిశక్తివంతమైన రెండు అగ్రరాజ్యాలలో ఒకటైన అమెరికా సంయుక్త రాష్ట్రాలలో సమాచారాన్ని తెలుసుకునే హక్కుకు సంబంధించిన పూర్వాపరాలు ఏ విధంగా ఉన్నాయో చూద్దాం. అమెరికాలో ప్రజలు సమాచారాన్ని తెలుసుకునే హక్కుకు సంబంధించి "ఫ్రీడం ఆఫ్ ఇన్ఫర్మేషన్ యాక్టు" 1974 నుంచి అమలులోవున్నది. అమెరికాలో 1789 సెప్టెంబరు 25న అమెరికన్ కాంగ్రెస్‌చే తీసుకువచ్చిన మొట్టమొదటి రాజ్యాంగ సవరణ ద్వారా "పత్రికా స్వేచ్ఛ"ను బలీయంగా తీర్చిదిద్దారు. ఈ రాజ్యాంగ సవరణ ద్వారా అమెరికాలోని పౌరులకు స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకు భంగం వాటిల్లకుండానూ, మాట్లాడే హక్కును సంగ్రహం చేయకుండాను పత్రికా స్వేచ్ఛకు, ఆటంకం కలుగనీయకుండానూ, ప్రజలు శాంతియుతంగా ఒకచోట సమావేశం కావడానికి వీలుగానూ, అవకాశాన్ని కల్పించింది.దీనికితోడు, అమెరికన్ సుప్రీంకోర్టు ఇచ్చిన వివిధ నిర్ణయాలు ద్వారా సమాచారాన్ని తెలుసుకునే హక్కు మరింత బలీయంగా రూపుదిద్దుకున్నది.

అయితే, రెండవ ప్రపంచ యుద్ధం సమయంలో అమెరికా అధ్యక్షునిగా పనిచేసిన శ్రీ హారీ ఎన్. ట్రూమన్ (1945- 1953) ఆ తరువాత వచ్చిన శ్రీ ఐసెన్‌హోవర్ (1953-1961)లు అనేక ప్రభుత్వ సమాచార వివరాలను అతిరహస్యంగా వుంచాలని శాసించారు. అప్పుడే ప్రభుత్వ సమాచార వివరాలను అమెరికా పౌరులు తెలుసుకునే హక్కుకు సంబంధించిన వివాదాన్ని నగర రాడికల్ [illegible] కానీ 1971లో అప్పటి అమెరికా అధ్యక్షుడు శ్రీ రిచర్డ్ ఎం. నిక్సన్ హయాంలో విశ్వవిద్యాలయాలు [illegible] ప్రచురించిన కొన్ని విషయాల మీద ప్రపంచ వ్యాప్తంగా పేరు ప్రఖ్యాతులు కల్గి ఉన్న న్యూయార్క్ టైమ్స్, వాషింగ్టన్ పోస్టు, ఇంకామరి కొన్ని పత్రికలు ప్రచురించిన కొన్ని అంశాలమీద కోర్టుకు వెడతామనే బెదిరింపులు రావడంతో అక్కడ సమాచారాన్ని తెలుసుకొనే హక్కు విషయంలో గట్టి ఉద్యమం చెలరేగింది. ఆ ఉద్యమం పర్యవసానంగా అమెరికా ప్రభుత్వం 1974లో "ఫ్రీడం ఆఫ్ ఇన్ఫర్మేషన్ యాక్ట్" అమలులోకి వచ్చింది. ఈ శాసనం ప్రకారం అమెరికాలోని ప్రతివ్యక్తికీ ప్రభుత్వంకు సంబంధించిన సమాచారాన్ని తెలుసుకునే హక్కు లభించింది. దీనివలన, అమెరికాలోని ప్రతివ్యక్తికీ సకుల, మత, రాజకీయాలతో సంబంధంలేకుండా, ప్రభుత్వానికి సంబంధించిన ప్రతిసమాచారాన్ని స్వేచ్ఛగా తెలుసుకునే, వ్రాసుకునే అధికారం ఉంది. దీనిలో అంతర్భాగంగానే ప్రపంచ వ్యాప్తంగా పేరు గడించిన "వాటర్ గేట్ ఉదంతాలు"కు సంబంధించిన వివరాలను 1979 లో ప్రచురించడం జరిగింది.

-డాక్టర్ అగరాలఈశ్వరరెడ్డి

మంచి మాట

న్యాయశీలుడు, ధర్మబద్ధుడు, సత్యవాది, స్వకర్మ నిరతుడు
నగువాని నెల్లవారును ప్రేమింతురు.

అడవుల్ని నరికితే...అంతే మరి!

అడవులను నరకటం మూలంగా ఏటా 60 లక్షల హెక్టార్ల సారవంతమైన భూమి బీడువడి పోతున్నది. ఇలా ప్రతి సంవత్సరం ప్రపంచంలో 110 లక్షల హెక్టార్ల విస్తీర్ణంలోగల అడవులు అంతరించి పోతున్నాయి. అడవులను నరికి వ్యవసాయం చేయటం వలన గత మూడు దశాబ్దాల్లో ఒక్క ఐరిస్సాలోనే అరు తుఫాన్లు, వది వరదలు వచ్చాయి. 1971లో వచ్చిన తుఫాన్‌లో వదివేలమంది చనిపోయారు. రొయ్యల పెంపకం, వ్యవసాయం, అంతరిక్ష పరిశోధనా కేంద్రం, ఓడరేవులకోసం అడవులను నరికేయడం వల్లనే అక్కడ అంత పెద్ద ప్రమాదాలు వచ్చాయి.

మన దేశంలో ఇప్పుడు ఉన్న 460 లక్షల హెక్టార్ల అడవులను, 750 లక్షల హెక్టార్లకు పెంచాల్సిన అవసరం ఉంది. వాతావరణం చక్కగా ఉండాలంటే భూభాగంలో 1/3వ వంతు అడవులుండాల్సిందే. మన దేశంలో 1987-88లో 18 లక్షల హెక్టార్లు, 1988-89లో 20 లక్షల హెక్టార్లు, 1989-90లో 25 లక్షల హెక్టార్లలో అడవులను పెంచారు. కాగా మాజీ ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ 50 లక్షల హెక్టార్ల భూ భాగంపై అడవులను పెంచాలని యోచించారు. వంటచెరకు, ఇతర ఉపయోగాలకోసం 2వేల సంవత్సరం నాటికి 3200 లక్షల ఎకరాల మేర అడవులు అవసర మవుతాయి. ప్రతి సంవత్సరం మన దేశంలో 280 లక్షల ఎకరాల సామాజిక అడవులను నరికివేయటం మూలంగానే తుఫాన్లు, ఉప్పెనలు వస్తున్నాయి. పర్యావరణం లోని విషవాయువుల్ని పారదోలివేసి మనకు ప్రాణవాయువు (ఆక్సిజన్) నిచ్చి పోషిస్తాయి.

ఫారెస్ట్ కన్సర్వేషన్ యాక్టు, 1980 మూలంగా గతంలోకన్నా ఇప్పుడు అడవులను కొట్టివేయటం వదివంతులు తగ్గింది. మండల్‌లో బహుగుణ ప్రారంభించిన 'చిప్కో' ఉద్యమం శాఖోపశాఖలై దేశమంతా హరిత కాంతులను కురిపించేందుకై ప్రజలు తమ వంతు కృషి చేస్తే వాతావరణంలో కాలుష్యం తగ్గుటేకాక, వరదలు, తుఫాన్ల క్షామం మంచి తేరుకొని క్షేమంగా ఉంటాం.

- ఎ.ఎన్.ఎస్. శంకరరావు

నేత కార్మికులను ఆదుకోండి!

ఇటీవల సంభవించిన తుఫాన్ దృష్ట్యా మంగళగిరి పట్టణములో చేనేత కార్మికుల పరిస్థితి ఆందోళనకరంగా వుంది. తుఫాన్‌పోయి నెలరోజులు కావస్తున్నప్పటికీ, కార్మికులకు కష్టాలు తీరలేదు సరిగదా కనీస అవసరాలు తీర్చుకోలేని దయనీయ స్థితిలో వున్నారు.

ఎన్యూమరేటర్ల వెరిఫికేషన్‌లో అవకతవకలు జరిగాయి. అసలైన తుఫాన్ బాధితులకు ఎలాంటి సహాయం నేటికీ ఏదీ లభించలేదు. మగ్గాలు విరిగి, నూలు దెబ్బతిని, అనేక ఇబ్బందుల్లో వున్న కార్మికుల ఆర్త

జనతాదళ్ నేతలందరూ రైతుపుత్రులే

నంద్యాల, జూన్ 13:(నవవార్త) కేంద్రంలోని జనతాదళ్ ప్రభుత్వం గ్రామీణ ప్రాంత ప్రజల క్షేమంకోరేదనీ, 319 మంది లోక్‌సభ సభ్యులు ఏ పార్టీకి చెందినవారైనా రైతు కుటుంబానికి చెందినవారేనని రాష్ట్ర జనతాదళ్ అధ్యక్షులు శ్రీ బాబుల్‌రెడ్డి అన్నారు.

ఈ నెల 8వ తేదీ నంద్యాలకు విచ్చేసిన శ్రీ బాబుల్‌రెడ్డి విలేఖరులతో ముచ్చటించారు.

నూటికి 80 మంది ప్రజలు నివసించే గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి నిమిత్తం, 1977 వరకు కేవలం 14 శాతం నిధులు ఖర్చు చేసేవారని, 1977వ సంవత్సరంలో జనతాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 14 నుండి 40 శాతానికి పెంచిందని, ఆ తరువాత 1989లో వచ్చిన జనతాదళ్ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేయాలనే సత్యాన్ని గ్రహించి 50 శాతం నిధులు ఖర్చు చేయడానికి నిశ్చయించి ఇటీవల సమర్పించిన బడ్జెట్‌లో కేటాయించడం జరిగిందని శ్రీ రెడ్డి అన్నారు.

అప్పు ఎంతవున్నా 10వేలు మాత్రం రద్దు

రైతుల సంక్షేమం కోరే ప్రభుత్వం కనుకనే రైతుల బాధలను గుర్తించి 10 వేల రూపాయల రుణాలను రద్దు చేసే నిర్ణయం తీసుకుందని ఆయన అన్నారు. ఈ నెల 6వ తేదిన జరిగిన కాబినెట్ మీటింగ్‌లో ఈ నిర్ణయాన్ని చేసి ఏ రైతుకైనా అప్పు ఎంత వున్నా మొదటి 10 వేల రూపాయలు రద్దు చేసే నిర్ణయాన్ని తీసుకోవడం జరిగిందనీ, ఇందులో ఎలాంటి లిక్కులు వుండవని శ్రీ బాబుల్‌రెడ్డి తెలిపారు.

రాబోయే పార్లమెంటు సమావేశంలో పని చేసే హక్కు రాజ్యాంగాన్ని కూడా సవరించి పొందుపరిచే నిర్ణయం తీసుకుంటున్నట్లు శ్రీ రెడ్డి తెలిపారు. ప్రధాని చిత్తశుద్ధిని ప్రజలు గుర్తించారని, శ్రీ వి.పి.సింగ్ మాత్రమే ప్రధానిగా వుండతగినవాడనే అభిప్రాయానికి ప్రజలు వచ్చారని, ఎప్పుడు ఎన్నికలు జరిగినా వి.పి. సింగ్ అధ్యర్యంలో ఒక బలమైన రాజకీయశక్తి రూపొందుతుందని శ్రీ బాబుల్‌రెడ్డి అన్నారు.

పదువు కావలెను

[illegible] 3300/- [illegible] 165 [illegible] Salwan, Shatlanagar, Delhi Road (Post), Pin-[illegible] Dist.

ఏజెంట్లు కావలెను

1991 క్యాలెండర్లు, కీచైన్లు, స్టిక్కర్లకు ఆర్డర్లు సేకరించు ఏజంట్లు కావలెను. హెచ్చుకమీషన్, లోనన్. OCEANIC CALENDAR, CORPN, P.B.No.284, Sivakasi-626123.

డిపార్టుమెంట్ ఆఫ్ అటామిక్ ఎనర్జీ

టెండరునోటీసు

నం.C/618/90

న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్స్, హైదరాబాద్ వద్ద జర్కోనియమ్ స్పాంజి ప్లాంటువద్దగల స్పాంజి హోల్డింగ్ భవనం విస్తరణకు సంబంధించిన సివిల్ పనులు చేయుటకు ఇటువంటి పనులు నిర్వహించిన, అర్హులైన మరియు అనుమతించబడిన కాంట్రాక్టర్లనుండి టెండర్లు చీఫ్ ఇంజనీర్(సి) సివిల్ ఇంజనీరింగ్ డివిజన్, న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్స్, ఇసిఎల్ పోస్ట్, హైదరాబాద్-20 వారిచే 29-6-1990 నాటికి కోరబడుచున్నవి.

అంచనాఖరీదు: రూ.99,000/-

ధరావత్తుసొమ్ము: రూ.2,475/-

టెండరు డాక్యుమెంట్లను వ్రాతమూలకమైన అభ్యర్థనకు ఈ క్రింది డాక్యుమెంట్లు జతపర్చి ఎంపి 18-6-1990 నుండి 27-6-1990 వరకు ఏ పనిరోజునైనా ఉ. 10.00 గం. నుండి సా. 4 గం. వరకు టెండరు డాక్యుమెంట్లు పొందవచ్చును.

1) డాయింట్ కంట్రోలర్ (ఎఫ్&ఏ) న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్స్, హైదరాబాద్ వారి పేర్న తీసుకొన్న రూ 100/-లకు క్రాస్‌చేసిన ఐపిఓ(

2) [illegible]

3) గత 5 ఏండ్లకాలంలో ఇటువంటి వ్యాపారం మరియు స్థాయిగల పనులను నిర్వహించినట్లు నిదర్శనంగా క్లయింట్స్ నుండి పొందిన సర్టిఫికెట్ • టెస్టిమోనియల్స్‌తోపాటు నిర్వహించిన పనుల జాబితా

4) ఆర్థిక స్తోమత, విదర్శనం క్రింద బ్యాంకర్లనుండి పొందిన సాల్వెన్సీ సర్టిఫికెట్ లేదా తత్సమానమైనది.

అనంపూర్తి దరఖాస్తులు పరిశీలించబడవు. ఇతర వివరాలను, వివరించబడిన టెండరు ప్రకటన ఈ కార్యాలయంలో చూడవచ్చును. davp 645(93)90

పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చిన విద్యా'వ్యాపార'సంస్థలు

మిర్యాలగూడ, జూన్ 13: 1990-91 విద్యాసంవత్సరం ప్రారంభం అవుతున్న తరుణంలో నల్గొండ జిల్లాలోని అనేక పట్టణాల్లోనూ, మండల కేంద్రాలలోనూ ప్రైవేట్ విద్యాసంస్థలు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చాయి. ఈ పాఠశాలలు అనేక రకాల ప్రచార పద్ధతులతో విద్యార్థుల తల్లిదండ్రుల్ని ఆకర్షించే ప్రయత్నాలు చేస్తున్నాయి.

ఈ విద్యా సంస్థలవారు తమ పాఠశాలల ప్రచారంతో పట్టణంలోని గోడలు అన్నీ నింపేశారు. తమ సంస్థలలో చేర్చుకోవటానికి ఎన్నికలను మించిన ప్రచారపు హోరుతో గందరగోళం సృష్టిస్తున్నారు. పట్టణంలో పలుకుబడి వున్న ప్రముఖ వ్యక్తుల పేర్లను తమ సంస్థలకు గౌరవ సలహాదారుడిగా ప్రకటించుకుంటున్నారు. వారి అండదండలతో అధిక మొత్తాల్ని డొనేషన్లుగా వసూలు చేస్తున్నారు.

విద్యా రంగంతో సంబంధంలేని వివిధ ప్రభుత్వ ఉద్యోగులు పాఠశాలలను స్థాపించి విద్యావ్యాపారంలోనికి దిగుతున్నారు. వీరు తమ భార్యలపేరుమీదనో, పిల్లలపేరుమీదనో ఈ విద్యాసంస్థలను నెలకొల్పి డబ్బు సంపాయించే ప్రయత్నాలు చేస్తున్నారు.

కొన్ని ప్రైవేట్ విద్యా సంస్థలకు ప్రభుత్వ గుర్తింపులేనప్పటికీ ఉన్నట్లు తప్పుడు ప్రచారం చేసుకుంటున్నారు. అతి తక్కువ వేతనాలతో గ్రాడ్యుయేట్లనూ, పోస్టు గ్రాడ్యుయేట్లను తమ సంస్థలలో చేర్చుకుని, ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆ టీచర్లను వేధిస్తూ, రేయింబవళ్ళూ పని చేయించుకుంటున్నారు.

కోస్తా ఆంధ్రాలో పేరు పొందిన రెసిడెన్షియల్ పాఠశాలలవారు తమ బ్రాంచీలను నల్గొండ జిల్లాలో నెలకొల్పి, అధికమొత్తాల్ని డొనేషన్లుగా గుంజుతున్నారు. జిల్లాలో గత సంవత్సరం ఉన్న పాఠశాలల సంఖ్య ఈ విద్యాసంవత్సరంతో రెట్టింపు కాగలదని పలువురు విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు.

ప్రభుత్వ గుర్తింపు లేకపోయినా, ఉన్నట్లు ప్రచారం చేసుకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా విద్యాశాఖాధికారులు పేర్కొన్నారు. తప్పుడు ప్రచారం చేసుకునే విద్యాసంస్థల నిర్వాహకులకు 6 నెలలు జైలు శిక్ష, 2 వేల రూపాయల జరిమానా విధించగలమని వారు పేర్కొన్నారు.

డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్ల ఖాళీలు భర్తీ చేయాలి

హైదరాబాద్, జూన్ 13: రాష్ట్ర సర్వీస్ కమిషన్ డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్లు గ్రేడ్-2 రిక్రూట్‌మెంట్‌కు ఏప్రిల్‌లో పరీక్ష జరిపారు. ఖాళీలు 25 మాత్రమే ప్రకటించారు. వాస్తవంగా 79 ఖాళీలు ఉన్నాయని, డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ప్రమోషన్ల నిష్పత్తి 1:1 ఉండగా ఈ నిబంధనను అమలు చేయటం లేదని ప్రైవాస్ శాఖ ఖాళీలు పంపించకుండా నిర్లక్ష్యవైఖరి ప్రదర్శిస్తున్నదని కనుక న్యాయంగా ఇంకా రావలసిన 54 ఖాళీలను భర్తీ చేయవలసినదిగా సర్వీస్ కమిషన్‌ను శ్రీ కె. శివరాంప్రసాద్ కోరారు.

నంద్యాలపాలిటెక్నిక్ విద్యార్థుల ప్రతిభ

నంద్యాల, జూన్ 13:(నవవార్త)

నంద్యాల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో డి.సి.ఇ మూడవ సంవత్సరం పూర్తి చేసిన విద్యార్థి కె.మనోహరబాబు సివిల్ ఇంజనీరింగ్ పరీక్షలో రాష్ట్రంలో ప్రథమ స్థానం సంపాదించారని కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ కె.ఎస్.కమలాకరరావు తెలిపారు.

ఇదే పరీక్షలో నంద్యాల పాలిటెక్నిక్ కళాశాలకు చెందిన వై.ప్రభాకరరెడ్డి రాష్ట్రస్థాయిలో తృతీయ స్థానం సంపాదించారు. 1985-86 నుండి 1988-89 విద్యా సంవత్సరాల్లో వరుసగా నాలుగుసార్లు నంద్యాల పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులే సివిల్ ఇంజనీరింగ్‌లో రాష్ట్రస్థాయిలో ప్రథమస్థానాన్ని సాధించి కళాశాలకు కీర్తి తెచ్చారని శ్రీ కమలాకరరావు తెలిపారు.

10వ తరగతి తప్పిన విద్యార్థులకు గ్రేస్‌మార్కులుకలపాలి

హైదరాబాద్, జూన్ 13: పదవ తరగతిలో తప్పిన విద్యార్థులకు గ్రేస్ మార్కులు వెంటనే కలపాలని శ్రీమతి అహమదున్నిసా, శ్రీమతి ఎం. ఇందిర ఒక ప్రకటనలో కోరారు. తప్పిన విద్యార్థులు తమ మార్కుల జాబితా జిరాక్స్ ప్రతులను పోస్టు ద్వారా ఎం.హెచ్. హస్సేన్, తెలంగాణ విద్యార్థుల కార్యాచరణసమితి సలహాదారు, హస్సేనిఆలం, హైదరాబాద్ చిరునామాకు పంపాలని సూచించారు. మార్కులు తిరిగి లెక్కింపు కూడా జరిపించే ఏర్పాటు చేశామన్నారు.

భూస్వాములదాడికి గురైన పలువట్ల గ్రామస్థుడు జెర్నయ్య, ఆయన కుటుంబసభ్యులు.

భూస్వామ్యం 'పడగ' విప్పినవేళ!

జోగిపేట, జూన్ 13: పేదల తరపున నిలిచి, భూస్వాముల కార్యకలాపాలలో అడ్డు తగులుతున్నాడన్న కక్షతో ముందుగా పేనుకున్న పథకం ప్రకారం మెదక్ జిల్లా అల్లాదుర్గం మండలంలోని పలువట్ల గ్రామంలో ఈ నెల 2వ తేదిన శ్రీ గొల్ల జర్నయ్యపై 16 మంది గొడ్డళ్లతో దాడి జరిపి తీవ్రంగా గాయపరిచారు. ఈ దాడిలో జర్నయ్య తోపాటు అతని ఇద్దరు కుమారులు గాయపడ్డారు.

శ్రీ జర్నయ్య 'అన్నల' సహాయం పొందుతున్నాడన్న నెపంతో కూడా ఈ దాడి జరిగింది. తనకు 'అన్న'లంటే ఎవరో కూడా తెలియదని, తనపై భూస్వాములు దాడి జరిపించి చంపే ప్రయత్నం చేస్తున్నారని జర్నయ్య ఆందోళన చెంది, జోగిపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. తనపై దాడి జరిగి ఇన్ని రోజులైనా పోలీసులు ఎవరినీ అరెస్ట్ చేయకపోగా, ఈ దాడిపట్ల నిర్లక్ష్యంగా వున్నారని, దీన్నిబట్టి చూస్తే తనకు పోలీసు రక్షణ లభించదనిపిస్తోందని జర్నయ్య వాపోయాడు. తనకు గ్రామంలోకి వెళ్లాలంటే భయంగా వుందని, తనకు, తన కుటుంబానికి రక్షణలేదని, తనను 'అన్న'లే కాపాడాలని జర్నయ్య అన్నలకు విజ్ఞప్తి చేశాడు.

జోగిపేట ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న జర్నయ్య విలేఖరులతో జరిగిన సంఘటనలు వివరించారు.

పలువట్ల గ్రామంలో భూస్వాముల అండతో వౌకడిపో డీలర్, సర్పంచులు పేదప్రజలకు ద్రోహం తలపెడుతున్నారని, డీలర్‌ను మార్చించడంలో తన ప్రమేయం వుందని, పేదల భూమిని భూస్వాములు స్వాధీనం చేసుకోవాలని ప్రయత్నిస్తే మండల రెవెన్యూ అధికారికి, పై అధికారులకు తాను ఫిర్యాదు చేశానని అపోహపడి తనపై వారు దాడి జరిపించారని జర్నయ్య ఆరోపించారు.

తనపై దాడి చేసిన 16 మంది వ్యక్తుల పేర్లను జర్నయ్య వెల్లడి చేశాడు.

తనపై దాడి జరిపి, తనని చంపే యత్నం చేసిన వారిపై జిల్లా పోలీసు అధికారులు దృష్టి సారించాలని, తనకు రక్షణ కల్పించాలని జర్నయ్య, అతని కుటుంబసభ్యులు విజ్ఞప్తి చేశారు. (కం)

ఉపప్రధానికిరెవెన్యూమంత్రికృతజ్ఞతలు

నంద్యాల, జూన్ 13: భారత ఉపప్రధాని శ్రీ దేవీలాల్ రాష్ట్రంలో సంభవించిన తుఫాన్ ప్రాంతాల్లో రెండు రోజులు పర్యటించి ఎంతో ఓర్పుతో, శ్రద్ధతో రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహాయకార్యక్రమాలను తెలిసికొని రాష్ట్రంపై ఎంతో శ్రద్ధ చూపించినందుకు ప్రభుత్వం తరపున రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి శ్రీ డి.కె.సమరసింహారెడ్డి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

ఈ నెల 8వ తేదీన నంద్యాల అర్ అండ్ బి అతిథి గృహంలో శ్రీ సమరసింహారెడ్డి విలేఖరులతో కొద్దిసేపు ముచ్చటించారు.

రైతాంగ అభివృద్ధి గురించి శ్రీ దేవీలాల్ చేసిన ప్రకటనలు ఎంతో హర్షించదగ్గవని, వెంటనే అమలులోకి రావలసిన అవసరం వుందని మంత్రి తెలిపారు.

భూసంస్కరణల చట్టం 1973 ఏప్రిల్ తో వుందో 17 సంవత్సరాలక్రిందటనే 9వ షెడ్యూలులో చేర్చివేయడం జరిగిందని, ఆ విషయాన్ని ఉపప్రధాని దృష్టికి తీసుకొనిరావడం జరిగిందని శ్రీ రెడ్డి అన్నారు. భూసంస్కరణల పరిమితి చట్టంతోపాటు పట్టణ ఆస్తులకు సంబంధించిన చట్టం అంటే ఒక వ్యక్తి ఆదాయంపై విధించవలసిన పరిస్థితిననుసరించి కూడా వారితో చర్చించానని, ఈ విషయాల్లో వారు చూపిన శ్రద్ధకు తన సంతోషాన్ని వెలిబుచ్చారు.

పెద్ద ఎత్తున నష్టపోయిన తుఫాన్ ప్రాంతాలవారిని ఆదుకోవటానికి కేంద్ర ప్రభుత్వం తీసుకోవలసిన చర్యలను గురించి శ్రీ దేవీలాల్ ఇచ్చిన సూచనలను దృష్టిలో వుంచుకొని కేంద్ర ప్రభుత్వానికి తమ ప్రతిపాదనలు పంపటం జరుగుతుందని శ్రీ సమరసింహారెడ్డి అన్నారు.

రైలుబోగిలో దాడి వ్యక్తి హత్య

నంద్యాల, జూన్ 13: నంద్యాల నుండి గుంటూరుకు వెళుతున్న ప్యాసింజర్ రైలులో వెళుతున్న శ్రీ బాల కృష్ణారెడ్డి అనే వ్యక్తిని అతని ప్రత్యర్థులుగా భావిస్తున్న కొందరు దాడి జరిపి హత్యచేసినట్లు తెలిసింది. హతుడు కృష్ణగిరి మండలం కటారుకొండ గ్రామస్థుడుగా భావిస్తున్నారు. రైలు పాణ్యం సమీపంలో కృష్ణమ్మకోన రైల్వే స్టేషన్ చేరుకోగానే కొందరు రైలు బోగిలో వున్న కృష్ణారెడ్డిపై దాడి జరిపి కత్తులతో పొడిచి కొడవల్లతో నరికి చంపివేశారు. ఈ సంఘటన తెలియగానే రైల్వే అధికారులు పోలీసులకు తెలిపారు. కృష్ణారెడ్డి శవాన్ని రైల్వే అసుపత్రికి తరలించారు. హతుడు కృష్ణారెడ్డి ఇంతకుముందు కోర్టు కొట్టివేసిన ఒక కేసులో ముద్దాయి అని పోలీసులు తెలిపారు.



హతుడు లింగంపల్లి లింగయ్య (30)

దుండగులచేతిలో వ్యక్తి హత్య

తుంగతుర్తి, జూన్ 13: నల్లగొండ జిల్లా కుక్కుడం గ్రామంలో ఈ నెల 7వ తేదీ రాత్రి లింగంపల్లి లింగయ్య (30) అనే వ్యక్తిని కొందరు మారణాయుధాలతో దాడిచేసి చంపారు. వ్యవసాయదారుడైన లింగయ్య పనిమీద సూర్యాపేట వెళ్ళి వస్తుండగా గ్రామ అంజనేయస్వామి గుడి ఆవరణలో దాగి వున్న 9 మంది దుండగులు లింగయ్యను గొడ్డళ్లతో నరికివేయగా, లింగయ్య అక్కడికక్కడే చనిపోయాడు. మృతుని తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేయగా, డి.ఎస్.పి శ్రీ అశోక్‌కుమార్, సి.ఐ శ్రీ సర్వింపోచారి ప్రమాదస్థలాన్ని సందర్శించి కేసు నమోదు చేసుకున్నారు.

కరీంనగర్‌లో ముగ్గురునకిలీనక్సల్స్ హతం

కరీంనగర్, జూన్ 13:(నవవార్త) పీపుల్స్‌వార్ పేర దొంగతనాలు, దౌర్జన్యాలు కొనసాగించడమేగాక వ్యాపారస్థులను బెదిరించి చందాలు వసూలు చేస్తున్నారనే ఆరోపణపై పీపుల్స్‌వార్ గ్రూప్‌కు చెందిన అనుపురం కొండయ్య దళం సభ్యులు గురువారంరాత్రి శేషవపట్నం మండలంలోని మెట్‌పల్లి గ్రామంలో ముగ్గురు నకిలీలను కాల్చి చంపివేశారు.

దగురుమామిడి మండలంలో రేగొండ గ్రామానికి చెందిన మైలారపు రాజయ్య, సైదాపూర్ మండలం రాయికల్ గ్రామానికి చెందిన జేరిపోతుల మొగిలి, రావుల గాజిరెడ్డి అనే యువకులు గత కొన్ని రోజులుగా పీపుల్స్‌వార్ నక్సలైట్ల పేరున చందాలు వసూలు చేస్తున్నారన్న విషయాన్ని తెలుసుకున్న అనుపురం కొండయ్య దళం పెట్టినట్లు నిందితులు ముగ్గురిని మెట్‌పల్లి గ్రామానికి తీసుకువచ్చి ప్రజాకోర్టు నిర్వహించారు. ప్రజాకోర్టులో నిందితులు తమ నేరాన్ని అంగీకరించడంతో, వారికి ఏ శిక్ష విధిస్తే బాగుంటుందని గ్రామస్థులను కోరగా వారు ఏ సమాధానం చెప్పలేదు. నిందితులను ముగ్గురిని వాతమూరుస్తున్నట్లు పీపుల్స్‌వార్ సభ్యులు గ్రామస్థుల ముందు ప్రకటించడంతో గ్రామప్రజలు జోక్యం చేసుకొని ఉరిమధ్యన వారిని ఏమీ చేయవద్దనికోరగా గ్రామప్రజలకి తీసుకెళ్ళి ముగ్గురు నిందితులను కాల్చివంపివేశారు. వారు వసూలు చేసిన ఏడున్నర లక్షల రూపాయలు కరీంనగర్‌లో ఒక వ్యక్తివద్ద పెట్టినట్లు వారు చెప్పారని తీవ్రవాదులు ఆ గ్రామ ప్రజలకు తెలిపారు.

నక్సలైట్ల పేరున దోపిడీలు, దొంగతనాలు చేసే నకిలీలకు ఇదే గతి పడుతుందని పీపుల్స్‌వార్ గ్రూప్ నాయకుడు అనుపురం కొండయ్య నకిలీ నక్సలైట్లను హెచ్చరించారు. ఈ సంఘటనా స్థలానికి జిల్లా ఎస్.పి. శ్రీ ఈశ్వర్‌కుమార్, ఇతర ఉన్నతాధికారులు వెళ్ళారు.

అందరికీ విద్య అవసరం

కోరుట్ల, జూన్ 13: అక్షరాస్యతలేని కారణంగా నిరక్షరాస్యులైన ప్రజలు మోసాలకు గురి అవుతున్నారని కనుక ప్రతి ఒక్కరూ విద్య నేర్చుకోవాలని మెట్‌పల్లి సింగిల్ విండో అధ్యక్షుడు బర్ల సామన్న పేర్కొన్నారు. ఇటీవల మెట్‌పల్లిలో వయోజన విద్యా ప్రాజెక్టు ఆధ్వర్యంలో వయోజన విద్యా ప్రచారసభ జరిగింది. ఈ సభలో శ్రీ బర్ల సామన్నతోపాటు ఆంధ్ర మహిళాసభ వయోజన విద్యా ప్రోగ్రాం కో ఆర్డినేటర్ శ్రీ రామకృష్ణ, వార్డ్‌మెంబర్ శ్రీ గంగారాం, ప్రాజెక్టు అధికారులు శ్రీ రాజారావు, శ్రీ త్యాగరాజ్, శ్రీ వెంకటరామిరెడ్డి, జర్నలిస్ట్ శ్రీ ఎస్.కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

నీటి కరువును తీర్చండి

ఫర్టిలైజర్‌సిటీ, జూన్ 13: కరీంనగర్ జిల్లా ఫర్టిలైజర్‌సిటీలోని ఎల్కలపల్లి గేటులో దాదాపు నాలుగు వేల మంది కుటుంబీకులు నివశిస్తున్నారు. వీరంతా సింగరేణి బొగ్గుబావుల త్రవ్వకంలోను, ఎన్.టి.పి.సి. ఫ్యాక్టరీ నిర్మాణంలోను పనిచేసేవారు. జీవనోపాధి కోసం వీరంతా తమ స్వగ్రామాల్ని వదిలి ఇక్కడకు వలసవచ్చారు. అయితే ఇక్కడ వీరికి నీరు, విద్య, వైద్యం లాంటి కనీస సదుపాయాలు కూడా లేవు.

బొగ్గుబావుల త్రవ్వకం మూలంగా ఇక్కడ బావుల్లో నీటిమట్టం తగ్గిపోయి, సంవత్సరానికి 5 నెలలు నీరు లభించక ప్రజలు ఎన్నో ఇబ్బందుల్ని ఎదుర్కొంటున్నారు. కొన్ని కుటుంబాలు నీరు లేక చేనవిలో ఇతర ప్రాంతాలకు తరలిపోతున్నారు. ఉన్న నీరు కూడా కాలుష్యంతో ఉంటున్నది.

కనుక నోటిఫైడ్ ఏరియా వారు శ్రద్ధవహించి, ఎన్.టి.పి.సి. రిజర్వాయర్ నుంచి గాని, గోదావరినది నుంచి గాని నీటిని సరఫరా చేయవలసినదిగా రామగుండం ఏరియా కాజువల్ అండ్ కంట్రాక్ట్ వర్కర్స్‌యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. సత్యనారాయణ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

మిర్యాలగూడ మున్సిపాలిటీలో మితిమీరినలంచగొండితనం

మిర్యాలగూడ, జూన్ 13: మిర్యాలగూడ మున్సిపాలిటీ ఏర్పడి నవాటినుండి అవినీతి, అక్రమాలతో కూరుకుపోయిందని, ప్రజాప్రతినిదులు మున్సిపాలిటీకి వచ్చిన తరువాత అవినీతి ఇంకా పెరిగిందనీ, దాంతో అధికారులకు పట్టపగ్గాలు లేకుండా పోయాయని తెలిసింది. మున్సిపాలటీకి ఆదాయం ఉన్నా పట్టణ ప్రజలకు అన్ని సమస్యలతోపాటు నీటి సమస్యా తీవ్రంగా ఉంది. పట్టణంలో రక్షిత మంచి నీటి సరఫరా పథకం క్రింద అక్రమ నల్లాలు సుమారు వంద వరకు వున్నాయని తెలిసింది. అక్రమ నల్లా కనెక్షన్ ఇవ్వడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు ఒక్కొక్క నల్లాకు ఐదు వేల రూపాయలు అక్రమంగా తీసుకుంటున్నట్లు తెలిసింది. అక్రమ నల్లాలవల్ల అనేక మంది నల్లా కనెక్షన్ వున్నవారికి నీరు రాకుండా పోయింది. అక్రమనల్లా కనెక్షన్‌లు వెంటనే అపివేయాలని వారు డిమాండ్ చేశారు.

పట్టణంలో నిర్మిస్తున్న మట్టి, మెటల్, తారురోడ్లు అయోమయంగా ఉన్నాయి. ఎక్కడ చూసినా గుంటలూ, రాళ్ళు కనిపిస్తున్నాయి. పాటునగర్, సీతారాంపురం, ఫర్టిలైజర్‌బజార్‌లో వున్న తారు రోడ్లు నాణ్యత లేనివిగా ఉన్నాయి. ఇటీవల రెండు లక్షల రుపాయల వ్యయంతో నిర్మించిన మెటల్ రోడ్లు కూడ అలాగే వున్నాయి.

ఇటీవల స్థానిక కూరగాయల మార్కెట్టు నిర్మాణం జరిగిందని, ఇందులో అంతా అవినీతే చోటు చేసుకుందని, ఎలక్ట్రికల్ టెండర్లలో కూడ అవినీతికి పాల్పడ్డారని ఆరోపణలు వచ్చాయి. 1990-91 సంవత్సరంలో పట్టణ ఆవరాలకు కొనుగోలు చేసిన విద్యుత్ బల్బులు, సామాగ్రి నాణ్యతలేనివని తెలిసింది. సామగ్రి సరఫరా చేసే టెండర్లు వెనుక కొందరు కౌన్సిలర్‌లు వున్నారని, వీరు కంట్రాక్టర్లతో చేతులు కలిపి వల బైబదువేల రుపాయిలు వంచుకున్నారని విశ్వసనీయంగా తెలిసింది.

అవినీతిమయమైన కౌన్సిల్‌ను రద్దు చేస్తే బాగుంటుందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

నంద్యాల మండల సంక్షేమ కార్యక్రమాలు

నంద్యాల, జూన్ 13:(నవవార్త) నంద్యాల మండలంలో అగ్ని ప్రమాదం వల్ల 311 గుడిసెలు కాలిపోగా అందులో గుడిసెల బీమా పథకం క్రింద 103 గుడిసెలు గుర్తించారని, అందులో 93 అగ్నికి ఆహుతైన గుడిసెలకు పారితోషికంకోసం సదరు ఇన్సూరెన్స్ కంపెనీలకు ప్రతిపాదనలు పంపించామని, ప్రభుత్వం ద్వారా 89 వేల 325 రూపాయలు అగ్ని బాధితులకు ఆర్థిక సహాయం అందజేశామని నంద్యాల మండల రెవెన్యూ అధికారి శ్రీ బి.నారాయణరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

నంద్యాల మండలంలో 1989-90 సంవత్సరంలో అమలు చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల గూర్చి నంద్యాల ఎం.ఆర్.ఒ శ్రీ నారాయణరెడ్డి వివరిస్తూ బలహీనవర్గాలకు వృద్ధాప్యపింఛన్ల పథకం క్రింద 340 మందికి, వితంతువుల పింఛను క్రింద 91 మందికి, భూమిలేని పేద వ్యవసాయదారుల పథకం క్రింద 661 మందికి పింఛన్లు మంజూరు చేశారని ఆయన అన్నారు. నంద్యాల పట్టణంలో 531 ప్రభుత్వ పొరసరఫరా చౌకదుకాణాలు, గ్రామ ప్రాంతాల్లో 32 చౌకదుకాణాలు వున్నాయని, అందులో షెడ్యూల్డ్ కులాలకు 15 మందికి, వెనుకబడిన జాతులకు 13 మందికి మహిళలు ఇద్దరికి, ఇతర జాతులవారికి 47 మందికి, వికలాంగులు ఇద్దరికి కేటాయించగా గ్రామస్థాయిలో 4, పట్టణ స్థాయిలో 2 చౌక దుకాణాలు ఖాళీగా వున్నాయని ఆయన అన్నారు. 36 మంది చౌకదుకాణాలకు ఆర్థిక సహాయానికిగాను రు.2 లక్షల 48 వేలు స్టేట్‌బ్యాంకు, సిండికేట్ బ్యాంకు, ఆంధ్రాబ్యాంకు, వైశ్యాబ్యాంకు, ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు చేశారని, జాతీయ పొదుపు కార్యక్రమం క్రింద నంద్యాల మండలం లక్ష్యం రు.1 కోటి వుండగా, ఆ లక్ష్యాన్ని అధిగమించి రు.1 కోటి 57 లక్షల 32 వేల 400 రూపాయల పొదుపు పత్రాలు అమ్ముకం చేయడం జరిగిందని ఇప్పటివరకు ఈ మండలంలో రైతులనుండి 6 లక్షల 69 వేల రూపాయల భూమి శిస్తు వసూలు చేశారని శ్రీ నారాయణరెడ్డి తెలిపారు.

సినారె కవితా పురస్కారం

కరీంనగర్, జూన్ 13:(నవవార్త) ప్రముఖ కవి, తెలుగు విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డా. సి.నారాయణరెడ్డికి భారతదేశంలోని అత్యున్నతమైన అవార్డు "జ్ఞానపీఠ్" వచ్చిన సందర్భంగా కరీంనగర్ పట్టణంలో జనవరి నెలలో జరిపిన అభినందన సభలో జిల్లా కలెక్టర్ సాంస్కృతికమండలి, జిల్లాలోని సాహిత్యసంస్థల వేదిక సాహితి గౌతమి తరపున "రాష్ట్రస్థాయి సినారె కవితాపురస్కారం" రూ.5 వేల రూపాయలు ప్రకటించారు. ఈ అవార్డు ఈ సంవత్సరం నుండి ప్రదానం చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ శ్రీ ప్రభాకర్ ధామస్ తెలిపారు. జనవరి 1987 తరువాత ఒకే వ్యక్తి ప్రచురించిన కవితా సంకలనం ఈ అవార్డుకు అర్హత కలిగివుంటుందనీ, ఈ నెల 15 లోగా నాలుగు ప్రతులు శ్రీ గోపులింగారెడ్డి, సాహితి గౌతమి, కరీంనగర్ చిరునామాకు పంపాలని, ఈ అవార్డును సినారె పుట్టిన రోజు జూలై 29న కరీంనగర్‌లో అందజేయడం జరుగుతుందని శ్రీ ధామస్ తెలిపారు.

మా మొక్కులు తీర్చుకోను తిరుపతికి బస్సువేయండి

వనపర్తి, జూన్ 13: వనపర్తి పట్టణం నుంచి తిరుపతికి ఒక బస్సు వేయవలసిందిగా ప్రయాణీకులు గతంలో అనేకసార్లు విజ్ఞప్తులు చేశారు. అయితే ఇంతవరకూ ఎలాంటి ప్రయోజనం కనిపించలేదు. ఈ విషయంలో ఎం.ఎల్.ఎ. డా. చిన్నారెడ్డి అయినా కృషిచేసి బస్సు వేయించవలసినదిగా తిరుపతి వెళ్ళే భక్తులు కోరుతున్నారు.

టి.వి. 14-6-1990 గురువారం

ఉ. 6.00	ఉన్నతవిద్యాకార్యక్రమాలు
7.00	ఉదయంప్రసారాలు
9.00	టెలిస్కూల్
మ. 12.00	ఉన్నతవిద్యాకార్యక్రమాలు
1.00	మధ్యాహ్నప్రసారాలు
5.30	శాస్త్రీయసంగీతం
సా. 6.00	యువకార్యక్రమం
6.30	కుటుంబసంక్షేమం
6.45	వ్యవసాయదారుల కార్యక్రమం
రా. 7.00	స్పాన్సర్డ్‌సీరియల్
7.30	వార్తలు
7.45	అంబేద్కర్ శతజయంత్యుత్సవాలసందర్భంగా ప్రత్యేకకార్యక్రమం
7.55	ఫుజల్స్
8.10	అంజుమన్ (ఉర్దూకార్యక్రమం)
8.35	లైట్ మ్యూజిక్

జాతీయకార్యక్రమాలు

8.40	సమాచార్
9.00	గునిరాం (హిందిసీరియల్)
9.30	దిన్యూస్
9.50	జంక్‌ఫుడ్ (హిందిసీరియల్)
10.20	వరల్డ్‌కప్‌ఫుట్ బాల్ 1990

ఆకాశవాణి 14-6-90 గురువారం

హైదరాబాద్ "

ఉత్తమనటుడు కమల్ హాసన్

జూన్ 13:

ఫిలింఫేర్ ప్రదానంచేసే అవార్డుల్లో కమలహాసన్ రెండు విభాగాలకు ఎంపికయ్యారు. ఉత్తమత్వం అవార్డుని కె. బాలచందర్ దర్శకత్వంలో దర్శకత్వం వహించిన 'పుదుపుదు అర్థంగాళ్'కు ఇవ్వబడింది. కమలహాసన్ తమిళంలో నటించిన 'ఇంద్రుడు-చంద్రుడు' సినిమాలో ప్రదర్శించిన నటనకు ఉత్తమనటుడు అవార్డు లభించింది.

తెలుగులో ఉత్తమచిత్రంగా 'శివ' ఎంపికయ్యింది. నిర్మాతలు శ్రీ ఎ. వెంకట్, వై. మరేంద్ర. ఉత్తమదర్శకత్వం అవార్డు 'గీతాంజలి'కి దర్శకత్వం వహించిన 'మణిరత్నానికి దక్కింది. 'ఇంద్రుడు-చంద్రుడు'లో ఉత్తమనటునకు కమలహాసన్ ఉత్తమనటుడుగా ఎంపికకాగా, 'భారతనారి' చిత్రంలో నటించిన విజయశాంతి ఉత్తమనటిగా ఎంపికయ్యింది.

కన్నడంలో ఉత్తమచిత్రంగా 'సంక్రాంతి'ని ఎంపిక చేసారు. 'తర్క' సినిమాకు దర్శకత్వం వహించిన 'సుమీల్ కుమార్ దేశాయ్'ని ఉత్తమదర్శకుడుగానూ, 'పొందతిగె హెచ్ బెగ్'లో నటించిన 'అనంతనాగ్' ఉత్తమనటుడుగానూ, 'సంక్రాంతి' చిత్రంలో ప్రదర్శించిన నటనకు 'సరిత'కు ఉత్తమనటి అవార్డులు లభించాయి.

మలయాళంలో ఉత్తమచిత్రంగా పి.వి. గంగాధరన్ నిర్మించిన 'ఒరో ఒడక్కన్' ఎంపికయ్యింది. 'పిరవి' చిత్రానికి దర్శకత్వం వహించిన 'షాజీ' ఉత్తమదర్శకుడుగా ఎంపికకాగా, అదే సినిమాలో నటించిన 'ప్రేమ్‌జీ' ఉత్తమనటుడుగా ఎంపికయ్యారు. 'దశరథమ్' చిత్రంలో 'రేఖ' నటనకు ఉత్తమ నటి అవార్డ్ లభించింది

తమిళంలో ప్రసిద్ధనటుడు కమలహాసన్ నిర్మించిన 'అపూర్వసహోదరగళ్' ఉత్తమచిత్రంగా ఎంపికయ్యింది. 'పుదుపుదు అర్థంగాళ్'కు దర్శకత్వం వహించిన ప్రసిద్ధ దర్శకుడు కె. బాలచందరి ఉత్తమదర్శకుడుగా ఎంపికయ్యారు. 'వర్షం పతినారు' చిత్రంలో నటించిన కార్తీక్, 'ఆరరో-ఆవిరరో' చిత్రంలో నటించిన భానుప్రియలకు ఉత్తమనటుడు, ఉత్తమనటి అవార్డులు లభించాయి.



ఉత్తమనటి

లభించిన కమలహాసన్ వ్యయంతో నిర్మించిన 'అపూర్వసహోదరగళ్' సినిమాకు ఉత్తమ నిర్మాత బహుమతి లభించింది.

దక్షిణభారత చలనచిత్రాలకు ఫిలింఫేర్-32వ అవార్డుల్ని నిన్న ప్రకటించారు ఈ అవార్డుల్ని అక్టోబరులో ఒక ఉత్సవంలో బహూకరిస్తారు.

'సిరి' మళయాళ సినిమాలో అత్యుత్తమ నటన ప్రదర్శించినందుకు జాతీయ, అంతర్జాతీయ బహుమతులు అనేకం అందుకున్న 'ప్రేమజీ' ఫిలిమ్‌ఫేర్ మళయాళ ఉత్తమ నటుడు అవార్డుకూడా లభించింది

'సంక్రాంతి' కన్నడ సినిమాలో నటనకు సరితకు ఉత్తమనటి బహుమతి లభించింది.

'భారతనారి'

రైలుప్రమాదంపై విచారణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 13:

ఈనెల 4వ తేదీన హైదరాబాద్ బొంబాయి స్పెషల్ రైలు ప్రమాద సంఘటనపై దక్షిణమధ్యరైల్వే భద్రతా విభాగం కమీషనర్ సికింద్రాబాద్‌లోని రైలు నిలయం ఎదురుగాగల సంచార భవనంలో ఈనెల 15వ తేదీన విచారణ ప్రారంభిస్తారని, ఈ ప్రమాద సంఘటనపై సమాచారం తెలిసినవారు కమీషనర్ రైల్వే భద్రతా విభాగానికి ప్రత్యక్షంగాగాని, వ్రాతపూర్వకంగాగాని తెలియజేయవలసిందిగా దక్షిణమధ్యరైల్వే ఒక ప్రకటనలో తెలిపింది.

7వ తరగతి ప్రవేశ పరీక్షలు వాయిదా

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 13:

ఈనెల 15, 16 తేదీలలో జరగవలసి ఉన్న 7వ తరగతి ప్రవేశపరీక్షలను జూలై 6, 7 తేదీలకు వాయిదా వేసినట్లు పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రవేశపరీక్షకు ఈనెల 26వ తేదీన మూడు రూపాయల రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించాలని ఈ ప్రకటనలో ఆయన తెలిపారు.

కమ్యూనిస్టువ్యతిరేక ప్రదర్శకులపై లాఠీచార్జి

బుఖారెస్ట్, జూన్ 13:

కమ్యూనిస్టు వ్యతిరేక ప్రదర్శనను యూనివర్సిటీ స్క్వేర్‌లో నిర్వహిస్తున్న విద్యార్థులపై వందలాది పోలీసులు బుధవారం లాఠీచార్జి జరిపారు. గత 50 రోజులుగా కమ్యూనిస్టు వ్యతిరేక కార్యక్రమాలను చేపడుతున్న వందమందికిపైగా ప్రదర్శకులను పోలీసులు అరెస్టు చేశారు. విరాహారదీక్ష చేస్తున్నవారిని అనుఘటికి తరలించారు. ఈ ప్రదర్శనవల్ల రుమేనియా రాజధాని నగరంలోని సెంట్రల్ స్క్వేర్‌వద్ద ట్రాఫిక్ స్తంభించిపోయింది. ఆ ప్రాంతంలో శాంతియుత పరిస్థితులు నెలకొన్నట్లు అధికారులు తెలిపారు.

భూమితగాదాల్లో ఒకనిఅరెస్టు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూన్ 13:

భూమితగాదాల కారణంగా పాలంలో వున్న గుడిసెను తగులబెట్టాడన్న నేరంపై ఉప్పల్ ప్రాంతానికి చెందిన పి. నర్సింహను ఉప్పల్ పోలీసులు నేడు అరెస్టు చేశారు.

ఉప్పల్ పోలీసుల కథనం ప్రకారం ఉప్పల్ లోని సర్వేనంబర్ 56 భూమి తనదంటే తనదని గత కొద్దికాలంగా ఉప్పల్ ప్రాంతానికి చెందిన మందముల్ల కృష్ణారెడ్డి, పట్‌కారి నర్సింహ తగాదా పడుతున్నారని కాగా కృష్ణారెడ్డి సర్వేనెంబర్ 56 భూమిలో వేసుకున్న గుడిసెను నర్సింహ మంగళవారం రాత్రి తగులబెట్టాడని పోలీసులు తెలిపారు.

కృష్ణారెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిందితుడు నర్సింహను అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపించినట్లు ఉప్పల్ పోలీస్ సబ్‌ఇన్‌స్పెక్టర్ శ్రీ చెన్న కృష్ణారెడ్డి తెలిపారు. కేసును ఉప్పల్ పోలీసు ఇన్‌స్పెక్టర్ శ్రీ దామోదర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎస్.ఐ. చెన్న కృష్ణరెడ్డి నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ప్రమాదంలో కాలువిరిగినపైకిలిస్ట్

దిల్‌సుఖ్‌నగర్ ప్రాంతంలో గల పి అండ్ టి కాలనీ నుంచి దిల్‌సుఖ్‌నగర్ దింతో సైకిలిస్ట్ కాలు విరిగింది. సరూర్‌నగర్ పోలీసులు తెలియజేసిన వివరాల ప్రకారం ఇనుకలోడ్‌తో వస్తున్న ఒక ప్రైవేట్ లారీ ఎదురుగా వస్తున్న సైకిల్‌ను ఢీ కొనడంతో సైకిలిస్ట్ కుడి కాలు విరిగిందని తెలిపారు. తీవ్రంగా గాయపడ్డ సైకిలిస్ట్ రామస్వామిని ఉస్మానియా ఆసుపత్రికి తరలించినట్లు సరూర్‌నగర్ పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కేశవరాజునాయుడు తెలిపారు. కేసును సరూర్‌నగర్ పోలీసులు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

విస్కీతాగి మృతి

పెళ్లివిందులో పికలదాకా విస్కీతాగి స్పృహతప్పి క్రిందపడి మరణించిన సంఘటన ఒకటి బుధవారం వెలుగులోకి వచ్చింది. నంజీవరెడ్డినగర్ పోలీసుల కథనం ప్రకారం కుత్బుల్లాపూర్ ప్రాంతానికి చెందిన కరుణాకర్ (30) బుధవారం రాత్రి పల్కంపేటలో జరిగిన ఒక పెళ్ళివిందులో పూజరై పికలదాకా మద్యం సేవించి స్పృహతప్పి పడిపోవడంతో కరుణాకర్ మిత్రులు, బంధువులు గాంధీ ఆసుపత్రికి తరలించడంతో మరణించాడని పోలీసులు తెలిపారు. తలకు బలమైన గాయం తగలడం వల్లే కరుణాకర్ మరణించి వుండవచ్చని గాంధీ ఆసుపత్రి వైద్య బృందం భావించింది.

కరుణాకర్ ఒక సారాయి అంగడిలో ఉద్యోగి కేసునమోదు చేసిన నంజీవరెడ్డినగర్ పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టర్ శ్రీ దయానంద్ తెలిపారు.

నేరేడ్‌మెట్‌లో కత్తిపోట్లు

మూడు కత్తి పోట్లకు గురై మరణించిన ఒక మృత దేహాన్ని నేరేడ్ మెట్ పోలీసులు బుధవారం కనుగొన్నారు.

నేరేడ్‌మెట్ పోలీసుల కథనం ప్రకారం కేశవి ఎలియస్ కేశవ్ (38) అనే వ్యక్తి మృతదేహంపై మూడు కత్తి పోట్లు ఉన్నట్లు శవపరీక్షలో తేలిందని తెలిపారు. రంగారెడ్డి జిల్లా ఘాశవల్కికి చెందిన ఈ వ్యక్తి హత్యకు పాత కక్షలే కారణమయివుండవచ్చని నేరేడ్ మెట్ పోలీసులు భావిస్తున్నారు. కేసును నేరేడ్‌మెట్ పోలీస్ సబ్‌ఇన్‌స్పెక్టర్ శ్రీ సురేందర్‌రెడ్డి కేసు నమోదు చేసుకుని దర్యాప్తుచేస్తున్నారు.

యువతిఆత్మహత్య

అనుమానాస్పద స్థితిలో ఇరవైసంవత్సరాల యువతి వెంకట్‌లక్ష్మి విషం త్రాగి ఆత్మహత్యచేసుకుంది. నేరేడ్ మెట్ పోలీసుల కథనం ప్రకారం నేరేడ్ మెట్ ప్రాంతంలోని బాల్‌రాంనగర్‌లో ఉంటున్న శ్రీమతి వెంకటలక్ష్మి ఇంట్లో కరెంటు పోయిన సమయంలో మంగళవారం రాత్రి టిక్-20 త్రాగి ఆత్మహత్యచేసుకుంది. శ్రీమతి లక్ష్మి ఆత్మహత్యకు కారణాలేవి తెలియరాలేదని నేరేడ్‌మెట్ పోలీసులు తెలిపారు. కేసును నేరేడ్‌మెట్ పోలీసులు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఎన్‌కౌంటర్‌కు ఎం.ఎల్. ఖండన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూన్ 13:

నిజామాబాద్ జిల్లా మదనపల్లిలో 'పీపుల్స్‌వార్ నక్సలైట్లు ముగ్గురిని పోలీసులు ఎన్‌కౌంటర్ పేరిట కాల్చి చంపడాన్ని సి.పి.ఐ.(ఎం.ఎల్) చంద్రపద్గం రాష్ట్ర కమిటీ ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించింది. కాంగ్రెస్ ప్రభుత్వం గత తెలుగుదేశం ప్రభుత్వం అడుగుజాడల్లో నడవినట్లయితే ప్రజలు క్రమించరని రాష్ట్ర కమిటీ కార్యదర్శి శ్రీ టి. మధుసూదన్‌రాజ్ పేర్కొన్నారు. పీపుల్స్‌వార్ నక్సలైట్లకు బహిరంగసభ జరుపుకోవడానికి అనుమతిచ్చికూడా మోసపూరితంగా ఒక మహిళా కార్యకర్తతోపాటు ముగ్గురిని దారుణంగా హత్య చేయడం క్రూరకృత్యమని ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి శ్రీ చెన్నారెడ్డి చాటుకొనే ప్రజాస్వామ్యపు విజృంభణాన్ని ఈ హత్యలు బహిర్గతం చేశాయనీ, కాబట్టి సామ్యవాద భావనే పునాదిగా ఉన్న వివిధ కమ్యూనిస్టు గ్రూపులు ఈ ఎన్‌కౌంటర్ హత్యలను ఒక హెచ్చరికగా భావించి "జాగ్రత్త" పడాలని శ్రీ టి. మధుసూదన్‌రాజ్ హెచ్చరించారు. విప్లవగ్రూపులుకూడా పరస్పరం కలహించుకోకుండా ఐక్యంగా బలపడి పులోగమించాల్సిన సమయం దగ్గరకొచ్చిందని ఆయన సూచించారు.

చిత్తూరు నాగయ్య అవార్డ్ బహూకరణ జూలై 2కి వాయిదా

హైదరాబాద్, జూన్ 13:

ఆంధ్రప్రదేశ్ నాటక కళాసమితి సాహితీ సాంస్కృతిక సంస్థ తలపెట్టిన ప్రతిష్టాత్మకమైన చిత్తూరు వి నాగయ్య అవార్డు ఉత్సవం వాయిదావేయడింది

చిత్తూరు వి. నాగయ్య అవార్డు ప్రదానం డా. ఎం. ప్రభాకర్‌రెడ్డికి స్థానిక రవీంద్రభారతిలో జూలై 2వ తేదీన జరుగుతుంది. ఈ అవార్డు మహోత్సవానికి చలనచిత్రనటులు శ్రీయుతులు శోభన్‌బాబు, చంద్రమోహన్, గుమ్మడి వెంకటేశ్వరరావు, కైకాల సత్యనారాయణ, సారథి, దర్శకులు దాసరి నారాయణరావు, శ్రీ లక్ష్మీదీపక్ తదితర నటీనటులు పాల్గొంటారు.

అయిదుగురు క్రీడాకారులకు అర్జున్ అవార్డు

న్యూఢిల్లీ, జూన్ 13

భారత హాకీ మాజీకెప్టెన్, పెనాల్టీ కార్నర్ నిపుణుడు, శ్రీ మోహిందర్ పాల్‌సింగ్, క్రీడాకారిణి అశ్వనీ నాచప్పలతోసహా 5 గురు క్రీడాకారులకు 1988కు గాను ప్రతిష్టాత్మకమైన "అర్జున్ అవార్డు" ను బుధవారం ప్రకటించారు.

వీరితోపాటు మల్లయోధుడు శ్రీ రాజేష్‌కుమార్, ఈతగాడు శ్రీ విల్సన్ చెరియన్, పి. కె. యశోధరలకుకూడా "అర్జున్ అవార్డు"లు లభించాయి. ఇటీవల సంవత్సరాలలో ప్రకటించిన అర్జున్ అవార్డులలో ఈసారి మాత్రమే తక్కువ మందిని ఎంపిక చేశారు. 1988 సంవత్సరానికి "ద్రోణాచార్య" అవార్డు ఎవ్వరికీ లభించలేదు.

శాంతారామ్‌కు శస్త్రచికిత్స

బొంబాయి, జూన్ 13:

ప్రముఖ చలనచిత్ర దర్శక, నిర్మాత, సినీరంగానికి మూలపురుషుడు శ్రీ వి. శాంతారామ్‌కు స్థానిక ఆస్పత్రిలో బుధవారం ఎడమతుంటి ఆపరేషన్ జరిగింది.

ఆపరేషన్ తర్వాత శ్రీ శాంతారామ్‌ను ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌కు తరలించారు. ఎడమతుంటి విరిగినందున శ్రీ శాంతారామ్‌కు ఈ ఆపరేషన్ అవసరమయింది.

ప్రాతిపదికలేనిజాతీయప్రభుత

వాషింగ్టన్, జూన్ 13.

ప్రధాని ప్రతిపాదించిన 'జాతీయ ప్రభుత్వ'పికి ప్రాతిపదిక ఏమిటనేది తనకు అర్థంకావడంలేదని కేంద్ర కార్మిక శాఖామంత్రి శ్రీ రామవిలాస్‌పాస్వాన్ అన్నారు అరు పేజ్ పార్టీ ప్రభుత్వానికి ప్రధాని మాట్లాడిన ప్రత్యామ్నాయాలపై ఆయన విమర్శనాత్మకంగా స్పందించారు.

ప్రజల మద్దతు పొందితే కనుక జనతాదళ్ ప్రభుత్వం అధికారంలో ఉండదా శ్రీ పాస్వాన్ సమాధానం చెప్పారులో మాట్లాడుతూ చెప్పారు.

ప్రజల మద్దతు కోల్పోయిన వెంటనే అది అధికారం కోల్పోతుందని ఆయన అన్నారు. ప్రస్తుతం శ్రీ పాస్వాన్ అధికారంలో అధికారవ్యవస్థ జరుపుతున్నారు. పార్లమెంటరీ ప్రజాస్వామ్యం ఉన్న భారత్ వంటి దేశాలలో ఇది సర్వసాధారణమాత్రమేనని ఆయన తెప్పారు జి.కె.పి, కమ్యూనిస్టుల మద్దతు పొందుతున్న జనతాదళ్ ప్రభుత్వానికి భవిష్యత్‌లో ప్రమాదమేదీ ఆయనకు కనబడలేదు.

'జాతీయప్రభుత్వం' గురించి మాట్లాడినపుడు ప్రధాని బుర్రలో ఏముందో తమకు తెలియదని ఒక ప్రశ్నకు సమాధానంగా శ్రీ పాస్వాన్ చెప్పారు. కోర్టుల జోక్యం పరిధి దాటి ఉండేలా రాజ్యాంగ అవకాశం కల్పించడంతోనూ సామాజిక న్యాయానికి పాలీ కల్పించే అనేకచర్యలు చేపట్టినట్లు ఆయన వివరించారు. హరిజనులు ఇతర బలహీనవర్గాలపై జరిగే అత్యాచారాలను విచారించేందుకు ప్రత్యేక కోర్టులు నెలకొల్పినట్లు ఆయన పేర్కొన్నారు.

జెనీవాలో అంతర్జాతీయ కార్మిక సంస్థ(ఐ.ఎల్.ఒ.) సమావేశంలో పాల్గొన్న అనంతరం ఆయన ఇక్కడకు వచ్చారు

జూలైలోగా భీమా క్లెయింలు

(ఆంధ్రపత్రికప్రతినిధి)

విజయవాడ, జూన్ 13:

తుఫాన్ ప్రాంతాలలో భీమాక్లెయిమ్‌లు చాలా వరకు జూలై వెలాఖరులోగా పరిష్కారంకావాలని జనరల్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ అశోక్ గోయంకా పేర్కొన్నారు.

బుధవారం పత్రికలవారితో మాట్లాడుతూ తుఫాన్ దెబ్బతిన్న ప్రాంతంలో రు. 117 కోట్ల మేరకు భీమా చేసిన 11362 క్లెయిములు వున్నాయనీ, వాటి సత్వర పరిష్కారానికి అధికారులకు తగు మార్గదర్శనాలు చేసామని ఆయన చెప్పారు.

ఇతర ప్రాంతాల నుంచి కూడా సర్వేయర్లను రప్పించామనీ, వివిధ ప్రాంతాలలో 3-4 వందలమంది ఈ పనిలో నిమగ్నమై వున్నారని ఆయన చెప్పారు.

మొదట ఆయా ప్రాంతాలకు చేరడం కష్టమైనా, ఇప్పుడు అన్నిచోట్లకు వెళ్లగలుగుతున్నామనీ రాష్ట్ర ప్రభుత్వం కూడా అన్నివిధాల సహకరిస్తుందని శ్రీ గోయంకా చెప్పారు.

బియ్యం మిల్లులవారు పరిహారం పక్రమంగా ఇన్సూర్‌చేయని పందర్భాలు వున్నాయని ఆయన అన్నారు.

శ్రీ గోయంకా మంగళవారం కృష్ణా జిల్లాలో పర్యటించి, బుధవారం గుంటూరు జిల్లాలో పర్యటిస్తున్నారు.

భీమా పరిష్కారం అన్నది వివిధసంస్థల సహకారంపై ఆధారపడి వున్న వ్యవహారమని అన్ని సంస్థలు సహకరిస్తే జూలై వెలాఖరుకు చాలావరకు పరిష్కారం కాగలదని ఆయన అన్నారు.

కోసినపంటకు భీమాలేదు

కోసిన పరిపంటకు భీమాపథకం వర్తించదని ఆయన స్పష్టం చేశారు.

కోతలకు ముందు పైరుపైన వుండగా మాత్రమే ఇన్సూరెన్స్ పథకం ప్రకారం భీమా వర్తిస్తుందని చెబుతూ కోతలు అయిన తరువాత పరిహారం ఇచ్చే విషయంపై కేంద్ర ప్రభుత్వం తగు నిర్ణయం తీసుకోవలసి వుంటుందని ఆయన ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

తుఫాను ప్రాంతాలలో భీమా పరిష్కారం అనేది అంత తేలికైన వ్యవహారంకాదనీ, అంత సాధన, సంపత్తి కూడా తమకులేదనీ, అందువలన ప్రధానంగా రాష్ట్ర ప్రభుత్వంపైనే ఆధారపడవలసి వుంటుందని శ్రీ గోయంకా చెప్పారు.

పైరు పైనవుండగా వివిధచోట్ల కోసి పరీక్షించే విధానం రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోనిదేనని, ఆ విధానాన్నే తమపంపిణీ అమలు పరుస్తున్నదనీ, ఆ విధానంలో మార్పు జరగాలంటే రాష్ట్ర ప్రభుత్వం, వ్యవసాయమంత్రిత్వశాఖ ఒక నిర్ణయం తీసుకోవలసివుంటుందనీ ఆయన ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

కోళ్ళఫారాలవారు చాలా వరకూ ఇన్సూరెన్స్ చేసుకొన్నారనీ, రెమ్యూనరేషన్ చేయని వాటి విషయంలో తాము చేయగలిగింది ఏమీలేదని ఆయన అన్నారు. కొన్ని ఫారాలవారు ఉన్నకోళ్ళ కంటే తక్కువ సంఖ్య భీమా చేసుకున్నారని, వాటి విషయంలో కూడా తాను ఏమీ చేయలేనని ఆయన అన్నారు.

ఇన్సూర్ చేసిన రెండువేల ఫారాలు దెబ్బతిన్నవని శ్రీ గోయంకా చెప్పారు.

పశువులు చనిపోయిన సందర్భాల్లో రాష్ట్ర ప్రభుత్వం అందచేసిన సమాచారాన్ని తాము ఆమోదిస్తామని ఆయన చెప్పారు.

బియ్యం మిల్లులు, పశువులు, పొగాకు, బీడీ ఆకులు, కోళ్ళఫారములు, కొన్ని చిన్న పరిశ్రమలు, చిన్నవ్యాపారసంస్థలు కంటిని పైన పేర్కొన్న తుఫాను క్లయింలలో ఉన్నాయని ఆయన అన్నారు. కృష్ణా, గుంటూరు జిల్లాలలో అధికమని ఆయన వివరించారు.

సర్వేయర్లు బాగా డబ్బు గుంజుతున్నారన్న ప్రశ్నకు నిర్దిష్టమైన ఫిర్యాదులు అధికారుల దృష్టికివస్తే తగిన చర్యలు తీసుకొంటారని ఆయన అన్నారు. అసలే తుఫానువలన నష్టపోయివున్నవారిని మరింత బాధకుగురిచేయడం సహించరాని విషయమని శ్రీ గోయంకా అన్నారు.

పాలుగుబస్సులు దగ్ధం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హనుమకొండ, జూన్ 13.

[illegible] జిల్లా కూకుట్లూర్ మండలం [illegible] గ్రామదగ్గర నేడు సోమవారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు తీవ్రవాదులు మృతికి కారణమైన పక్షులైట్లు నిజామాబాద్, మెదక్ జిల్లాలలో వాటిని ఆర్టీసి బస్సులను తగులబెట్టారు.

మంగళవారం ఉదయం నిజామాబాద్ జిల్లా మోస్రాగ్రామం వద్ద పక్షులైట్లు రెండు ఆర్టీసీ బస్సులను ఆపి బస్సుల డీజిల్ ట్యాంకర్లను పగుల గొట్టి అందులో ఉన్న డీజిల్‌ను బస్సుపై వెదజల్లి నిప్పంటించారు

బలహీనవర్గాలకుతుఫానుసాయంసున్న

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూన్ 13.

రాష్ట్రప్రభుత్వం ఇటీవల పెంచిన బస్ చార్జీలను, తుఫాను బాధిత సహాయకార్యక్రమాలలో జరుగుతున్న అవకతవకలకు నిరసనగా నవిశాలయం ముందు రాష్ట్ర బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం భజన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమాన్ని సోమవారం ఉదయం 11 గంటలకు బహుజన సమాజ్ పార్టీ రాష్ట్రకార్యదర్శి శ్రీ నారగోని వెంకటయ్య ప్రారంభించారు

తుఫాను వృష్టించిన బీభత్సం వల్ల కోస్తా ప్రాంతంలో పొరలీనమంతా చిన్నాభిన్నమై, వందలాది ప్రాణాలు కోల్పోయారని ధర్నాలో పాల్గొన్న వారు అన్నారు ముఖ్యంగా తుఫాను వల్ల అతి నిరుపేదలైన ఎస్.సి, ఎస్ టి, బి.సి, మైనారిటీల ఇళ్ళన్ని తుఫాను తాకిడికి నేలమట్టమయ్యాయనీ, ఉన్న కొద్ది పాటి ఆహారధాన్యాలు, పాత్రలు తుఫానులో కొట్టుకుపోయాయని వారుకులు తెలిపారు అగ్రకుల ఆధిపత్యంతో నిండివున్న రాష్ట్రప్రభుత్వం. నిష్పక్షపాతంగా నిలువనీడలేక తల్లడిల్లుతోంటే మరోవైపు మూలిగే నక్కపై తాడిపండు పడ్డట్టు రాష్ట్రప్రభుత్వం పెద్ద ఎత్తున బస్‌చార్జీలను పెంచిందని, బస్సుచార్జీల పెంపుదలవల్ల ముఖ్యంగా బలహీన వర్గాలకు బ్రతుకు అంధకారంగా తయారయ్యిందని వారుకులు ఆరోపించారు.

తుఫాను బాధితుల సహాయానికి కేటాయించిన నిధులలో 86శాతం నిధులను ఎస్.సి, ఎస్.టి., బి.సి., అభివృద్ధికి ఖర్చుపెట్టాలని బి.ఎస్.పి. నాయకులు డిమాండ్ చేశారు.

తుఫాను బాధిత సహాయ కార్యక్రమాలలో అగ్రకులాల పక్షపాత ధోరణిని ప్రతిఒక్కరూ ఖండించాలని, మండల్ కమీషన్‌ను వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.

బి.ఎస్.పి. ధర్నా

బలహీన వర్గాలకు సహాయాన్ని అందించడంలో ఘోరంగా విఫలమైందని వారుకులు విమర్శించారు.

తోటలు, ఆహారధాన్యాలు, ధ్వంసమయ్యాయనే సాకుతో అగ్రకుల భూస్వాములకు, ధనికరైతులకు పెద్దెత్తున సహాయకార్యక్రమాన్ని, రాయితీలను ప్రభుత్వం అందించడం పట్ల వారు తీవ్రంగా విమర్శించారు

ఒక వైపు తుఫాను బీభత్సంవల్ల ప్రజలు అతి నిరుపేదలైన ఎస్.సి, ఎస్ టి, బి.సి, మైనారిటీల ఇళ్ళన్ని తుఫాను తాకిడికి నేలమట్టమయ్యాయనీ, ఉన్న కొద్ది పాటి ఆహారధాన్యాలు, పాత్రలు తుఫానులో కొట్టుకుపోయాయని వారుకులు తెలిపారు అగ్రకుల ఆధిపత్యంతో నిండివున్న రాష్ట్రప్రభుత్వం. నిష్పక్షపాతంగా

లంక సైన్యానికి తమిళటైగర్లకు భీకరపోరాటం

కొలంబో, జూన్ 13:

శ్రీలంక ఈశాన్యప్రాంతంలో తమిళ గెరిల్లాలకు, ప్రభుత్వదళాలకు మధ్య బుధవారం భీకరపోరాటం జరిగింది.

11 పోలీస్ స్టేషన్లపైన సోమవారం దాడి చేసిన తమిళగెరిల్లాలు 600 మంది పోలీసు అధికారులను పట్టుకున్నారనీ, అందులో 125 మందిని సామూహికంగా హత్యచేసినట్టు అనధికారికంగా తెలుస్తున్నది.

శ్రీలంక రక్షణశాఖ ఉపమంత్రి శ్రీ రంజన్ విజేరత్నే మాట్లాడుతూ, ఈ వార్తలు వాస్తవంగానే కనిపిస్తున్నాయనీ, పరిస్థితిని నిర్ధారించుకోవాల్సివుందని చెప్పారు.

పరిస్థితిని ఆయన యుద్ధంగా అభివర్ణించారు.

రాజీవ్ రాక

(1వ పేజీ తరువాయి)

పంచలైపోయాయి.

అనతేగాక ఎ.ఐ.సి.సి సంయుక్త కార్యదర్శి శ్రీ ముళ్లపల్లి రామచంద్రన్ ఈరోజు హైదరాబాద్ వస్తారని కూడా ముమ్మరంగా ప్రచారం జరిగింది. శ్రీ రామచంద్రన్ రాష్ట్రంలో పార్టీ పరిస్థితిగురించి మదింపు చేయడానికి వస్తున్నారని ప్రచారం జరుగగా, ఆయన పర్యటన రద్దైనట్లు ఎ.ఐ.సి.సి. కార్యాలయంనుండి ఇక్కడకు కొంతసేపటికి సమాచారం అందింది.

రాష్ట్ర నాయకత్వాన్ని మార్చాలనే, తలంపు కాంగ్రెస్ అధిష్ఠానవర్గానికి లేదని శ్రీ భగత్ నిన్న ఇక్కడ తనను కలుసుకున్న స్థానిక కాంగ్రెస్ నాయకులకు స్పష్టం చేసినట్లు తెలిసింది.

ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుని నియామకం ముఖ్యమంత్రి డా. మర్రి చెన్నారెడ్డి అమెరికా పర్యటనముండి తిరిగి వచ్చాకనే జరుగుతుందని శ్రీ భగత్ తమను కలుసుకున్నవారికి స్పష్టం చేసినట్లు తెలిసింది. మహిళా కాంగ్రెస్ వ్యవస్థాపరంతోసహా, కార్యకర్తలు, వాయుకులు వెలుబుచ్చిన అభిప్రాయాలను తాను అధిష్ఠానవర్గానికి నివేదించగలమని శ్రీ భగత్ తమను కలుసుకున్నవారికి హామీ ఇచ్చారు.

రాష్ట్రం ఎదుర్కొంటున్న నక్సలైట్ సమస్య, తుఫాన్ దెబ్బతిన్న ప్రాంతాల్లో సహాయకార్యక్రమాల అమలు గురించి శ్రీ భగత్ కొందరు సీనియర్ నాయకులను అడిగి తెలుసుకున్నారు.

20నతెలంగాణాబంద్

(1వ పేజీ తరువాయి)

వసూలు చేసిన విధుల లెక్కలు కూడా చెబుతున్నామని, అదేవిధంగా నిజామాబాద్‌లో రు.19 లక్షలు వసూలు చేసినట్లు బోరంగణా ప్రకటించామని ఆయన స్పష్టం చేశారు.

మరమ్మల్ల ఎన్‌కౌంటర్‌లో పోలీసులు హతమార్చిన జిల్లా ప్రెసిడెంట్ స్టీఫన్ లొంగుబాటు విషయంలో తన బతుకు తాను బతుకుతున్నవాడనీ, మిగతా ఇద్దరు సాధారణ గ్రామప్రజలనీ, వారిని హత్యచేసి వారి చేతుల్లో తుపాకులు పెట్టి శ్రీ మీనా, ప్రభుత్వం ప్రజల్ని నమ్మించాలని ప్రయత్నిస్తున్నారని ఆయన ఆరోపించారు. డా. చెన్నారెడ్డి ప్రభుత్వం కుటిలనీతికి ఈ ఎదురుకొల్పుల సంఘటన నిదర్శనమని ఆయన అన్నారు.

డా. చెన్నారెడ్డి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక పాలకత రాజకీయాలకు నిరసనగా జూన్ 20వ తేదీన తలపెట్టిన "తెలంగాణా బంద్"ను విజయవంతం చేయవలసిందిగా ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఇప్పటికైనా ఎదురుకాల్పులకు బాధ్యుడైన నిజామాబాద్ ఎస్.పి శ్రీ మీనాను శిక్షించి, ఇకనుంచి ఎదురుకాల్పులకు స్వస్తిపలకకపోతే, జరిగే పరిణామాలకు డా.చెన్నారెడ్డి ప్రభుత్వం, పోలీసు ఉన్నతాధికారులే బాధ్యత వహించాల్సివుంటుందని ఆయన హెచ్చరించారు.

మరమ్మత్తులకు పలుపథకాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 13:

రాష్ట్రంలో కోస్తా జిల్లాలలో గ్రామీణ ప్రాంతాలలో ఆరోగ్య, వైద్య సదుపాయాలను విస్తృత పరచడానికి వంతెనలు, రహదారులను మెరుగుపరచడానికి ప్రపంచ బ్యాంకు ఆర్థిక సహాయానికి పథకాలను రూపొందిస్తున్నామని రోడ్లు భవనాల శాఖామంత్రి శ్రీ ఎన్. శ్రీనివాసులురెడ్డి తెలిపారు.

శుక్రవారం ఆయన కొందరు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ కోస్తా జిల్లాలలో తుఫాన్‌వల్ల దెబ్బతిన్న రోడ్లను మరమ్మత్తులు చేయడానికి వంతెనలను నిర్మించడానికి అవసరమైన విధులను సమకూర్చవలసిందిగా ఇటీవల ప్రపంచ బ్యాంకు బృందాన్ని కోరామని ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి కొద్దిరోజుల క్రితం వాషింగ్టన్‌లో ప్రపంచ బ్యాంకు ఉపాధ్యక్షుడితో కోస్తా జిల్లాలలో అన్ని ప్రభుత్వ విభాగాలకు ఆర్థిక సహాయం అందించే విషయంపై చర్చలు జరిపారని తెలిపారు.

తుఫాన్‌తాకిడి ప్రాంతాలల

రేపేఎస్.బి.ఐ 'మాగ్నం' ప్రారంభం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, జూన్ 13:

ఖాతాదారులకు వార్షికంగా 12 శాతం వడ్డీ చెల్లిస్తూ అయిదు సంవత్సరాలు అమలులోవుండే 'మాగ్నమ్' పొదుపు పథకాన్ని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఈ నెల 15వ తేదీ నుండి ప్రవేశపెడుతున్నది.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో హైదరాబాద్ సర్కిల్ చీఫ్ జనరల్ మేనేజర్ శ్రీ ఎన్.ఎన్.మజుందార్ ఇక్కడ విలేకరుల గోష్ఠిలో మాట్లాడుతూ 'మాగ్నమ్' పథకం విశేషాలను వివరించారు.

5 ఏండ్ల పొదుపుపథకం 1990 ఆగస్టు 1న ప్రారంభమై, 1995 జూలై 31తో ముగుస్తుంది. ఏటా 12 శాతం వడ్డీ చెల్లించి, పథకం చివరలో మొత్తం వడ్డీ ఖాతాదారులకు అందజేస్తారు.

వ్యక్తులు, అవిభక్త హిందూకుటుంబం, ప్రవాసభారతీయులుకూడా ఈ పథకంలో చేరవచ్చు. పథకంలో చేరేందుకు కనీసం రూ. 500 పెట్టుబడి పెట్టాలి.

కంపెనీలు, దర్మసంస్థలు, సంఘాలు కూడా ఈ పథకంలో చేరవచ్చని శ్రీ మజుందార్ తెల్పారు.

మైనర్ సంతానం పేరుతో తల్లిదండ్రులు ఈ పథకంలో పెట్టుబడి పెట్టవచ్చు. పెట్టుబడి 500 నుండి ఎంతైనా పెట్టుకోవచ్చు. అయితే ప్రతి రూ. 500 పెట్టుబడిని ఒక యూనిట్‌గా పరిగణిస్తారు. పెట్టిన పెట్టుబడి నుండి 75 శాతం మొత్తం రుణంగా తీసుకునే అవకాశం వుంది.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, దాని అనుబంధ బ్యాంకులు ఈ పథకాన్ని నిర్వహిస్తాయి. ఈ పథకం మూడా జయప్రదం కాగలదన్న విశ్వాసాన్ని శ్రీ మజుందార్ వ్యక్తపరిచారు.

సుధీర్ కిది మామూలే!

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, జూన్ 13:

ఇటీవల సహచరులతో కాంగ్రెస్ పార్టీలో చేరిన మనోజ్‌కుమార్‌ను నగరం తెలుగు యువత ప్రదాన కార్యదర్శిగా ప్రకటించటంతో రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్ష పదవిలో శ్రీ సుధీర్‌కుమార్‌కి కొనసాగే అర్హత ఏమిటో అర్థమవుతున్నదనీ, తాను సృష్టించిన ఏజెంట్లను తెలుగుదేశం పార్టి వారనీ, రెండువేలు మూడువేల మంది కాంగ్రెస్‌లో చేరారని ప్రకటించటం శ్రీ సుధీర్‌కు కొత్తేమీకాదని తెలుగు యువత నగర విభాగం కార్యదర్శి శ్రీ టి. దయానందబాబు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇలాంటి కౌకబారు జిత్తులు మాని, గెలిపించిన ప్రజల సమస్యలు పట్టించుకోవాలని ఆయన శ్రీ సుధీర్‌కి హితవు చెప్పారు.

ఖాకీ దుశ్చర్యపై ఒ.పి.డి.ఆర్ ఖండన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, జూన్ 13:

కరీంనగర్ జిల్లా కమలాపురం గ్రామంలో పోలీస్ కానిస్టేబుల్ ఒకరు ఒక యువతిని మానభంగం చేయడాన్ని నిరసిస్తూ, ఆ కానిస్టేబుల్‌పై తగిన చర్య తీసుకోవాలని కోరుతూ ప్రదర్శన చేస్తున్న ప్రజలపై కాల్పులు జరిపి అల్ల మల్లయ్య (50) అనే వ్యక్తిని చంపివేయడాన్ని ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణసంస్థ ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించింది.

మానభంగానికి పాల్పడ్డ కానిస్టేబుల్‌నూ, కాల్పులకు బాధ్యులయిన పోలీస్ అధికారులను అరెస్టుచేసి కఠినంగా శిక్షించాలని పి.పి.డి.ఆర్. రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. కరీంనగర్ జిల్లా హుస్నాబాద్‌లో చంద్రయ్య లాకప్ హత్య, తుపానులాదిత ప్రాంతాల్లో సహాయక చర్యలకై డిమాండ్ చేస్తున్న ప్రజలపై కాల్పులు ఈ నెల 7 న మహబూబ్‌నగర్ జిల్లా వడ్డెమాను గ్రామ ప్రజలపై రాత్రిపూట కాల్పులు జరిపి ఇద్దర్ని చంపడం, ఇవన్నీ కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక ధోరణికి అద్దంపడుతున్నాయనీ, రాష్ట్రంలో పచ్చి పోలీసు రాజ్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం నెలకొల్పుతున్నదనీ ఒ.పి.డి.ఆర్. ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్.బి.కె. సత్యనారాయణ విమర్శించారు.

శరద్‌యాదవ్‌కు 'చేనేత' అభినందన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, జూన్ 13:

చేనేతవృత్తిని రాజ్యాంగంలోని 9 వ షెడ్యూల్‌లో చేర్చి, చేనేత పరిశ్రమను మిల్లులు నుండి కాపాడినందుకు కేంద్ర ప్రభుత్వాన్ని, శ్రీ శరద్‌యాదవ్‌నూ రాష్ట్ర చేనేత మజ్దూర్ సంఘ్ కార్యవర్గ సభ్య సమావేశం అభినందించింది.

మొన్నటి తుపానులో రాష్ట్ర చేనేత కార్మికులు తమ వృత్తి పరికరాలు నష్టపోయినందుకు 3 వేల రూపాయలు ఒక్కొక్కరికి ఇచ్చి ఆదుకోవాలని కోరుతూ రాష్ట్ర మంత్రి శ్రీ రోశయ్యకు ఒక విజ్ఞాపనపత్రం సమర్పించినా ఇంతవరకూ ఎలాంటి చర్యలూ తీసుకోకపోవడంపై రాష్ట్ర చేనేత మజ్దూర్ సంఘ్ విచారాన్ని వెలిబుచ్చింది.

చేనేత కార్మికులకు ఇళ్ళుకట్టుకోడానికి ఇచ్చిన లోన్‌లనూ, ఇతర అప్పులను మాఫీ చేస్తూ, రాష్ట్రంలోని 828 చేనేత సహకార సంఘాలకున్న 15 కోట్ల అప్పును కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడిగా భరిస్తూ మాఫీ చేయాలని చేనేత మజ్దూర్ సంఘ్ డిమాండ్ చేసింది. ఈ సంఘ సమావేశానికి మాజీ బి.కె. పి.ఎం.ఎల్.ఎ. శ్రీ వన్నాల రాములు అధ్యక్షత వహించారు. ప్రధాన కార్యదర్శిగా శ్రీ కనకలింగేశ్వరరావు ఎన్నికయ్యారు.

రుణాలమాఫీఇంకెప్పుడు?

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, జూన్ 13:

కేంద్రప్రభుత్వం ప్రకటించిన రూ. 10 వేల లోపు వున్న సహకారరుణాల మాఫీ పథకాన్ని కాంగ్రెస్(ఐ) ప్రభుత్వాలైన మహారాష్ట్ర, కర్నాటక రాష్ట్రాలు అమలుచేస్తున్నా, మనరాష్ట్ర ప్రభుత్వం అమలుచేయకపోవడం విచారకరమని అఖిలభారత కిసాన్‌సభ ప్రధానకార్యదర్శి శ్రీ పై.వి. కృష్ణారావు ఒక ప్రకటనలో తెలిపారు.

పదివేల రూపాయల లోపు సహకార రుణాలలో కేంద్రం 50 శాతం భరిస్తున్నందున, మిగతా సగం రాష్ట్రం భరించి రైతులను ఆదుకోవాలని ఆయన కోరారు.

విద్యావ్యాపారానికి పగ్గంవేయాలి!

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, జూన్ 13:

జంటనగరాలలోని ప్రైవేటు స్కూళ్ళు యజమానులు కె.జి. తదితర తరగతుల్లో విద్యార్థుల ప్రవేశానికి విపరీతంగా డోనేషన్లు వసూలు చేస్తూ పేద విద్యార్థులను విద్య నుండి దూరం చేస్తున్నారనీ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఈ విద్యా వ్యాపారానికి పట్టపగ్గాలు లేకుండా పోయిందనీ, నగర మున్సిపల్ కార్పొరేటర్, భారతీయ జనతా యువమోర్చా నగర అధ్యక్షుడు శ్రీ నందరాజ్ గౌడ్ ఆరోపించారు.

పైదవారైన తల్లితండ్రులలో నిరాశా, నిస్పృహలు కలగకుండా రాష్ట్ర ప్రభుత్వం ఈ విద్యావ్యాపారాన్నే అరికట్టి అందరికీ సమాన విద్యావకాశాలు కల్పించాలనీ లేని పక్షంలో తాము ఆందోళనా కార్యక్రమాన్ని చేపట్టగలమనీ ఆయన హెచ్చరించారు.

ఆర్యప్రతినిధి సభపై హైకోర్టులో రిట్

(ఆంధ్రపత్రిక లీగల్ కరస్పాండెంట్)
హైదరాబాద్, జూన్ 13:

చట్టపరమయిన వ్యవహారం, కోర్టు ఆదేశాలు ఏవీలేకుండా నగరపాలక సంఘ సిబ్బంది, నారాయణగూడా పోలీసులతో వచ్చి స్థలాన్ని ఖాళీ చేయమంటూ వత్తిడి తేవడం సవాలు చేస్తూ దాఖలు చేసిన రిట్ దరఖాస్తును హైకోర్టు న్యాయమూర్తి శ్రీ పర్వతరావు విచారణకు స్వీకరించారు. తగాదా వివరాలు ఇలా వున్నాయి.

ఆర్యప్రతినిధి సభ, నరేంద్ర ఓరియెంటల్ కళాశాల కలసి 1650 చ.గ. స్థలాన్ని అందలి కట్టడాలతో సహా దరఖాస్తుదారులకు 1977లో నెలకు రు.50 అద్దెపై లీజుకిచ్చాయి. ఓరియెంటల్ కళాశాలవారు 1978 డిసెంబర్‌లో నోటీసు ఇస్తూ అద్దె రు.900 లకు పెంచాలని సూచించారు. అందుకు వారు అంగీకరించి చెల్లిస్తూ వచ్చారు. కాని ఈ నెల 9న ఎం.సి.హెచ్ సిబ్బంది పోలీసులను వెంటబెట్టుకుని వచ్చి కోర్టు ఉత్తర్వు ఏదీ చూపకుండా స్థలం ఖాళీ చేయాలని కోరారు. ఈ చర్యలు రాజ్యాంగం 14వ అధికరణానికి విరుద్ధమని రిట్‌లో పేర్కొన్నారు.

ఈ స్థలం తారకరామ థియేటర్ వెనుక రాజ్ మొహల్లా ప్రాంతంలో వున్నది. రిట్ ఈ నెల 21న విచారణకు వస్తుంది.

దొంగసారా పట్టివేత

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, జూన్ 13:

దొంగసారాయి రవాణా అవుతున్నదనే సమాచారం అందడంతో నిన్న ఉదయం అప్జల్‌గంజ్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ శ్రీ యం. రాంరెడ్డి, ఎస్.ఐ. శ్రీ ఎస్.మోహన్‌సింగ్, శ్రీ ఇ.సత్యయ్యలు గౌలిగూడా బస్‌స్టాండ్ నుండి ఎ.ఇ. టి.5990 నెంబరు గల కారును వెంబడించి రంగమహల్ ఎక్స్‌ప్రెస్ వద్ద పట్టుకున్నారు. అందులో నుండి 1350 లీటర్ల సారాయి కలిగిన 17 రబ్బరుట్యూబులను స్వాధీనం చేసుకొని, వాటిని తరలిస్తున్న కర్నాటక రాష్ట్రానికి చెందిన జహంగీర్ (25), బసవరాజ్ (20), లను అరెస్టు చేశారు. డ్రైవర్ రఫీక్ పరారయ్యాడు. ఈ నాటుసారాయిని నగరంలోని దూద్‌బౌలి నుండి మౌలాలికి తరలిస్తున్నారని తెలిసింది. ఈ కేసును ఎ.సి.పి. శ్రీ ఎ. వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో అప్జల్‌గంజ్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎం. రామిరెడ్డి దర్యాప్తు చేస్తున్నారు.

నందాదేవి ఆత్మహత్య

గోల్కొండ మిలటరీ క్వార్టర్స్‌లో ఉంటున్న ఇరవై నాలుగు సంవత్సరాల యువతి శ్రీ నందాదేవి సోమవారం ఆత్మహత్య చేసుకుంది.

లంగర్‌హౌజ్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గోల్కొండ మిలటరీ క్వార్టర్స్‌లో ఉంటున్న శ్రీమతి నందాదేవి సోమవారం ఒంటిపై కిరోసిన్ పోసుకుని నిప్పంటించుకుందని, 95 శాతం కాలిన గాయాలతో ఉస్మానియా ఆసుపత్రిలో చేరిన ఆమె మంగళవారం మరణించిందని పోలీసులు తెలిపారు. శ్రీమతి నందాదేవి ఆత్మహత్యకు ఇచ్చితమైన కారణాలేవి తెలియరాలేదని పోలీసులు తెలిపారు.

కేసును లంగర్‌హౌస్ పోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ మహ్మద్ ఆలీ నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

కుటుంబ తగాదాలతో యువతి ఆత్మహత్య

కుటుంబ తగాదాల వల్ల దోమల్‌గూడ మునిసిపల్ మార్కెట్ క్వార్టర్స్‌లో ఉంటున్న సతిష అనే పద్దెనిమిది సంవత్సరాల యువతి ఒంటిపై కిరోసిన్ పోసుకుని ఆత్మహత్య చేసుకుంది.

చిక్కడపల్లి పోలీసుల కథనంప్రకారం శ్రీమతి సతీషకు మూడు మాసాల క్రితమే వివాహం జరిగిందని కాగా కుటుంబ తగాదాల కారణంగా ఆమె సోమవారం ఉదయం ఎనిమిది గంటల ప్రాంతంలో ఇంట్లో ఎవ్వరూలేని సమయంలో ఒంటిపై కిరోసిన్ పోసుకుని నిప్పంటించుకుందని తెలిపారు. తీవ్రంగా కాలిన గాయాలతో శ్రీమతి సతీషను గాంధీ ఆసుపత్రిలో చేర్పించగా రాత్రి ఎనిమిదగంటలకు మరణించిందని చిక్కడపల్లి పోలీసులు తెలిపారు.

భార్య మరణవార్త వినగానే భర్త రాజలింగం గుండెపోటుతో కుప్పకూలి పోయాడని చిక్కడపల్లి పోలీసులు తెలిపారు.

కేసును చిక్కడపల్లి పోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ మధుమోహన్ నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

స్విమ్మింగ్‌పూల్‌లో స్టూడెంట్ మృతి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, జూన్ 13:

ఉస్మానియా విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం కంప్యూటర్ సైన్స్ చదువుతున్న సురేష్‌కుమార్ (20) విశ్వవిద్యాలయంలో గల స్విమ్మింగ్‌పూల్‌లో ఈతకొడుతూ ప్రమాదవశాత్తు మరణించాడని ఉస్మానియా యూనివర్సిటీ పోలీసులు తెలిపారు.

ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ కె.వి. బాబ్జి కథనం ప్రకారం మంగళవారం మధ్యాహ్నం మూడుగంటల ప్రాంతంలో మిత్రులతో కలిసి స్విమ్మింగ్‌పూల్‌లో ఈతకొడుతూ మునిగిపోవడంతో అతని మిత్రుడు సురేష్‌కుమార్‌ను స్విమ్మింగ్‌పూల్‌నుండి వెలికితీసి తార్నాకలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రరోడ్డు రవాణాసంస్థ ఆసుపత్రికి తరలించగా అతను మరణించినట్టు డాక్టర్లు చెప్పారని ఆయన తెలిపారు.

ఇంజనీరింగ్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న శ్రీ సురేష్ నగరంలోని సరూర్‌నగర్ ప్రాంతానికి చెందినవాడని కేసును దర్యాప్తు చేస్తున్న ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ కె.వి.బాబ్జి తెలిపారు.

క్రియేటివ్ చైల్డ్ సెంటర్ (హిమాయత్‌నగర్)వారు వేసవి శిక్షణా శిబిరం, బాలబాలికలు ఏర్పాటుచేసిన కళాప్రదర్శనను ప్రారంభిస్తున్న ప్రముఖ చిత్రకారుడు శ్రీ పి.టి. రెడ్డి

చిన్నారులుసృష్టించిన కళారూపాల ప్రదర్శన

హైదరాబాద్, జూన్ 13:

హిమాయత్‌నగరు క్రియేటివ్ చైల్డ్ సెంటర్‌లోని వేసవి శిక్షణాశిబిరంలో పాల్గొన్న చిన్నారులు సృష్టించిన కళారూపాల ప్రదర్శనను 12న ప్రముఖ చిత్రకారుడు, రూపశిల్పి శ్రీ పి.టి. రెడ్డి అక్స్‌వర్డ్ స్కూల్‌వ్యూల్ ఆవరణలో ప్రారంభించారు. జ్యోతి వెలిగించి ఆరంభం చేసిన ఈ ప్రదర్శనలో చిన్నారులు చేసిన మట్టిబొమ్మలు, తేత వేళ్లతో వారు వేసిన చిత్రాలు, తయారుచేసిన బొమ్మలు, ఇంట్లో పనికిరాని పారేసిన వస్తువులతో వారు తయారుచేసిన వస్తువులనెన్నింటినో ప్రదర్శించారు. పరిశుభ్రమైన వాతావరణం, కళాత్మకే వాతావరణం చుట్టూ వుంటేనే పిల్లల్లో కళాదృష్టి పెరుగుతుందని, సృజనాత్మక అభివృద్ధి చెందుతుందని శ్రీ పి.టి. రెడ్డి అన్నారు. విశాలమయిన ఆవరణలో పరిశుభ్రమైన పరిసరాలు ఉన్న అక్స్‌వర్డ్‌వ్యూల్ వాతావరణం వివిధ రంగాల్లో పరిణతులైన మాస్టర్స్ ఆధ్వర్యంలో పిల్లలు భావి కళాకారులు కావడానికి చక్కటి పునాది నిర్మిస్తుందనే విశ్వాసాన్ని శ్రీ పి.టి.రెడ్డి వ్యక్తం చేశారు. శ్రీ పి.టి. రెడ్డి ప్రారంభించిన ఈ ప్రదర్శన మరో వారంరోజులపాటు ఉంటుంది. కార్యాలయపు పనివేళల్లో సందర్శకులు రావచ్చునని నిర్వాహకులు తెలియచేశారు.

మూడేళ్ల చిన్నారులు మొదలుకొని పదమూడేళ్ల వయస్సున్న బాలబాలికలు దాదాపు వందమంది ఈ వేసవి శిక్షణా శిబిరంలో పాల్గొన్నారు. కంప్యూటర్, పైంటింగ్, ఎలక్ట్రానిక్ పియానో, ఫోటోగ్రఫీ, టేబుల్ టెన్నిస్, స్టైలింగ్, క్రికెట్, యోగా, శాస్త్రీయ సంగీతం, తబలా, హార్మోనియం, చెస్, క్యారమ్స్‌తోపాటు క్లేమోడలింగ్, డ్రామ్స్, డ్రాయింగ్, పేపర్‌కట్టింగ్, మ్యూజిక్, వీడియోగేమ్స్ ఇలా ఎవరికి ఆసక్తివున్న రంగంలో వారికి ప్రత్యేక శిక్షణ ఇప్పించినట్లు సెంటర్ డైరెక్టర్ శ్రీ వేదకుమార్ వివరించారు. వేసవి సెలవు రోజుల్లో పిల్లలు అనవసరంగా సమయాన్ని వ్యర్థం చేయకుండా వారికి ఆసక్తివున్న రంగంలో కొత్తవిషయాలు నేర్చుకుంటూ రెండునెలలు ఆడుతూపాడుతూ గడిపారని ఆయన వివరించారు.

జంకు గొంకు లేకుండా పిల్లలు హాయిగా సంగీత సాధన చేయడం, బొమ్మలు తయారుచేయడం, చిత్రాలు గీయడం చూసి శ్రీ పి.టి. రెడ్డి ముగ్ధులయ్యారు. పిల్లలు వేసిన దాదాపు రెండువందల చిత్రాలున్న ప్రదర్శన హాలులో, చిత్రకారుడైన పి.టి.రెడ్డి దాదాపు మూడు గంటలు వాటిని పరిశీలిస్తూ గడిపారు. పిల్లల్లో సృజనాత్మకతను తేత అలోచనలకు వారు రూపం ఇచ్చిన తీరును ఆయన ఎంతో మెచ్చుకున్నారు. రెండు నెలల శిక్షణతో పిల్లలింత మంచి చిత్రాలు వేశారంటే నమ్మడాన్కి వీలులేకుండా ఉందని ఆయన అన్నారు.

సారేజహాసే అచ్ఛా, జనగణమన వంటి ట్యూన్స్‌ను హార్మోనియం, పియానోపై వాయిస్తున్న పిల్లల ప్రతిభను తల్లిదండ్రులతోపాటు పి.టి.రెడ్డి ప్రశంసించారు.

గత ఏడాది ప్రయోగాత్మకంగా అరంభించిన సెంటర్‌లో పిల్లల ఉత్సాహాన్ని చూసి ఈ ఏడాది అన్ని హంగులతో మళ్లీ ప్రారంభించామని సెంటర్ డైరెక్టర్ శ్రీ వేదకుమార్ అన్నారు. పిల్లలు నేర్చుకున్న విషయాలవల్ల తల్లిదండ్రులు పూర్తి సంతృప్తి ప్రకటించారని, కొందరు పిల్లలనైనా కళాకారులుగా తీర్చిదిద్దడంలో తనకు చేతనయిన రీతిలో ప్రయత్నించానన్న తృప్తి కోసమే ఈ సెంటర్‌ను నిర్వహించామని శ్రీ వేదకుమార్ వివరించారు.

పాయింట్ల వివరాలు

రోమ్, జూన్ 13:

ఇక్కడ జరుగుతున్న ప్రపంచ ఫుట్‌బాల్ మొదటిరౌండ్ పోటీలలో నిన్నటికి వివిధ జట్లు సాధించి పాయింట్ల వివరాలు క్రింద విధంగా వున్నాయి.

దేశం	ఆడిన మ్యాచ్‌లు	గెల్చినవి	ఓడినవి	పాయింట్లు
గ్రూప్ 'ఎ'				
చెకోస్లవాకియా	1	1	0	2
ఇటలీ	1	1	0	2
ఆస్ట్రియా	1	0	1	0
అమెరికా	1	0	1	0
గ్రూప్ 'బి'				
రుమేనియా	1	1	0	2
కామెరూన్	1	1	0	2
అర్జెంటీనా	1	0	1	0
రష్యా	1	0	1	0
గ్రూప్ 'సి'				
బ్రెజిల్	1	1	0	2
కోస్టారికా	1	1	0	2
స్వీడన్	1	0	1	0
స్కాట్‌లాండ్	1	0	1	0
గ్రూప్ 'డి'				
పశ్చిమ జర్మనీ	1	1	0	2
కొలంబియా	1	1	0	2
యు.ఎ.ఇ.	1	0	1	0
యుగోస్లావియా	1	0	1	0
గ్రూప్ 'ఇ'				
బెల్జియం	1	1	0	2
ఉరుగ్వే	0	0	0	0
స్పెయిన్	0	0	0	0
ద.కొరియా	1	0	1	0
గ్రూప్ 'ఎఫ్'				
ఇంగ్లాండ్	1	0	0	1
ఐర్లాండ్	1	0	0	1
నెదర్లాండ్	1	0	0	1
ఈజిప్టు	1	0	0	1

శ్రీనివాసరెడ్డికి సన్మానం

హైదరాబాదు, జూన్ 13:

ఇంటర్మీడియటు పరీక్షలో ప్యాసై ఏడవర్యాంకు సంపాదించిన శ్రీనివాసరెడ్డికి సెయింట్ మేరీస్ జూనియరు కళాశాలలో సన్మానం జరిగింది. ప్రిన్సిపాలు శ్రీ ఆరోగ్యరెడ్డి స్యాంక్టిక్రాస్మారక స్వర్ణ పతకం, మెరిట్ సర్టిఫికెట్ అందజేశారు.

ఆయన ప్రసంగిస్తూ ప్రత్యామ్నాయంలేదని సాధించలేనిది ఏదీ లేదని చెప్పారు. 1985 లో4వ ర్యాంకు 1987-88 లో మూడవర్యాంకు ఈ కళాశాల సాధించిందన్నారు.

రేపేవిడుదల! ఉదయంఆటతో ప్రారంభం

ఇతర థియేటర్లలో రేపటినుండి ఆదివారంవరకు రోజూ 4 ఆటలు

నెంధ్య 35 ఎంఎం ఎ/సి, రోజూ 4 ఆటలు 10.30, 1.30, 5.30, 8.30,

మనోహర్ ఎ/సి, సికింద్రాబాద్, యాదగిరి 70ఎంఎం ఎ/సి, సంతోష్‌నగర్, 11.15, 2.15, 6.15, 9.15, మీరాథియేటర్ ఎ/సి, ఖైరతాబాద్, శోభనా ఎ/సి, బాలానగర్,11.00, 2.00, 6.00, 9.00, మేనక లాల్‌దర్వాజ, రాఘవేంద్ర70ఎంఎం ఎ/సి, మల్‌కాజ్‌గిరి, 10.30, 1.30, 5.30, 8.30, శ్రీరమణ70ఎంఎం ఎ/సి, అంబర్‌పేట, 11.30, 2.15, 6.15, 9.15, నవరంగ్ ఎ/సి, జాంబాగ్, 12-00, 2-45, 6-45, 9-45, సురేష్70ఎంఎం ఎ/సి సీతాఫల్‌మండి, 12-00, 3-00, 7-00, 10-00,శీష్‌మహల్ అమీర్‌పేట, 11-45, 2-45, 6-45, 9-45, శ్రీనివాస70ఎంఎం ఎ/సి, ఉప్పల్, 12.15, 3.00, 7.00, 10.00, లక్ష్మికళా70 ఎంఎం ఎ/సి, మూసాపేట, 10.45, 1.45, 5.45, 8.45

ప్రారంభచిత్రం! గంగ 70ఎంఎం ఎ/సి,దిల్‌షుక్‌నగర్, 12.00, 3.00, 7.00, 10.00,

గీత ఎ/సి, రామచంద్రాపురం, 11.45, 2.45, 6.45, 9.45, జ్యోతి ఎ/సి, రామచంద్రాపురం, 12.15, 3.15, 7.15, 10.15, తారకరామ ఎ/సి, హైదరాబాదు, ఉదయం 11.00గం. అత ఎ/సి,నాంపల్లి, ఉదయం 11.30గం. సోమవారం నుండి మంజు ఎ/సి, సికింద్రాబాద్, ఉదయం 11.45గం. సునిల్ ఎ/సి, వరంగల్, శ్రీరామ ఎ/సి, వరంగల్, అశోక్ ఎ/సి, పాన్మకొండ, శ్రీనివాస ఎ/సి, ఖమ్మం, శివశంకర్ ఖమ్మం, రాజరాజేంద్ర ఎ/సి, నిజామాబాద్, విజయఎ/సి, నిజామాబాద్, వెంకటేశ్వరఎ/సి, కరీంనగర్, భారత్ఎ/సి, కరీంనగర్, శివఎ/సి, కోరుట్ల, లక్ష్మిఎ/సి, కోరుట్ల, ప్రారంభచిత్రం!నటరాజ్,నిర్మల్

అడ్వాన్స్‌బుకింగ్: సంధ్య 35ఎంఎం, నందు 11.00 నుండి 1.00 వరకు, 4.00 నుండి 5.00గం. వరకు కలదు. —లక్ష్మినరసింహా పిలింస్(పి)లిమిటెడ్

అవినీతిపై కౌన్సిలర్ల ఆగ్రహం

కాప్రా, జూన్ 13:

నిశిత పరిశీలన లేకుండా ఇష్టం వచ్చినట్లు లేఔట్స్ మంజూరు చేస్తుంటే హాడా అధికారాన్ని అంగీకరించబోమని, హాడా ఆదేశాలు సాకుగా తీసుకుని టౌన్ ప్లానింగ్ అధికారులు అవినీతి అక్రమాలు సాగిస్తుంటే సహించేది లేదని కాప్రా కౌన్సిల్ సమావేశంలో శ్రీ అంజిరెడ్డి హెచ్చరించారు. అధికారులను, హాడాను చిక్కు ప్రశ్నలు వేసి ఇరకాటంలో పెట్టారు.

కాప్రా కౌన్సిల్ సమావేశం 11న జరిగింది. శ్రీ రాజిరెడ్డి అధ్యక్షత వహించారు. 30 అంశాలతో కూడిన అజెండాను అందజేశారు. ఇది వరకు ఆమోదించిన పథకాల నిర్వహణ, క్రొత్త పథకాల ఖర్చు, వార్డులలో చిన్న చిన్న పనుల నిమిత్తం రూ. 14 లక్షల 49 వేలకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. మున్సిపల్ కమీషనర్ దీర్ఘకాలిక సెలవుమీద వెళ్ళటం వ్యక్తిగతమైనదా? లేక అధికార, రాజకీయ పత్రికలకు లోనై జరిగిందా? ప్రస్తుతం ఇన్‌చార్జిగా ఎవరు వ్యవహరిస్తున్నారని సి.పి.ఐ. కౌన్సిలర్ శ్రీ సుదర్శన్ ప్రశ్నించగా అది ఆయన వ్యక్తిగతమైనదనీ, ఇన్‌చార్జిగా 2 రోజులలో డి.ఎం.ఎ. అధికారులు నిర్ణయించి ఆదేశాలు పంపుతారని వైర్మన్ శ్రీ రాజా రెడ్డి చెప్పారు.

తన వార్డులో పనిచేస్తున్న ఎన్.ఎం.ఆర్.లకు జీతాలు చెల్లించనందుకు నిరసనగా తెలుగుదేశం కౌన్సిలర్ శ్రీ ధనుంజయ, వైర్మన్ టేబుల్ ముందుకు వచ్చి క్రింద కూర్చున్నారు. వెంటనే కాంగ్రెస్ (ఐ) ఫ్లోర్‌లీడర్ శ్రీరాములు జోక్యం చేసుకొని సమన్వయం కావించటంతో, ధనుంజయ తన నిరసన మానుకున్నారు.

ప్రభుత్వం నుండి మునిసిపాల్టీలకు వస్తుందని ఫ్లోర్‌లీడర్ అన్నారు.

మునిసిపాల్టీలో పనులు చేయిస్తున్న ఎంతమంది కంట్రాక్టర్స్‌ని 'బ్లాక్ లిస్టు'లో చేర్చారని శ్రీ అంజిరెడ్డి ప్రశ్నించారు. ట్యూబ్‌లైట్ల నిర్వహణలో వేలాదిరూపాయలు దుర్వినియోగమవుతున్నాయని ట్యూబులు , చోక్‌లు, ఇతర విడిభాగాలు సిబ్బంది అమ్ముకుంటున్నారని, అవి సాక్షాత్తు కౌన్సిలర్లే కొందరు కొంటున్నారని తెలుగుదేశం కౌన్సిలర్ శ్రీ రామారావు ఆరోపించారు. దానికి తగిన చర్యలు తీసుకుంటామని వైర్మన్ హామీ ఇచ్చారు. లక్షలాది రూపాయల వస్తువులను కొనగోలు చేసేటప్పుడు వస్తువుల నాణ్యతను నిశితంగా పరిశీలించాలని, ప్రముఖ కంపెనీల నుండీ పేరున్న వాటినే కొనాలని వైస్ వైర్మన్ శ్రీ పి.మహేష్ సూచించారు.

కాప్రా కౌన్సిల్‌లో రగడ

స్కీములు మంజూరు కావటం, నిధులు లభించటమే తీర్లభంగా ఉంటే వాటిని త్రిప్పిపంపేదానికి తలపెట్టకండని శ్రీ సుదర్శన్ అనగా అలాంటి చర్యలేమీ జరుగదని వైర్మన్ హామీ నిచ్చారు. ఆ సందర్భంగా ఫ్లోర్‌లీడర్ శ్రీరాములు మాట్లాడుతూ ఏ స్కీములు తయారు చేసినా, ఆదేశించినా, అమలుపరచినా, ఆయా ప్రాంతాలను దృష్టిలో ఉంచుకుని చర్యలు తీసుకోవాలని కోరారు.

కొన్ని వార్డులలో పెండర్లు పొందిన కంట్రాక్టర్లను అక్కడి ప్రజలు పనులు చేయనివ్వకపోతే దానికి బాధ్యులెవరని శ్రీ పసాపారెడ్డి ప్రశ్నించారు. అసమర్థులైన కంట్రాక్టర్లకు పనులు కేటాయించవద్దని దానివల్ల వారు పనులు చేయకపోగా, ప్రజలలో కౌన్సిలర్లు ఇబ్బందులకి గురికావలసి వస్తుందని కౌన్సిలర్లు తెలిపారు.

కాప్రా మల్కాజ్‌గిరి మునిసిపాల్టీల సరిహద్దులలో నున్న కాలనీలలో, ఒక మునిసిపాల్టీలోని డ్రైనేజీ, వేరొక మునిసిపాల్టీలోకి ప్రవేశించటం, తద్వారా గొడవలకు దారితీయటం మంచిదికాదని, రెండు మునిసిపాల్టీలకు చెందిన వైర్మన్లు, కమీషన్లు సంయుక్తంగా సమావేశం ఏర్పాటు చేసుకుని, డ్రైనేజీని సుదూరంగా తరలించే పథకాన్ని ఆలోచిస్తే బాగుంటుందని శ్రీ అంజిరెడ్డి చెప్పారు. దీనికి వైర్మన్ అంగీకారం తెలిపారు.

ఒకానొక సందర్భంలో వైస్‌వైర్మన్ శ్రీ పి.మహేష్, శ్రీ అంజిరెడ్డి, హాడా